సమావేశము – II
వాల్యూం – I
నెం. 3

వెల : రూ. 32–00
12 ఫిబ్రవరి, 2024
సోమవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1.	సభా సమక్షంలో ఉంచే పత్రాలు	...	01
2.	సంతాప ప్రతిపాదనలు (సభాపతి స్థానం నుండి)	...	01
3.	ప్రభుత్వ బిల్లు	...	02
4.	ప్రభుత్వ తీర్మానం	...	04
5.	2023–2024 సంవత్సరానికి గాను వ్యయపు అనుబంధ అంచనాల సమర్పణ	...	61
6.	వాయిదా ప్రతిపాదన	...	61

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
		శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎస్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(రెండవ సమావేశపు మొదటి రోజు)

సోమవారము, ఫిబ్రవరి 12, 2024

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(మైకు లేకుండా శ్రీ టి. హరీష్ రావు .. సార్ మాకు కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి అనగా – మీరు అప్పుడు మాకు ఇచ్చారా అవకాశం మాట్లాడటానికి అని శ్రీ పొన్నం ప్రభాకర్ అన్నారు)

MR. SPEAKER:- All the papers included in today's Agenda are deemed to have been laid on the Table of the House:

PAPERS LAID:

1. A copy of the Annual Report of the Telangana State Power Generation Corporation Limited for the year 2022-23, as required under Section 394 of the Companies Act, 2013.

2. A copy of the Annual Report of the Telangana State Forest Development Corporation Limited for the year 2020-21, as required under Section 394(2) of the Companies Act, 2013.

సంతాప ప్రతిపాదనలు :

1. ఉమ్మడి హైద్రాబాద్ జిల్లాలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్.సి) శాసన సభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ బి. మచ్చిందర్ రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ మచ్చిందర్ రావు గారు 1978 నుండి 1983 వరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్.సి) శాసనసభ నియోజకవర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు 1969 నుండి 1973 వరకు హైద్రాబాద్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో జడ్జిగా పనిచేశారు. అనంతరం ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారు. ఎంఎల్ఏగా ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2024, జనవరి 29వ తేదీన మరణించారు. వీరి వయస్సు 95 సంవత్సరాలు.

2. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ శాసన సభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ నర్సారెడ్డిగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ నర్సారెడ్డిగారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, సారంగాపూర్ మండలం మలక్‌చించోలి గ్రామంలో జన్మించారు. వీరు 1962 నుండి 1967, 1967 నుండి 1972 మరియు 1972 నుండి 1978 వరకు నిర్మల్ శాసన సభ నియోజకవర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు 1972 నుండి 1974 వరకు రెండేళ్ళ పాటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులుగా వ్యవహరించారు. 1981 నుండి 1985 వరకు ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు సభ్యులుగా ఎన్నుకోబడి ప్రజలకు విశిష్టసేవలను

అందించారు. 1989 నుండి 1991 వరకు ఆదిలాబాద్ జిల్లా లోక్‌సభ నియోజకవర్గం నుండి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు జలగం వెంగళరావు గారి మంత్రివర్గంలో రెవెన్యూ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. వీరు తన నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2024, జనవరి 29వ తేదీన మరణించారు. వీరి వయస్సు 93 సంవత్సరాలు.

3. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ బిరుదు రాజమల్లు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ బిరుదు రాజమల్లు గారు 1994 నుండి 1999 వరకు పెద్దపల్లి శాసనసభ నియోజకవర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ప్రాతినిధ్యం వహించారు. శ్రీ రాజమల్లు గారు 1976 లో సుల్తానాబాద్ గ్రామ పంచాయితి కారోబార్‌గా పనిచేశారు. వీరు సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సంఘానికి అధ్యక్షులుగా, సుల్తానాబాద్ భూతనఖా బ్యాంకు అధ్యక్షులుగా పనిచేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2024, ఫిబ్రవరి 5వ తేదీన మరణించారు. వీరి వయస్సు 74 సంవత్సరాలు.

శ్రీ బి. మచ్చిందర్ రావు, శ్రీ పి. నర్సారెడ్డి మరియు శ్రీ బిరుదు రాజమల్లు గార్ల ఆత్మలకు శాంతి చేకూరేందుకుగానూ, రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

10.10 ఉ. **MR. SPEAKER**:- I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the Motion.

SRI D. SRIDHAR BABU, MINISTER FOR LEGISLATIVE AFFAIRS (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Speaker Sir, on behalf of Chief Minister, I beg to move:

"That sub rule (4) of Rule 90 and Rules 97, 98 and Second Proviso to 99 of the Rules of the Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to:

"The Cigarettes and Other Tobacco Products (Prohibition of Advertisement and Regulation of Trade and Commerce, Production, Supply and Distribution) (Telangana Amendment) Bill, 2024." listed in the Agenda for today, the 12th February, 2024 for its Introduction, Consideration and Passing."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That sub rule (4) of Rule 90 and Rules 97, 98 and Second Proviso to 99 of Rules of the Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to:

"The Cigarettes and Other Tobacco Products (Prohibition of Advertisement and Regulation of Trade and Commerce, Production, Supply and Distribution) (Telangana Amendment) Bill, 2024."

listed in the Agenda for today, the 12th February, 2024 for its Introduction, Consideration and Passing."

Those who are for the Motion, please say 'Aye',

Those who are against please say 'No'.

"Ayes have it", "Ayes have it",

The Motion is carried and Sub-Rule 4 of Rule 90, Rule 97 and 98 and Second Proviso to Rule 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly are suspended for the time being in their application for the aforesaid Bill.

I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to Introduce "The Cigarettes and Other Tobacco Products (Prohibition of Advertisement and Regulation of Trade and Commerce, Production, Supply and Distribution) (Telangana Amendment) Bill, 2024."

SRI D. SRIDHAR BABU, MINISTER FOR LEGISLATIVE AFFAIRS (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Speaker Sir, I beg to move for leave to introduce the "Cigarettes and Other Tobacco Products (Prohibition of Advertisement and Regulation of Trade and Commerce, Production, Supply and Distribution) (Telangana Amendment) Bill, 2024."

MR.SPEAKER:- The Bill is introduced. I request the Minister for Legislative Affairs to move the Motion for taking into consideration of the Cigarettes and Other Tobacco Products (Prohibition of Advertisement and Regulation of Trade and Commerce, Production, Supply and Distribution) (Telangana Amendment) Bill, 2024.

SRI D. SRIDHAR BABU, MINISTER FOR LEGISLATIVE AFFAIRS (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Speaker Sir, I beg to move for taking into consideration of the "Cigarettes and Other Tobacco Products (Prohibition of Advertisement and Regulation of Trade and Commerce, Production, Supply and Distribution) (Telangana Amendment) Bill, 2024."

MR. SPEAKER:- I request the Minister for Legislative Affairs to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, ఇది అందరికీ కూడా ఆమోదకరమైన బిల్ అని మా ఆలోచన. ఈరోజు మన తెలంగాణలో హుక్కా పార్లర్‌లపై నిషేధం అవసరమని భావించి, ప్రభుత్వం వెనువెంటనే దాని పైన నిర్ణయం తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం చేయడం, క్యాబినెట్‌లో కూడా దానిని ఆమోదించి, ఈరోజు సభ ముందు ఉంచుతున్నాము. ఈరోజు హుక్కా పార్లర్‌లపై ఈ నిషేధం ఎందుకు అవసరం అంటే యువత మరియు కాలేజీ విద్యార్థుల్లో దీనిపట్ల ఉన్న మోజు వలన వీటి నిర్వాహకులు అట్టి పరిస్థితిని అవకాశంగా తీసుకోవడం వలన యువత ధూమపానానికి వ్యసనులయ్యే అవకాశం ఉంది. హుక్కా పొగ సిగరెట్ పొగ కంటే మరింత హానికరం. ఇది పొగతాగే వారికంటే అధిక స్థాయిలో విషపూరితమైన పదార్థాలను కలిగి ఉండి, అనర్థాలకు గురిచేస్తుంది. ఒక గంట హుక్కా పొగలో 200 పఫ్‌లు ఉండి, సిగరెట్‌తో పోలిస్తే, వందరెట్లు అధికంగా పొగాకును శ్వాసించడం జరుగుతుంది. అంతేకాక హుక్కాలలో బొగ్గు ఉపయోగించడం ద్వారా కార్బన్‌మోనాక్సైడ్ వంటి లోహాలు మరియు కార్సినోజెనిక్స్ ద్వారా మరింత ప్రమాదకరమైన పొగ వెలువడి, కాలుష్యాన్ని మరింత పెంచుతుంది. ఇది కేవలం పొగ త్రాగేవారికే కాదు, ప్యాసివ్ స్మోకర్లకు కూడా ప్రమాదకరమైన ముప్పును కలిగించి, ప్రజలు తరచుగా సందర్శించే బహిరంగ ప్రదేశాలలో ప్రమాదాలను మరింత పెంచుతున్నాయి. అందువల్ల హుక్కా పార్లర్లను నిషేధించడం వంటి కఠిన చర్యలు అవసరమని తెలంగాణలో సిగరెట్లు మరియు ఇతర తంబాకు ఉత్పత్తుల చట్టం, 2003కు సూచించబడిన కొన్ని సవరణలు చేయడం జరిగింది అధ్యక్షా. మరి ఈ సవరణలకు సంబంధించి గౌరవ శాసన సభ్యుల ముందర అమెండ్‌మెంట్స్‌కి సంబంధించిన అంశాలను పెట్టాం. దీనికి వారి ఆమోదాన్ని తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

MR. SPEAKER:- Now discussion on consideration of the Bill. ఇక్కడనుంచి ఎవరన్నా మాట్లాడదలచుకుంటే మాట్లాడవచ్చు.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ కె. తారక రామారావు మరియు ఇతరులు తమ తమ స్థానాలలో కూర్చొని, నాట్ నెససరీ, యునానిమస్ అని తెలిపారు)

మిస్టర్ స్పీకర్:- థాంక్యూ. The question is that:

"Cigarettes and Other Tobacco Products (Prohibition of Advertisement and Regulation of Trade and Commerce, Production, Supply and Distribution) (Telangana Amendment) Bill, 2024." be taken into consideration.

Those who are for the Motion, please say 'Aye',

Those who are against please say 'No'.

Ayes have it, Ayes have it,

The Motion is carried and the Bill is considered.

CLAUSES 2 to 6, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR.SPEAKER:- There are no amendments to Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is that:

Those who are for Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Long Title, please say 'Aye',

Those who are against please say 'No',

'Ayes have it', 'Ayes have it',

Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

I shall now request the Minister for Legislative Affairs to move the Motion for passing the Bill.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులందరికీ, ప్రతిపక్ష శాసన సభ్యులందరికీ కూడా వారు ఏకగ్రీవంగా ఈ బిల్లుకి సంబంధించిన అంశాలన్నిటికి ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, Speaker Sir, I beg to move the Bill be passed.

10.20 ఉ. **MR. SPEAKER:** Motion moved. The question is that:

"The Cigarettes and Other Tobacco Products (Prohibition of Advertisement and Regulation of Trade and Commerce, Production, Supply and Distribution) (Telangana Amendment) Bill, 2024 be passed."

Those who are for the Motion, please say 'Aye',

Those who are against please say 'No'

Ayes have it, Ayes have it

Motion is carried and the Bill is passed.

The House is adjourned for Tea break.

(The House then adjourned for tea-break at 10.21 A.M.)

11.20 ఉ.

(The House re-assembled at 11:21 a.m., with the Hon'ble Speaker in the Chair)

MR. SPEAKER:- Now we will take up Government Resolution. I request the Minister for Irrigation to move the Government Resolution.

SRI N. UTTAM KUMAR REDDY (HON'BLE MINISTER FOR IRRIGATION):- Speaker Sir, with your permission, I beg to move Government Resolution on River Krishna, the projects on River Krishna, Krishna River Management Board issues and related issues. I am reading out the Government Resolution:

"River Krishna is the lifeline of the regions of Southern Telangana both for Irrigation and drinking water purposes. After the formation of the State of Andhra Pradesh through the Bachawath Tribunal Award, 811 TMC of water was allocated to the State of Andhra Pradesh. Successive Governments have created substantial Irrigation potential through construction of Major Projects.

"After the formation of new State of Telangana, sufficient attention was not given to the requirements of the Krishna Basin and the then Government agreed to the grossly unfair ratio of water sharing between the two states which is 299 TMC to Telangana and 512 TMC to Andhra Pradesh.

Through the AP Reorganization Act 2014, a Krishna River Management Board (KRMB) was created for regulating the water sharing between the two States. The then Government also proposed to hand over the common projects i.e. Srisailam Dam and Nagarjunasagar Dam to the control of KRMB, which is detrimental to the interests of Telangana.

The KRMB jurisdiction to that effect has also been notified by the Government of India which was not objected to by the previous Government.

On the night of 29.11.2023, a day before elections, Government of AP sent police force and forcibly took over the control of the right side of Nagarjunasagar Dam which was till then under the control of Telangana.

The Central Government intervened and sent CRPF to remove the Andhra Pradesh Police.

In view of the historical injustice and the current situation, this House hereby resolves that the Government of Telangana shall not handover control of common projects to KRMB.

(All the Congress Party Members applauded by thumbing of Benches)

unless the conditions put forth by the state have been fulfilled, which are as follows:

- Water sharing between AP and Telangana shall be on the basis of

1. Catchment area.
2. Drought Prone area.
3. Basin population.
4. Cultivable area.

- In-basin needs shall be met first on priority as per Krishna Waters Dispute Tribunal-I.
- Srisailam project was sanctioned as Hydro-electric project by Planning Commission in 1962 for supplying 264 TMC to Nagarjunasagar project. Accordingly, MDDL of Srisailam shall be +830 feet as per KWDT-I Award.
- Outside basin diversion from Srisailam reservoir shall be limited to 34 TMC (15 TMC for Chennai water supply and 19 TMC for SRBC) which were approved by CWC.
- The use towards drinking water shall be reckoned as 20% of drawl towards consumptive use as stipulated by KWDT-I.
- States shall be permitted to carryover water to the next year as per KWDT-I and shall not be accounted as use in the next year account.
- Unauthorized construction of projects/ expansions/new components diverting Krishna water to outside basin shall not be permitted strictly unless approved by CWC or Minister of Water Resources."

Sir, this is my Resolution.

MR.SPEAKER:- Resolution moved. Now I request the Minister for Irrigation to explain the Objects of Resolution.

SRI N. UTTAM KUMAR REDDY (HON'BLE MINISTER FOR IRRIGATION):- Speaker Sir, with your permission, I would like to explain the Aims and Objects of the Resolution and related issues through Power Point Presentation. We request your permission for the same. I will try to cover certain issues very briefly regarding Krishna River projects and issues related to that. Because గత మూడు, నాలుగు వారాల నుంచి తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగానికి, ప్రజానీకానికి కొంత అపోహలు, అనుమానాలు ఉండే విధంగా కొందరు పెద్ద మనుషులు మాట్లాడుతున్నారు. ఈ విషయాలన్నీ నివృత్తి చేయడానికి to state the facts on record, I am giving this Power Point Presentation. This is only to submit certain facts, figures and chronology of events.

POWER POINT PRESENTATION:

We will just cover background of this issue then Krishna Water Disputes Tribunal – I, Bachawat Tribunal, Andhra Pradesh Reorganization Act, the terms of reference to Krishna Water Disputes Tribunal-II, Chronology of meetings and events from 2014 till date and the Government Resolution, I have already moved it. Next Slide....

మీ అందరికీ తెలిసినట్లుగా భారతదేశంలో గంగానది, గోదావరి తరువాత Krishna river is the 3rd longest river. ఈ నది మహారాష్ట్రలోని మహాబలేశ్వరం అనే ప్రాంతంలో మొదలై 1400 కిలోమీటర్లు it passes through Maharashtra, Karnataka, Telangana and Andhra Pradesh before it joins the Bay of Bengal. The River has 13 major Tributaries and principal Tributaries including Ghataprabha river, Malaprabha River, Bhima River, Tungabhadra River and Musi River. ఈ నది తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట జిల్లాలో తంగేడు గ్రామం దగ్గర ప్రవేశిస్తుందని నేను మనవి చేస్తున్నాను (పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చూపిస్తూ). ఈ నది ప్రవాహాన్ని ఒకసారి మనం పరిశీలన చేస్తే, గత పదేళ్లుగా గత పాలకుల నిర్లక్ష్యం, అశ్రద్ధ, అసమర్థత వల్ల ఏ విధంగా తెలంగాణ రాష్ట్రానికి శ్రీశైలం రిజర్వాయర్‌పై గాని, కృష్ణానది జలాల్లో గాని మనకు ఏ విధంగా అన్యాయం జరిగిందనే విషయాన్ని మీకు గూగుల్ మ్యాప్ ద్వారా తెలియజేస్తున్నాను.

11.30 ఉ. ఇది మహారాష్ట్రలో 115 కిలోమీటర్లు ట్రావెల్ చేసి కర్ణాటకలో ఎంటర్ అవుతుంది. కర్ణాటక నుంచి హిప్పార్గి బ్యారేజి, ఆల్మట్టి డ్యామ్‌లలో స్టోరేజీ చేసుకుంటున్నారు, తరువాత నారాయణ్‌పూర్ డ్యాం. తంగిడి అనే గ్రామం దగ్గర కృష్ణానది మన తెలంగాణ రాష్ట్రంలోకి ఎంటర్ అవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఎంటర్ అయిన తరువాత జూరాల ప్రాజెక్టు ఉంది. అక్కడ గతంలో కట్టిన ప్రాజెక్టు మీకందరికి తెలిసిన విషయమే. I will not go into details of that and then we come to Srisailam Reservoir. శ్రీశైలం దగ్గర తుంగభద్రా నది కూడా ఇక్కడ కలుస్తుంది. శ్రీశైలం రిజర్వాయర్‌లో.....మీద్వారా గౌరవ శాసనసభ్యులకు, తెలంగాణ రైతాంగానికి తెలియజేయాల్సింది ఏమంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పండింది తెలంగాణ నదీ వాటాల విషయం గురించి అన్న సంగతి అందరికీ తెలుసు. గతంలో అన్యాయం జరిగింది, అందుకే ఆనాటి యూపిఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన బిల్లును

పార్లమెంటులో ఆమోదించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్రం వచ్చాక నదీ జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని అందరూ ఆశించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. గడచిన పదేండ్లలో గతంలో కంటే ఎక్కువ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణానదీ జలాల విషయంలో అన్యాయం జరిగిందనే విషయాన్ని గౌరవ సభ్యులకు , తెలంగాణ ప్రజానీకానికి మ్యాప్ ద్వారా facts and figures ద్వారా తెలియజేయదల్చుకున్నాను .

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దగ్గర నుండి చూస్తే.. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ మొదట 11,150 క్యూసెక్కుల సామర్థ్యంతో 1983లో ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పుడు, క్రియేట్ చేయబడింది. ఆ తరువాత రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల క్యూసెక్కులకు పెంచడం జరిగింది. 44,000 cusecs Srisailam at 840 level లో. 2020 సంవత్సరంలో ఈ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరును 44వేల క్యూసెక్కుల నుంచి 92,000 క్యూసెక్కులకు పెంచడం జరిగింది. ఇది జగన్ మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వంలో జి.ఓ.నెం. 203 ద్వారా పోతిరెడ్డిపాడు కెపాసిటీని పెంచడం జరిగింది. అదే విధంగా జి.ఓ.నెం. 203తో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము 3టిఎమ్‌సి పర్ డే కెపాసిటితో తెలంగాణకు గ్రావిటీ ద్వారా రావలసిన నీళ్లను ఆంధ్ర రాష్ట్రం ఇల్లీగల్‌గా గత ప్రభుత్వం ఉన్నప్పుడు, గత పాలకుల సహాయంతో సైలెంట్ అప్రూవల్‌తో ఈ పోతిరెడ్డిపాడు expansion to 92,500 and Rayalaseema Lift Irrigation Scheme 3 టిఎమ్‌సీ పర్ డే, ఫర్‌దర్ డీటెయిల్స్ తరువాత ఇస్తాను.

అదే విధంగా గత పాలకుల పదేండ్ల కాలంలో ఇక్కడ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం 3టిఎమ్‌సీ పర్ డే కెపాసిటీతో గత ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ సమయంలోనే నిర్మాణం మొదలైంది. 92,500 క్యూసెక్కుల సామర్థ్యం పెంచడం కూడా గత ప్రభుత్వ కాలంలోనే మొదలైంది, అదే విధంగా ముచ్చుమర్రి దగ్గర ఆరువేల ఆరు వందల కెపాసిటికి పెంచారు, కె.సి కెనాల్‌కు మరో వెయ్యి క్యూసెక్కులు, మల్యాల్ దగ్గర కుడా 2017 సంవత్సరంలో ముందు ఉన్న కెపాసీటి 3,850 క్యూసెక్కుల నుండి 6,300 క్యూసెక్కులకు పెంచారు. అంటే నేను ఈ విషయం ఎందుకు హైలెట్ చేస్తున్నానంటే కృష్ణానదీ జలాలు వాటాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పటికంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతే మనకు ఎక్కువ అన్యాయం జరిగిన విషయం మీకు అంకెలతో సహా వివరిస్తున్నాను.

మీకు ఇంకొక ఫిగర్ చూపిస్తాను ఇది ఇంకా చాలా ఆశ్చర్యకరంగా ఉంటుంది. 2004 వ సంవత్సరం నుండి 2014 వరకు ఏ స్థాయిలో ఎంత వాటర్ శ్రీశైలం రిజర్వాయర్ నుండి ఇల్లీగల్‌గా డైవర్షన్ అయ్యిందంటే ఔట్‌సైడ్ ద బేసిన్ ఫిగర్ చూస్తే మీకు అర్థమవుతుంది. 2004 నుండి 2014 వరకు శ్రీశైలం రిజర్వాయర్‌కు 10, 665 టిఎంసి క్యూసెక్కుల నీరు వస్తే 727 టిఎంసిలు ఔట్‌సైడ్ బేసిన్ డైవర్ట్ అయిన విషయాన్ని దయచేసి గమనించాలి. 2004 నుంచి 2014, Total Cumulative Inflow to Srisailam was 10,665 tmc , the water diverted out of the basin was 727 TMC. తెలంగాణ ఏర్పడిన తరువాత శ్రీశైలం ఇన్‌ఫ్లో 8,993 టిఎంసి ఉంటే 1200 టిఎంసీలు డైవర్ట్ అయినవి. Look at this gross Injustice. తెలంగాణ ఏర్పడిన తరువాత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎంతో అన్యాయం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 10,665 టిఎంసిల నుండి, 727 టిఎంసీలు డైవర్ట్ diverted outside Srisailam Reservoir. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 8,993 టిఎంసీలు ఇన్‌ఫ్లో ఉంటే 1200 టిఎంసీలు ఇల్లీగల్‌గా ఔట్‌సైడ్ శ్రీశైలం రిజర్వాయర్ నుండి More than 50 percent illegal drawl of water from Srisailam Reservoir. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గడచిన పదేండ్లలో అంతకుముందుకంటే 50 శాతం ఎక్కువ జలాలను ఆంధ్ర రాష్ట్రం తీసుకువెళ్లడం జరిగింది. ఇది వాళ్ల పనితీరని నేను మనవి చేస్తున్నాను. ఇదే వాస్తవం, అంటే ఇన్‌ఫ్లో తగ్గింది, డైవర్షన్ పెరిగింది.

అదే విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్రం తరపున కృష్ణానదీ జలాల కోసం ఈ ప్రభుత్వం చాలా incompetent గా inefficient అని చేసింది. ఎప్పుడైనా గానీ ప్రపంచవ్యాప్తంగా దేశాల మధ్యగానీ రాష్ట్రాల మధ్య గానీ నదీ జలాలు షేర్ చేసుకోవాల్సి వస్తే, there are

certain factors, known factors, వాటిని Helsinki rules అంటారు. అవి catchment area, drought prone area, cultivable area and population ఆధారంగా నిర్ణయిస్తారు. రూల్స్ అవగాహన లేకనో, ఏ కారణం చేతనో, అసమర్థత వల్లనో, తెలంగాణ ఏర్పడి టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2014 సంవత్సరం నుండి పోయిన సంవత్సరం వరకూ కృష్ణా నదీ జలాలలో కేవలం 299 టిఎంసీల నీళ్లను అడిగి ఆంధ్రకు 512 టిఎంసిల జలాలను అప్పజెప్పి తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేయడం జరిగిందని మీ ద్వారా యావత్ తెలంగాణా ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. నేను కొన్ని అంకెలతో ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ చెబుతాను. నేను మాట్లాడిన తరువాత you can respond. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేంద్ర ప్రభుత్వం పిలిచి వాటర్ షేరింగ్ గురించి మీటింగ్ పెట్టినప్పుడు ఆ సమయంలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా హరీష్‌రావు గారు ఉన్నారు వీరందరూ కలిసి డిల్లీకి వెళ్లారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఏ లెక్కలున్నాయో కానీ వీరందరూ వెళ్లి ఆరోజు ఎగ్జిస్టింగ్ ప్రాజెక్టులు, erstwhile ఆంధ్రప్రదేశ్‌లో ఏదైతే ఇయర్ మార్క్ చేశారో దాని కింద actual average utilization 197 టిఎంసి, వీరు అడిగింది కేవలం 299 టిఎంసి. They have permanently damaged Telangana claim on Krishna water. I will show you by further figure. ఇవేమో ఎగ్జిస్టింగ్ ప్రాజెక్టులు.

11.40 ఉ. On going projects **225** TMC శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి, దిండి. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌కు 40 టిఎమ్‌సిలు, కల్వకుర్తికి 40 టిఎమ్‌సిలు, నెట్టెంపాడు 25.4 టిఎమ్‌సిలు, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్‌కు కావాల్సిన నీళ్లు 90 టిఎమ్‌సిలు, దిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు 30 టిఎమ్‌సిలు మొత్తం కలిపి 225.4 టిఎమ్‌సిలు.

Speaker Sir, through you I would like to inform all the Hon'ble Members, including TRS that the earlier TRS Government did not put a claim for this water before the Central Government. అప్పటివరకు ఎస్ఎల్‌బిసి, కల్వకుర్తి, నెట్టెంపాడు, దిండి ప్రాజెక్టుల నిర్మాణం మొదలైంది, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జీ.ఓ జారీ చేయబడింది.

(బిఆర్ఎస్ శాసన సభ్యులు శ్రీ వల్లా రాజేశ్వర్‌రెడ్డి గారి నుంచి అంతరాయం)

Definitely we welcome... మీరు ఈ 225 టిఎమ్‌సిల నీటికి క్లెయిమ్ చేయలేదు, మీరు కేవలం 299 టిఎమ్‌సిల నీటికి మాత్రమే క్లెయిమ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి మీ నాయకుడు ఎన్నిసార్లు మాట్లాడారండి, ఆ ప్రాజెక్టుల లెక్కలు చెబితే అందరూ ఆశ్చర్యపోతారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఈ రోజు వరకు ముందుగా 2 టిఎమ్‌సి అని జీ.ఓ ఇచ్చి, ఆ తరువాత మెమోరాండమ్‌లో ఒక టిఎమ్‌సి చేశారు, రూ.27,560 కోట్లు ఖర్చు పెట్టి ఇప్పటివరకు ఒక్క ఎకరం కొత్త ఆయకట్టును సృష్టించలేదు, మీరు కృష్ణా నది జలాల ఉపయోగంపై నల్లగొండలో సభ పెట్టుకున్నా, ఎక్కడ సభ పెట్టుకున్నా ఏంటి ప్రయోజనం? మీరు అసలు ప్రజలకు ఏం చెప్పదలచుకున్నారు, ఈ విషయాలన్నీ యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలియాలి. ఎస్ఎల్‌బిసి, కల్వకుర్తి, నెట్టెంపాడు,పాలమూరు-రంగారెడ్డి, దిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు అవసరమైన నీటి విషయంలో గత ప్రభుత్వం వాటర్ క్లెయిమ్ చేసినప్పుడు ఈ లెక్కలను పరిగణనలోకి తీసుకోలేదు. హరీష్‌రావు గారు కూడా గతంలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్నారు, First existing projects, సెకండేమో ongoing projects, థర్డేమో contemplated projects in future. వీటిలో ఇరిగేషన్ శాఖలో ఉన్న ప్లాన్స్ ప్రకారం మరో 206 టిఎమ్‌సిల నీరు అవసరం ఉంది. అయితే వాస్తవంగా మీరు అక్కడ కింద ఉన్న కాలమ్‌ను చూడండి (ప్రజంటేషన్ చూపిస్తూ) existing projects 299 TMC. They claimed only 299 TMC. 731 టిఎమ్‌సి వరకు మనకు అడిగే అవకాశం ఉన్నా గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దగ్గర 299 టిఎమ్‌సిలను మాత్రమే అడిగింది. మీరు అసలు కాంటంప్లేటెడ్ ప్రాజెక్టులను పరిగణనలోకి తీసేకోలేదా? పనులు మొదలైన ప్రాజెక్టులను తీసుకున్నా525 టిఎమ్‌సి నీటిని అడగాల్సిన అవసరం ఉండేది కానీ మీరు 299 టిఎమ్‌సి నీటిని అడిగి శాశ్వతంగా తెలంగాణ ఇరిగేషన్‌ను డ్యామేజ్ చేశారని మనవి చేస్తున్నాను.

బచావత్ అవార్డు విషయంలో This is placing some facts on record. Inter-State River Water Disputes Act, 1956 empowers the central government to constitute a Water Disputes Tribunal. This Bachawat Tribunal gave its report అవార్డు ప్రకారం Krishna Water Disputes Tribunal-I (KWDT-I) assessed 75% dependable yield as 2130 TMC allocating 585 TMC to Maharashtra, 734 TMC to Karnataka and 811 TMC to erstwhile Andhra Pradesh en bloc. గౌరవ సభ్యులందరికీ ఒక విషయం నేను చెప్పదలచుకున్నాను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ 811 TMC is allocated en bloc. It is there in the Bachawat Award. It is not a project specific allocation. 811 TMC is en bloc.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ఇచ్చినప్పుడు మన క్యాచ్‌మెంట్ ఏరియా ఎక్కువ, మొత్తం అన్ని పారామీటర్స్ ఎక్కువ ఉన్నప్పుడు when we could have claimed 68% to 70% of this 811 టిఎమ్‌సిలో మన హక్కుగా 68-70 శాతం క్లెయిమ్ చేసే బదులు టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఇంట్రెస్ట్‌ని నష్టం చేస్తూ డ్యామేజ్ చేస్తూ పర్మినెంట్ డ్యామేజ్ చేస్తూ కేవలం 299 టిఎమ్‌సిల నీటిని మాత్రమే క్లెయిమ్ చేశారు. Now, this also I am mentioning as a matter of fact, Telangana State was created by the Andhra Pradesh Reorganisation Act and the Act defined the boundaries of two States determined assets and liabilities etc., Part IX of the Act deals with Management and Development of Water Resources. సెక్షన్ 84లో అపెక్స్ కౌన్సిల్ ఉంది, Apex Council comprises of Union Minister for Jal Shakti as Chairman and Chief Ministers of both States as Members. That is the Apex body to take all decisions regarding river water in both the states. Then Section 85 is for River Management Boards comprising members from both Central and State Governments. Section 87 is for notifying the projects by Government of India for jurisdiction of the Boards. Then the Eleventh Schedule deals with the principles governing the functions of the River Management Board. Twelfth Schedule mentions about the control of power plants based on Geographical allocations. Just put on record. Right now Krishna River Disputes Tribunal-II is underway.

దీంట్లో కూడా Terms of Reference ప్రకారం For the purpose of Clause A & B in the existing terms of reference mentioned above. Under Section 89 of the Andhra Pradesh Reorganisation Act, reorganization Act లో project wise means existing, ongoing and comtemplated projects. శాసన సభ్యులందరికీ మనవి చేసేది ఏమిటంటే టిఆర్ఎస్ ప్రభుత్వం అవగాహన లేకుండానో మరి వేరే కారణమో ఈ terms of reference, project wise means existing, ongoing and comtemplated projects of both the states. ఆ విధంగా క్లెయిమ్ చేయలేదు, అందుకే తెలంగాణ రాష్ట్రం నష్టపోతున్నది. This is the additional terms of reference and it shall distribute or allocate the Krishna River waters between the States of Telangana and present state of Andhra Pradesh from the undivided share of erstwhile Andhra Pradesh. Sir, for that I am just looking at point one that 811 TMC en bloc allocation made by KWDT-I to the erstwhile state of Andhra Pradesh and any other allocations made by KWDT-II to the erstwhile state of Andhra Pradesh.ఇందులో నేను పదే పదే చెప్పేది ఏమిటంటే గత ప్రభుత్వం 2014 సంవత్సరం నుంచి 2021-22 వరకు ప్రతి సంవత్సరం ఆల్ లెవెల్స్‌లో కేవలం 299 టిఎంసి నీళ్లను తెలంగాణ ప్రభుత్వం అంగీకరిస్తూ, 512 టిఎమ్‌సి ఆంధ్రప్రదేశ్‌కు అప్పజెప్పి తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ రైతాంగానికి మీరు నష్టం చేసిన విషయం మీకు మనవి చేస్తున్నాను. Rajeshwar Reddy garu, this is on record, there are facts and figures with minutes I will give the documents of each of these things. So, there is no discussion or no argument on this. The first meeting was held on 18th and 19th June, 2015 under the supervision of Ministry of Water Resources, New Delhi.

The meeting was held in New Delhi, attended by Dr. S.K.Joshi, Principal Secretary, Department of Irrigation, Government of

Telangana. An interim ad hoc agreement was made between Andhra Pradesh and Telangana for sharing of 811 TMC water in the ratio of 512 TMC for Andhra Pradesh and 299 TMC for Telangana. Now, based on some other calculations. This document was signed on behalf of Telangana by Dr. S.K.Joshi, Principal Secretary for Irrigation and by Aditya Nath Das, Principal Secretary of Andhra Pradesh. Here, the implication is..... దీని వల్ల ఏం జరిగిందంటే, తెలంగాణ రాష్ట్రఏర్పడిన తరువాత మొదటి సంవత్సరంలోనే మనకు అన్యాయం జరిగే విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు 512 టిఎమ్‌సిలు మనకు 299 టిఎమ్‌సిలు అని ఒప్పుకొని వచ్చారు, గౌరవ సభ్యులందరికీ నేను నొక్కి చెబుతున్నాను. 2015 సంవత్సరం నుంచి 2020 సంవత్సరం వరకు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన పెద్ద మనుషులు నదీ జలాలు, ప్రాజెక్టులపై పెద్ద పెద్ద మాటలు మాట్లాడేవాళ్లు ఎనిమిది, తొమ్మిదేండ్లు వాళ్లు ఎ.పి.కి 512 టిఎంసిలు, 299టిఎంసిలు తెలంగాణకు ఒప్పుకొని ఇప్పుడు వాళ్లే పొరబాటు అయిపోయింది, నదీ జలాల వాటా 50-50 రేషియో ప్రకారం చేయాలని అంటున్నారు.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

11.50 ఉ. I am not stating my opinion I am only stating what is in record. The then government without understanding the historical injustice made on account of water allocation entered into an agreement which will have serious implication on the use. Where is the justice for Telangana? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీటి కేటాయింపులకు సంబంధించి అన్యాయం జరుగుతున్నదని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత మళ్లీ ఈ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి అవే నీటి కేటాయింపులకు ఒప్పుకుంటే where is the justice for Telangana, you have done injustice.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- కెటిఆర్ గారూ, మంత్రిగారు మాట్లాడుతుంటే రన్నింగ్ కామెంట్రీ చెయ్యకండి, మీకు డిస్కషన్‌కి అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి.

SRI N.UTTAM KUMAR REDDY:- Speaker Sir I am not yielding. I want to continue my speech.

MR.SPEAKER:- Please continue.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- ఇది యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలియాలి. 2015, 2016, 2017, 2018, 2019,2020, 2021 సంవత్సరాలలో ప్రతి సంవత్సరం బిఆర్ఎస్ ప్రభుత్వం ఢిల్లీకి వెళ్లి ఆంధ్రకు 512 టిఎంసిలు, తెలంగాణ రాష్ట్రానికి 299 టిఎంసిలు every year for 10 years అని వారు ఒప్పుకొని వచ్చారు. నేను చాలా స్పష్టంగా చెప్పేదేమంటే Krishna Water Disputes Tribunal-I (Bachawat Tribunal) did not make any project-wise allocation rather made en bloc allocation. Hon'ble Supreme Court upheld the allocations made by KWDT-I as en bloc but not project specific. బచావత్ ట్రైబ్యునల్ 811 టిఎంసిలు ఇచ్చి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలు ఆ 811 టిఎంసిల నీటిని షేర్ చేసుకోవాలని చెబితే ఈ బిఆర్ఎస్ పెద్దలు వెళ్లి తొమ్మిది సంవత్సరాలపాటు 299 టిఎంసికి యాక్సెప్ట్ చేసి శాశ్వతంగా తెలంగాణ ఇంట్రస్ట్‌ను డ్యామేజ్ చేశారని నేను మనవి చేస్తున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

I am not yielding. నేను మాట్లాడిన తరువాత మాట్లాడండి. Telangana clearly dominates in terms of basin parameters like catchment area, drought prone area, basin population and cultivable area. Telangana is eligible for 70% ratio and should have negotiated for any other ratio which was not tied to 299:512. Thus, confining the future claims of Telangana. As a result, ఈ బిఆర్ఎస్ పార్టీ అసమర్థతనో, అవగాహన లేకపోవడమో గాని తెలంగాణ రాష్ట్ర పెద్దలు ఢిల్లీకి వెళ్లి నీటి కేటాయింపులు ఒప్పుకున్నందుకు

ఈరోజు Andhra Pradesh heavily relying on this document, placing their document before tribunal and other forums advocating that permanent allocation to be made on similar lines. It has now become impossible for Telangana to come out of this situation. This is on record. ఇది 2015 సంవత్సరంలో జరిగింది. 2016 సంవత్సరంలో మళ్లీ మినిస్ట్రీ ఆఫ్ వాటర్ రిసోర్సెస్, న్యూఢిల్లీలో జరిగిన మీటింగులో Again Dr. S. K. Joshi attends. Government agreed to continue the arrangement of 512:299 made in the previous year. That means the injustice is continued. అంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అర్థమే లేకుండా పోయింది. In second point also, it was decided to install telemetry at Srisailam including Pothireddypadu. అంటే అయిదు కోట్ల రూపాయలో, పది కోట్ల రూపాయలో గత ప్రభుత్వం ఇవ్వక టెలిమెట్రీ ఇన్‌స్టాల్ కాక Continuously Andhra Pradesh is taking more water to Pothireddypadu. ఇప్పుడు ఇంప్లికేషన్ ఏమిటంటే గవర్నమెంటు కనీసం 2016లోనైనా కరెక్టు చేసుకొని They should have opposed it, but they continued with it. అప్పుడు కూడా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎస్.కె.జోషి హాజరయ్యారు, ఆంధ్రప్రదేశ్ నుంచి శశిభూషణ్ కుమార్ హాజరయ్యారు, వారు ఇప్పుడు కూడా అక్కడ ఇరిగేషన్ శాఖ సెక్రటరీగానే పనిచేస్తున్నారు. కేంద్రం నుంచి ఆ శాఖ సెక్రటరీ హాజరయ్యారు.They continued with 512:299. On 21st September, 2016, first Apex Council meeting was held in Delhi attended by Sri K. Chandrashekar Rao, Chief Minister of Telangana, Sri Harish Rao, Minister for Irrigation, Dr. S. K. Joshi, Special Chief Secretary, Sri Vijay Prakash, Engineer-in-Chief, Telangana. From Andhra side, Nara Chandrababu Naidu, Chief Minister of Andhra Pradesh, Sri Devineni Uma Maheswara Rao, Irrigation Minister of Andhra Pradesh, Sri Shashi Bhushan Kumar, Principal Secretary to the Government of Andhra Pradesh, Smt. Uma Bharti, Union Minister. The Chief Minister of Telangana attended the meeting and stated that he is agreeing for the continuation of sharing of river water in the ratio 512:299. హరీష్‌రావు గారు కూడా ఆ మీటింగుకు హాజరయ్యారు. Atleast in the Apex Council, neither the Chief Minister nor the Irrigation Minister opposed the arragement of 512:299.

Speaker Sir,Why this is very significant is from 10 years, they have not opposed neither from the Secretarial level, from the Chief Minister nor the Irrigation Minister asked for more water for Telangana. After the order from KWDT, the Chief Minister should have raised this issue after the first Apex Council meeting instead of waiting till 2020. Thus, they waited for four years. Telangana before KWDT-II, under Section 89 should have limited the scope between two successive states instead it shared with Andhra Pradesh and argued for involvement of all four riparian states i.e. Maharashtra, Andhra Pradesh, Karnataka, Telangana which was outrightly rejected by KWDT-II. And Telangana lost two more years.

12.00 మ. మనమేదో అద్భుతం చేస్తున్నామనుకొని నీటిపారుదల ప్రాజెక్టుల మీద ఎంత పబ్లిసిటీ చేశారంటే, ఒక సామాన్య రైతు మరియు సామాన్య పౌరుడు.. గత ప్రభుత్వం నీటిపారుదల శాఖలో అద్భుతాలు చేసిందని అనుకునేలా పబ్లిసిటీ చేశారు. వాస్తవంగా ఈ పది సంవత్సరాల్లో ఇరిగేషన్ సెక్టార్‌లో జరిగిన అన్యాయం, అవినీతి బహుశా స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎక్కడా జరిగి ఉండదు. 2017 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అయి ఉంటారు. He inaugurated. They enhanced the capacity from Mutchumarri and took more water from Srisailam. Anyway it is only a matter of record. We will go to the next slide. గౌరవ సభ్యులందరూ

గమనించాలి, అనేక సందర్భాలలో శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు మరియు శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు సుదీర్ఘంగా ఏకాంత చర్చలు జరిపారు.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ హరీష్ రావు మైకు లేకుండా మాట్లాడుతూ.. మీకు చెప్పారా? అని అన్నారు)

చెప్పారు, చెప్పారు... ఏకాంతంగా చర్చలు జరిపారు, గంటలు గంటలు మాట్లాడుకున్నారు. అలయ్-బలయ్ చేసుకున్నారు, బిర్యాని తిన్నారు. ఐదారు గంటలు మాట్లాడారు. Entire media was reporting that they were discussing river water sharing. అనేక సందర్భాలలో బిర్యాని తింటారు, గంటలు గంటలు మాట్లాడతారు. వారు కలిసినప్పుడల్లా తెలంగాణ రివర్ వాటర్ షేరింగ్‌లో అన్యాయం జరుగుతది. జగన్ మోహన్ రెడ్డి గారు ఏ, ఏ తేదీల్లో ప్రగతిభవన్ సందర్శించారో వారికి వివరాలు ఇస్తాం. ఆ తరువాత కొంత ప్రూఫ్ కూడా ఇస్తాం.

(Interruptions from Members belonging to BRS party)

We stand by what we show. నేను ఏమని అంటున్నానంటే, బిఆర్ఎస్ సభ్యులకు కూడా తెలియాలి. జగన్ మోహన్ రెడ్డి గారు On record, వాళ్ల శాసనసభలో కెసిఆర్ చాలా గొప్పవాడు, వాళ్ల నీళ్లు కూడా మనకు ఇస్తున్నాడని పొగిడారు. Do you need any more proof?

(The Members from BRS Party stated that the said reference is about River Godavari)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నదీ జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని చెప్పి కేంద్రంలో ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, శ్రీమతి సోనియాగాంధీ నాయకత్వంలో ఉన్న యుపిఏ ప్రభుత్వం.. నదీ జలాల విషయంలో మరియు ఇతర విషయాల్లో కూడా తెలంగాణకు అన్యాయం జరుగుతోంది, తెలంగాణ ప్రత్యేకంగా ఉంటే, they can protect their water rights అని అనుకుంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం వాళ్లు పదేండ్ల పాటు ఇంకా డ్యామేజ్ చేశారు. For example G.O.203, dt. 5.05.2020 issued by Government of Andhra Pradesh. అప్పుడు ముఖ్యమంత్రి ఎవరండీ, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు. వారిని మూడు నెలలకు ఒకసారి, ఆరు నెలలకు ఒకసారి ఎవరు వచ్చి కలుస్తున్నారు? జగన్‌మోహన్ రెడ్డి గారు. ఆంధ్రప్రదేశ్ ఈ స్కీమ్స్ కడుతూ, మన నీళ్లు తీసుకుపోతుంటే, వాళ్లేమో ఏకాంతంగా చర్చలు జరుపుకొంటూ, అలయ్ బలయ్ చేసుకొంటూ, విందులు వినోదాలు చేసుకుంటున్నారు. ప్రత్యేకంగా బిఆర్ఎస్ సభ్యులకు కూడా మనవి చేసుకుంటున్నాను. Please don't look on party lines. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగింది. Andhra Pradesh issued G.O.No.203 to take up Rayalseema Lift Irrigation Scheme to draw 3 TMC of water per day.

SRI T. HARISH RAO (Without Mike):- Already we got stay on that.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి :- హరీష్ రావు గారూ, మీరు తరువాత మాట్లాడండి. Capacity of 34,700 cusecs అంటే Rayalseema Lift Irrigation Scheme to draw 3 TMC of water per day at a level of 797 feet that is from the bottom of Srisailam reservoir అంటే, రిజర్వాయర్ క్రింద నుండి, హరీష్ రావు గారూ దీనిని మీరు ఒప్పుకుంటారా?

SRI T. HARISH RAO (Without Mike):- We fought and got stay. అప్పటికే స్టే తెచ్చాం.

SRI N. UTTAM KUMAR REDDY:- No, there is no stay, work is going on. మీరు ఎవరూ కోర్టుకు పోలేదు. అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక ఎన్‌జిఓకి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి కోర్టుకి పోయాడు. రేవంత్‌రెడ్డి గారు పోయారు.

పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ capacity with 11,150 cusecs in 1987, increased to 44,000 cusecs in 2005; now being enhanced to 92,000 cusecs అంటే, ఒక్క రోజుకి 8టిఎంసిలు. సభ్యులకు వివరించాలనుకుంటున్నాను. శ్రీశైలం నుండి నాగార్జున సాగర్‌కి నీరు వస్తుంది. శ్రీశైలం ఎడమ, కుడి కాలువల మీద రెండు హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. రెండు పవర్ ప్రాజెక్ట్స్

ఫుల్‌గా పనిచేస్తూ మొత్తం వాటర్ నదిలో వదిలేసినాక నాగార్జున సాగర్ వరకు వస్తాయి. It works out to 7 TMC per day; being enhanced to 92,590 cusecs. It is 8 TMC per day. అంటే, మొత్తం నదిని డైవర్ట్ చేసుకొని పోయినట్లే. ఎవరి హయాంలో అయింది? వారి హయంలో అయింది.

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా):- పైపిస్‌ఆర్....

శ్రీ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి :- జగన్‌మోహన్ రెడ్డి గారు కెసిఆర్ గారితో ప్రగతి భవన్‌లో ఏకాంత చర్చలు జరిపిన తేదీల గురించి.. కెసిఆర్ గారు జగన్‌మోహన్ రెడ్డి గారు అలాయ్‌బలాయ్ చేసుకొంటూ సుదీర్ఘ చర్చలు జరుపుతూ ఏమి మాట్లాడుతున్నారో... మీడియాలో అయితే రివర్ వాటర్ షేరింగ్ అని వచ్చింది. కానీ, వీరేమో ఆంధ్ర రాష్ట్రం కృష్ణా నదీ జలాలను దొంగిలించుకుపోతుందని అంటున్నారు. If Rayalaseema Lift Irrigation Scheme materializes, Andhra Pradesh will take all initial monsoon flows received at Srisailam from reservoir bottom most point from 797 feet which will have..

వారు చేసిన దుశ్చర్యల వల్ల నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఎండిపోవడం ఖాయం.

Schematic map showing projects at Srisailam including Rayalaseema Lift Irrigation Scheme . We will go to the next slide. సభ్యులందరు కూడా కొంత నాన్ పొలిటికల్‌గా ఆలోచన చేయాలని కోరుతున్నాను. శాశ్వతంగా మన ఇంట్రెస్ట్ డ్యామేజ్ అయిపోతూ ఉంటే, పది సంవత్సరాలు ప్రభుత్వంలో ఎవరున్నారు, ఎవరు ముఖ్యమంత్రి, ఎవరు సాగు నీటిపారుదల శాఖ మంత్రి అది ఏవిధంగా జరిగిందో ఇప్పుడు వివరించబోతున్నాను.

2014 కంటే ముందు పోతిరెడ్డిపాడు drawl capacity in cusecs is 44,000, withdrawal capacity after 2014 is 92,600 cusecs.

12.10 మ. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం 2014 సంవత్సరం కంటే ముందు ఏమీ లేదు. ఇప్పుడు 34,722. మల్యాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అంతకు ముందు 3,850 ఇప్పుడు 6,300 క్యూసెక్కులు ఉంది. ముచ్చుమర్రి దగ్గర 6,300 మెయిన్ స్ట్రీం కెసిసి లిఫ్ట్ మరో 1000 స్ట్రీం అంటే మొత్తంగా కృష్ణానదీజలాలు మీరు అధికారంలోకి వచ్చిన తరువాత డ్రాయల్ కెపాసిటీ ..

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) స్టే వచ్చింది. The project is under stay.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- మీరు వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ డ్రాయల్ కెపాసిటీ has increased to 1,11,400 cusecs. Harish Rao garu, I am saying this on record.

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారు, మీరు చైర్‌ను చూసుకుంటూ మీ ప్రసంగాన్ని నడిపియ్యండి. దయచేసి శాసన సభ్యులు శ్రీ పల్లా రాజేశ్వర రెడ్డి గారు, హరీష్‌రావు గారు, కేటిఆర్ గారూ రన్నింగ్ కామెంట్రీ ఆపి మీకు అవకాశం దొరికినపుడు, చర్చకు వచ్చినపుడు మీరు తప్పకుండా చర్చ చేయండి. సభకు సహకరించండి. దయచేసి సభకు సహకరించండి ప్లీజ్.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- స్పీకర్ సార్, నేను ముందే ఒక స్లైడ్ (పిపిటి) చూపెట్టాను. ఈ శ్రీశైలం foreshore నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకుపోయే నీళ్ళు గతంలో 2004 సం. నుంచి 2014 సం. వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంత ఉన్నది, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎంత ఉన్నది. అంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 50 శాతం కన్నా ఎక్కువ నీటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయిస్తే అప్పుడు వీళ్ళు మాట్లాడలేరా! వీళ్ళు తెలంగాణ రాష్ట్రాన్ని మోసం చేశారు. O.K. Next slide.... "Discharge capabilities from Srisailam Reservoir in Krishna basin by gravity flow". Discharge is 92,000 cusecs. Canal lining is in progress. Rayalaseema Lift Irrigation Scheme 34,722, Malyala and Mutchumarri Lift Irrigation Scheme both 613 each, K.C.C. and Muchumarri 1000 cusecs, Veligonda 11,600. Another very important issue, ఇది శాసనసభకి యావత్ తెలంగాణ రాష్ట్రానికి తెలియాలి. ఆంధ్రప్రదేశ్ state floats a tender to build Rayalaseema Lift Irrigation

Scheme. ఆ టైంలో టెండర్ల ఓపెనింగ్‌కి ఒక తేదీని ప్రకటిస్తారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి గారిని అపెక్స్ కౌన్సిల్ మీటింగుకు పిలుస్తారు. వారిచ్చిన తేదీ ప్రకారం అపెక్స్ కౌన్సిల్ కమిటీ మీటింగ్ అయి ఉంటే, ఆ కౌన్సిల్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఆబ్జక్షన్ చెప్పి ఉంటే the tender process of Andhra Pradesh would have been stopped. Apex Council is originally scheduled for 5th August, 2020 but letter was written by Chief Secretary, Telangana for postponing to any date after 20th August. దీని ప్రాముఖ్యతను ఆలోచన చేయండి. ఆగస్టు 10వ తేదీనాడు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం టెండర్ల ప్రక్రియ ముగిస్తే, టెండర్లు క్లోజ్ అయిపోయి అగ్రిమెంట్లు అయిపోయాక మీటింగు పెట్టాలి అనుకున్నారో, మరి ఏమనుకున్నారో మాకు తెలియదు కానీ if I am not mistaken that is Covid time. There is no reason to travel to Delhi. హైద్రాబాదు నుంచి పెట్టుకోవచ్చు, హైద్రాబాద నుంచి వీడియో కాన్ఫరెన్సు పెట్టుకోవచ్చు ..

(INTERRUPTIONS FROM
SRI T. HARISH RAO)

Speaker Sir, this is something which is a serious matter for Telangana. కోవిడ్ టైంలో ఆ మీటింగుకి తెలంగాణ ముఖ్యమంత్రికి వీడియో కాన్ఫరెన్సు ఇన్విటేషన్ ఉంటుంది. టెండర్లు జరుగుతున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి ఏమి రిప్లై రాస్తారు? నాకిపుడు సూటబుల్ కాదు give me a date after so and so date. ఆ తేదీ ఎప్పుడు ఇస్తారు, ఆ టెండర్లు ముగిసిన తరువాత. ఇది ఎంత సీరియస్ విషయమో యావత్ తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. The then Government of Telangana indirectly helped Andhra Pradesh by seeking postponement of Apex Council meeting so that it takes place after closing the bids of RLIS only to facilitate smooth tendering process. హరీష్‌రావుగారూ మీకు విషయం తెలుసు. మీకు తెలియంది కాదు. ఇక్కడ ఇఎన్‌సికి తెలుసు, అక్కడ ఇఎన్‌సికి తెలుసు but it is really strange. తెలంగాణ రివర్ వాటర్ షేరింగ్‌కి most serious damage is this incident. అంటే అపెక్స్ కౌన్సిల్ జరిగివుండి on the schedule announced by the Central Government i.e., 5th August, 2020 తెలంగాణ సిఎం అబ్జక్షన్లు రైజ్ చేసి ఉంటే వాళ్ళు ఆ టెండరు ప్రొసీడింగ్స్ స్టే చేస్తే ఈరోజు ఈ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం would not have progressed. అదేవిధంగా సుప్రీంకోర్టులో this case was not filed on Rayalaseema Lift Irrigation Scheme by Telangana Government. A resident of Mahabubnagar by name G. Srinivas filed a case on 15.05.2020 at NGT to restrain Andhra Pradesh from construction of RLIS. The Government of Telangana was then impleaded in that case

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి:- (మైకు లేకుండా) ఇప్పుడు స్టాండింగ్ కౌన్సిల్ వేస్తున్నాము మనం. ఆరోజు నేను పెట్టి స్టే తెప్పించాను.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- ఇప్పుడు రేవంత్ రెడ్డిగారు అన్నది ఏంటంటే ఆ శ్రీనివాస్‌చే వారేకేసు వేయించి అప్పుడు స్టే తెప్పించారని, ఆ తరువాత తెలంగాణ ప్రభుత్వం జాయిన్ అయిందని చెప్పారు. ఇప్పుడు పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం.. అంటే మీరు కృష్ణానదీ జలాలు, మహబూబ్ నగర్ జిల్లా, రేపు నల్గొండ కూడా పోతున్నారు.. మీరు ఇంతగనం మాట్లాడుతున్నారు కదా, పాలమూరు రంగారెడ్డి స్కీంకి మీరు రెండు టిఎంసిల నీటి కొరకు జి.ఒ ఇచ్చి 90 టిఎంసి అని ప్రకటన చేసుకుని రూ.27,500 కోట్లు ఖర్చు పెట్టి.. అధ్యక్షా వాళ్ళే ఆ రెండు టిఎంసిల నుంచి ఒక టిఎంసి నీళ్ళు తగ్గించుకున్నారు. తగ్గించుకోవడమే కాదు ఒక్క ఎకరా, ఒక్క ఎకరా కూడా కొత్త ఆయకట్టు క్రియేట్ చేయలేదు. Unfortunately, Palamuru - Ranga Reddy Lift Irrigation Scheme which started much earlier for which G.O., was issued by the then Congress Government on 8-8-2013 and Rayalaseema Lift Irrigation Scheme for which G.O., was issued on 5-5-2020, are now being treated on same footing by the Government of Telangana ఈ పాలమూరు రంగారెడ్డికి ప్రాజెక్టుపై

చిత్తశుద్ధి ఉంటే అసలు ఎప్పుడో ఆ పని పూర్తి కావాలి. దానిపట్ల పూర్తి అశ్రద్ధ చేశారని ఈ సభ ద్వారా మనవి చేస్తున్నాను.

(బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

2nd Apex Council meeting was held on 6th October 2020. 2nd Apex Council was attended by whom? It was attended by Sri K. Chandrasekhar Rao, Chief Secretary Sri Rajath Kumar, Sri Muralidhar garu, Engineer-in-Chief, Andhra Pradesh Chief Minister Sri Y.S. Jagan Mohan Reddy కేంద్ర ప్రభుత్వం నుంచి కేంద్ర జలవనరుల శాఖ మంత్రి, ఆ శాఖ కార్యదర్శి. అంటే ఇప్పటివరకు 512 టిఎంసి నీళ్ళు ఆంధ్రప్రదేశ్‌కి, 299 టిఎంసిలు తెలంగాణకి కేటాయించినట్లు ప్రతి సంవత్సరం అగ్రిమెంటు వస్తుంది. ఈ మీటింగులో కల్వకుంట్ల చంద్రశేఖరరావుగారు ఇది ప్రతి సంవత్సరం ఎందుకు ట్రైబ్యునల్ వచ్చే వరకు ఇదే అగ్రిమెంటు ఉంచండి అని చెప్పాడు. This is on record. అంటే నిజంగా కృష్ణానదీ జలాలపై ఎంత డ్యామేజీ చేశారో దయచేసి అర్థం చేసుకోవాలి. 2015వ సంవత్సరం నుంచి 2020 సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం అదే అగ్రిమెంటు. ఇప్పుడు కేటీఆర్‌గారు interim agreement అన్నారు. కేసీఆర్ గారేమన్నారు., లేదు లేదు it is till further orders. 512 TMC till the dispute is settled.

SRI T. HARISH RAO: (Without mike) :- You read out.

SRI N. UTTAM KUMAR REDDY:- See, you read out when you want to....

(Interruptions from Sri T. Harish Rao)

No, I am not yielding. The implication is taking this as an opportunity, the then Chief Minister, Telangana would have raised an issue and sought for revision of water sharing but stated to continue the same till Tribunal decides the matter which has serious implications now and it is very difficult to come out.

12.20 మ. **శ్రీ టి. హరీష్ రావు:-** (మైకు లేకుండా) అన్నీ అబద్ధాలు చెబుతున్నారు అధ్యక్షా.

శ్రీ ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి:- అబద్ధాలు చెప్పడం మీకు అలవాటు. దయచేసి నేను మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి. 15th July, 2021లో కేంద్ర ప్రభుత్వం ఒకగెజిట్ నోటిఫికేషన్ తీసుకవచ్చింది. కృష్ణా రివర్ వాటర్ బోర్డు, అదీ, ఇదీ అని. Whatever they have written the Government of India had not responded. So that is regarding the Gazette Notification dated 15th July, 2021. Sir, through you I want to inform all the Members of the House and entire Telangana. రేవంత్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా, నేను ఇరిగేషన్ మంత్రిగా డిసెంబర్ 7వ తారీఖున ప్రమాణస్వీకారం చేశాము. ఈ అరవై రోజుల్లో ప్రాజెక్టులను అప్పగించే విషయంలో మేము ఎటువంటి కమ్యూనికేషన్ కూడా అడ్రస్ చేయలేదు, మాతో కూడా ఎవరూ మాట్లాడలేదు. అయితే పదే పదే వీళ్లు చేస్తున్న దుష్ప్రచారానికి మేము ఈ క్లారిఫికేషన్ ఇస్తున్నాము. ఇందులో మేము ఏమీ చేయలేదు. కాని వాళ్లు అప్పచెప్పే ప్రక్రియ చాలా ముందుకు తీసుకుపోయారు. మళ్లీ వాళ్లే ఉల్టా చోర్, కొత్వాల్ కో డాంటే అన్నట్లుంది. లాస్ట్ బడ్జెట్, presented by Sri T.Harish Rao, the then Finance Minister, I am reading out verbatim .. "The Government of Telangana in its Budget Demand No. XXXIII for 2023-2024 has proposed to handover the components of the common projects namely Srisailam and Nagarjuna sagar in Krishna basin and Peddavagu Medium Irrigation Project in Godavari basin accordingly. If accepted the State has to deposit one time seed money.

స్పీకర్ సార్, బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయించారు. వాళ్ల ప్లాన్ ఎందుకు సక్సీడ్ కాలేదంటే ప్రజల తీర్పు మా పక్షాన ఇచ్చారు, అధికారంలోకి మేము వచ్చాము. మేము ఏమీ హ్యాండోవర్‌కి సిద్ధంగా లేము.

ఇంకొక సంఘటన గురించి కూడా మీకు చెప్పాలి. తెలంగాణ ఎన్నికలు 30 నవంబర్,2023న జరిగాయి. ఇది చాలా ఆశ్చర్యకరం. 29 నవంబర్‌న, అంటే పోలింగ్ రోజుకి ముందు, సరే, ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య ఉండే మంచి సంబంధం, అనుబంధం దాని బ్యాగ్రౌండ్‌లో పెట్టుకొని మనం ఆలోచన చేయాలి. 30వ తారీఖున పోలింగ్. ఆనాడు వాళ్లే గవర్నమెంట్‌లో ఉన్నారు. 29 రాత్రి నుండి 30 ఉదయం, అంటే పోలింగ్ డే నాటికి, అంటే తెలంగాణ, ఆంధ్రా మధ్య కొట్లాట అవుతున్నది, మేమే ప్రొటెక్ట్ చేస్తాం అని ఏదో ఎలక్షన్ సందర్భంగా క్రియేట్ చేశారు. అంటే 29వ తేదీ అర్ధరాత్రి the Andhra Pradesh Government has trespassed and forcibly occupied right half of Nagarjunasagar dam on 29th November, midnight unauthorisedly by Andhra police numbering approximately, 400 to 500. The assailants seized the control of critical points by erecting barricades and barbed wire fencing between 13th and 14th crest gates. After seizing, they opened the right canal gates and released 5000 cusecs water to the canal without any water release order from KRMB.

స్పీకర్ సార్, ఇప్పుడు నేను చెప్పేది మీకు ఇంకా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ఒకటే ఆలోచన చేయాలి. గౌరవనీయులు కేసీఆర్‌గారు గౌరవనీయులు జగన్మోహన్ రెడ్డిగారికి మంచి సంబంధాలుంటాయి. ఎలక్షన్ డే నాటికి కేసీఆర్ గారు ఓడిపోతున్నారని తెలుస్తున్నది. జగన్మోహన్‌రెడ్డిగారు ఆంధ్రా పోలీస్‌ని నాగార్జున సాగర్ డ్యాం మీదకు అదేదో ఇన్సిడెంట్ క్రియేట్ చేయడానికి పంపిస్తే, it is clear that there is something behind it. ఇప్పుడు ఆ కింది లెవెల్ ఆఫీసర్స్ కూడా అనుకుంటున్నారు, ఇదేదో పైన మాట్లాడుకుని చేశారు అని. ఆరోజు నుండి ఈరోజు వరకు కేసీఆర్‌గారు ఈ మొత్తం ఇన్సిడెంట్ మీద ఒక్క మాట కూడా మాట్లాడలేదు. డిసెంబర్ 1వ తారీఖున కేంద్ర హోం శాఖ కార్యదర్శి ఇంటర్‌వీన్ అయి, ఇక్కడ పోలీసు, అక్కడి పోలీస్ కొట్టుకుంటారేమోనని, అప్పుడు అధికారంలో ఉన్నది వాళ్లే, నేను, రేవంత్ రెడ్డిగారు ఏ పొజిషన్‌లో లేము. అంటే రిజల్ట్స్ కూడా రాలేదు. కేంద్ర ప్రభుత్వం CRPF ని పంపించి, ఆంధ్ర ప్రదేశ్ పోలీస్‌ని అక్కడ నుండి పంపించి వేశారు. అప్పుడు అధికారంలో ఎవరున్నారు? ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు, ఫైనాన్స్ మినిస్టర్ హరీష్‌రావు గారు. అప్పటికి కౌంటింగ్ కూడా కాలేదు. ఇదేదో మేము చేసినట్లుగా వీళ్లు అబద్దాలు చెప్పడం సరైన విషయం కాదు.

ఇంకొక ఇంట్రెస్టింగ్ విషయం చెబుతాను మీకు. డిసెంబర్ 1వ తారీఖుకి కేసీఆర్‌గారు ముఖ్యమంత్రి, కేసీఆర్‌గారే ఇరిగేషన్ మంత్రి. స్మితా సబర్వాల్‌గారు Principal Secretary to Chief Minister and also holding charge as in-charge Secretary, Irrigation. వారు కేంద్రానికి డిసెంబర్ 1న ఒక లేఖ రాశారు, మేము ఇంకా అధికారంలోకి రాలేదు అప్పటికి. దయచేసి సభ్యులందరూ కూడా జాగ్రత్తగా వినాలి. మనం అధికారంలోకి రాకముందు. కేసీఆర్‌గారి సెక్రటరీ స్మితా సబర్వాల్‌గారు కేంద్రానికి రాసిన లేఖ.

"You are also aware of the fact that both the States have agreed in principle to handover the control of common projects i.e., Srisailam and Nagarjunasagar in terms of Gazette Notification dated 15th July, 2021. Very clearly your Government has said that you wanted to handover the projects. Very clearly, the then Government wanted to handover the Nagarjunasagar Project to KRMB. గత చర్చలో మాజీ ఆర్థిక శాఖామాత్యులు హరీష్‌రావు గారు ఒక విషయం చెప్పారు. It is wrong and totally false అని చెప్పారు. స్మితా సబర్వాల్‌గారు ఇరిగేషన్ సెక్రటరీ, స్మితా సబర్వాల్‌గారి లెటర్ I am just reading out.

"You are also aware of the fact that both the States have agreed in principle to handover the control of common projects ie., Srisailam and Nagarjunasagar in terms of Gazette Notification dated 15th July, 2021. But for want of finalization of operational protocol of both the dams handing over process is being delayed. It is a democratic responsibility of both the

Governments to maintain status quo in respect of controls. Till handing over process is completed. అంటే మేము అప్పచెబుతున్నాము. కాని ఏదో ప్రాసెస్ కొరకు వెయిట్ చేస్తున్నాము అన్నారు. మొన్న మాట్లాడినప్పుడు .....

స్పీకర్‌గారూ, సభ్యులు కోరుతున్నట్లు స్మితా సబర్వాల్‌గారు కేంద్ర ప్రభుత్వానికి రాసిన లేఖకి తెలుగులో ఏమిటంటే.. మీకు తెలుసు కదా, ఈ నాగార్జున సాగర్ డ్యాం ఇవ్వడానికి మేము ఒప్పుకున్నాం కదా, అని దాని సారాంశం. నాకు అర్థమయినది ఇది. సరే ఇప్పుడు జనవరి 17, 2024లో జరిగిన మీటింగ్ మినిట్స్ గురించి పదే పదే వారు చెబుతున్నారు.

12.30 మ. The Telangana Irrigation Secretary has not signed the Minutes of the meeting మాకు మినిట్స్ రాగానే We wrote back to Government of India stating that Minutes are wrong. We have not stated this, అని చెప్పి కరెక్షన్ కోసం పంపించడం జరిగింది. ఈ శాసనసభలో ఉన్న గౌరవ సభ్యులందరికీ రాజకీయాలకు అతీతంగా నేను ఈ రెజల్యూషన్‌లో అపీల్ చేస్తున్నాను. మేము ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని మీఅందరిని కోరుకుంటున్నాను. చివరిగా (ఈ దశలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ప్రస్తావించిన వీడియో క్లిపింగ్‌ను సభలో ప్రదర్శించారు) (**"శ్రీ వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి :** తెలంగాణ నుంచి కిందకి వాళ్లు నీళ్లు వదిలితే తప్ప మనకు ఇవ్వాళ నీళ్లు రాని పరిస్థితి, ఆ పరిస్థితి ఈ రోజు ఉంది కాబట్టే కేసీఆర్‌గారు ఒక అడుగు ముందుకు వేసి మెగ్నానిమిటీ చూపించారు. మనకు సంబంధించిన ఎనిమిది జిల్లాలు.. రాయలసీమకు సంబంధించిన నాలుగు జిల్లాలు, ప్రకాశం, నెల్లూరు ఆరు జిల్లాలు గుంటూరు, కృష్ణా upto west Godavari, కృష్ణా ఆయకట్టుకు సంబంధించి మొత్తం ఆయకట్టే ప్రశ్నార్థకమయ్యే పరిస్థితులు ఉంటాయని చెప్పి మనం వెళ్లి అడిగిన వెంటనే ఆయన ఒక అడుగు ముందుకు వేసి తన రాష్ట్రం నుంచి తన బౌండ్రీ నుంచి నీళ్లు తీసుకునేదానికి ఒప్పుకున్నారు.")

(ఈ దశలో బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

తెలంగాణ శాసనసభ గౌరవసభ్యులందరికి నేను మనవి చేసేదేమంటే, ఆ వీడియోలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు, తెలంగాణ రాష్ట్ర ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ధన్యవాదాలు చెబుతున్నారు. వాళ్ల ఏరియా నుంచి వాళ్ల బౌండ్రీ నుంచి వాళ్ల నీళ్లు మనకు ఇస్తున్న కేసీఆర్‌గారికి ధన్యవాదాలు చెబుతున్నారు. వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు వాళ్ల శాసనసభలో... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు వాళ్లకు పోవల్సిన నీళ్లు మనకు ఇస్తున్నారని చెప్పిన విషయం మేము on record వీడియో చూపించాము.

(ఈ దశలో బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

On the one side కేసీఆర్‌గారు.. గ్రావిటీ ద్వారా మనకు రావల్సిన కృష్ణా నది జలాలు ఆంధ్రాకు వాళ్లు తీసుకొనిపోతుంటే నిశబ్దం కూడా కాదు, జగన్మోహన్‌రెడ్డిగారు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. కృష్ణా నదీ జలాలల్లో వారు అన్యాయం చేశారు. ఇది చాలా విచిత్రంగా ఉంది. అది గోదావరి నదీ జలాలంటే కాదు కృష్ణా నదీ జలాలు ..... ఒకసారి జాగ్రత్తగా వినండి. (ఈ దశలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ప్రస్తావించిన వీడియో క్లిపింగ్‌ను మళ్లీ ప్రదర్శించారు) (**"శ్రీ వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి:** తెలంగాణ నుంచి కిందకి వాళ్లు నీళ్లు వదిలితే తప్ప మనకు ఇవ్వాళ రాని పరిస్థితి, ఆ పరిస్థితి ఈ రోజు ఉంది కాబట్టే కేసీఆర్‌గారు ఒక అడుగు ముందుకు వేసి **మెగ్నానిమిటీ** చూపించారు.)" కేసీఆర్‌గారు అడుగు ముందుకు వేసి మెగ్నానిమస్‌గా తెలంగాణ నీళ్లు మనకు ఇస్తుండని ఆ రాష్ట్రముఖ్యమంత్రి ధన్యవాదాలు చెబుతున్నారు.

(ఈ దశలో బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, Through you I wish to clarify to all the Members and to the entire Telangana public and Telangana farmers మేము అప్పీల్ చేస్తున్నాము. మేము తెలంగాణ ప్రాజెక్టులను అప్పజెప్పడానికి సిద్ధంగా లేము. మీరు బయట ఏ రాజకీయం, ఏ దుష్ప్రచారం చేసినా ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితుల్లో లేరు. మీరు నల్గొండలో సభ పెట్టుకోండి, ఎక్కడైనా సభ పెట్టుకోండి. తెలంగాణకు చేసిన అన్యాయం.... కృష్ణానదీ జలాల విషయంలో మీరు మోసం

చేశారు. కృష్ణా నదీ జలాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దొంగలిస్తే మీరు కోఆపరేట్ చేశారు. వారు నల్గొండకు పోయే ముందు తెలంగాణ ప్రజల నుంచి కృష్ణా నదీ జలాల విషయంలో మోసం చేసినందుకు, అన్యాయం చేసినందుకు క్షమాపణ కోరాలని డిమాండ్ చేస్తూ ముగిస్తున్నాను.

MR.SPEAKER:- Now, discussion on the Government Resolution.

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట) :- అధ్యక్షా, ధన్యవాదాలు. మా విన్నపం ఒక్కటే, మీకు రాతపూర్వకంగా లెటర్ కూడా ఇచ్చాము. ప్రభుత్వం సత్యదూరమైన ప్రజెంటేషన్ ఇచ్చింది. మేము కూడా ప్రజెంటేషన్ ఇవ్వడానికి వాస్తవాలు వివరించడానికి సిద్ధంగా ఉన్నాము. మాకు కూడా ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వమని అడిగాము. కానీ మాకు మీరు అవకాశం ఇవ్వకపోవడం దురదృష్టకరం. అధికారపక్షమైనా, ప్రతిపక్షమైనా వాస్తవాలు ప్రజలకు తెలవాలంటే ఇద్దరు కూడా ప్రజెంటేషన్ ఇచ్చినప్పుడు వాస్తవాలు సభకు తెలుస్తాయి. ఈ సభ ద్వారా ప్రజలకు తెలిసే అవకాశం ఉంటుంది. కానీ మీరు ఈ రోజు ఏకపక్షంగా ప్రజెంటేషన్ ఇవ్వడమన్నది చాలా బాధాకరం. అయితే కనీసం.....

మిస్టర్ స్పీకర్ :- ఒక్క నిమిషం హరీష్‌రావుగారూ, మీరిచ్చిన లెటర్‌ను మేము తీసుకున్నాము, పరిశీలించాము. గతంలో శాసనసభలో జరిగిన ఆనవాయితీని మరియు శాసనసభ నిబంధనలను కూలంకషంగా పరిశీలించి తగు నిర్ణయం తీసుకుని మీకు తెలియజేస్తామని చెప్పాము. మీరు మళ్లీ దాన్ని రిపీట్ చేస్తున్నారు.

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, మీకు discretion ఉంది. you are all powerful. Anyhow, మా యొక్క నిరసన తెలియజేస్తూ, మొత్తానికి ఇది ఈ రోజు శాసనసభలో ప్రాజెక్టులు కెఆర్ఎమ్‌బికి అప్పచెప్పమని మేము తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నామని కాంగ్రెస్‌పార్టీ ముందుకు రావడమంటే డెఫనెట్‌గా ఇది తెలంగాణ ప్రజల విజయం, బిఆర్ఎస్ పార్టీ విజయం. మేము రేపు నల్గొండలో సభ పెట్టాము కనుక ఇవాళ ముందురోజే సభలో తీర్మానం పెట్టి వారు చేసిన తప్పులను సవరించుకుంటున్నందుకు ప్రభుత్వానికి .....

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ కేసీఆర్ గారు నల్గొండకు వచ్చేముందు ఈ విషయం నేను చెబుతున్నాను. జగన్మోహన్‌రెడ్డిగారు ఎ.పి. శాసనసభలో స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత .. జగన్మోహన్‌రెడ్డిగారు ఎ.పి.అసెంబ్లీలో మాట్లాడుతూ.. కేసీఆర్‌గారు ఒక అడుగు ముందుకు వేసి రాయలసీమ, ప్రకాశం, కృష్ణా, గుంటూరు జిల్లాలకు .. అని చెప్పిన తర్వాత ఇంకా మేమేమో తప్పు చేశాం అన్నట్లుగా వారు మాట్లాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారే చెప్పారు. మీకు ఒక్కటే చెబుతున్నాను. మా గౌరవ మంత్రివర్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగారు చాలా స్పష్టంగా సభలో కెఆర్ఎంబి గురించి చెప్పారు. నల్గొండ కాదు కదా ..... వారు నల్గొండకు రావాలంటే..... మొన్న 60రోజుల క్రితం ఎన్నికలు జరిగాయి. వారికి బొటాబొటి డిపాజిట్లు దక్కాయి. 11సీట్లలో ప్రజలు 1*** కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక్కొక్క ఎమ్మెల్యే 60,70వేల మెజారిటీతో గెలిచారంటే.. నల్గొండ జిల్లాను గత ప్రభుత్వం మోసం చేసింది. నల్గొండ జిల్లాను మోసం చేశారు కాబట్టే ఆ విధమైన రిజల్ట్ ఇచ్చారు. ఇవాళ కాదు, ఆరోజు మా జిల్లాకు సంబంధించిన మంత్రి పదేండ్లు అధికారంలో ఉన్నారు. ఇవాళ సభలో లేడు. ఇవాళ సభలో లేడంటే మోహం లేక.. జగదీష్‌రెడ్డి అనే గౌరవ శాసనసభ్యుడుకి మోహం లేదు. ఎందుకంటే కేసీఆర్‌గారు, హరీష్‌రావుగారు, జగదీష్‌రెడ్డిగారు కలిసి మా జిల్లాను నాశనం చేశారు. దక్షిణ తెలంగాణను నాశనం చేశారు. మంచి నీళ్ల లేక ట్యాంకర్లతో నేడు మళ్లీ ఫ్లోరైడ్ నీళ్ల తీసుకొచ్చే పరిస్థితి మాది. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినపుడు సాగర్ నుంచి తీసుకొచ్చి కృష్ణా నీళ్లను తాగిన వాళ్లము, ఈరోజు వాళ్ల పుణ్యమా అని వ్యవసాయం మర్చిపోండి, తాగడానికి నీళ్ల లేక ఫ్లోరైడ్ నీళ్లను తాగుతున్నాము. అందుకని క్షమాపణ చెప్పాలి. ఇదే కేసీఆర్‌గారు బయలుదేరే ముందు ముక్కు నేలకు రాసి నల్గొండ జిల్లాలో ఎంటర్ కావాలని మరొక్కసారి చెబుతున్నాను. మీరు జగన్మోహన్‌రెడ్డిగారి స్టేట్‌మెంట్ చూసిన తర్వాత మీ తలకాయ ఎక్కడ పెట్టుకుంటారు? జగన్మోహన్‌రెడ్డిగారి స్టేట్‌మెంట్ వినలేదా? జగన్మోహన్‌రెడ్డిగారి స్టేట్‌మెంట్ విన్నారు కదా!

(ఈ దశలో బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- మినిస్టర్‌గారూ కూర్చోండి.

1*** "Expunged as ordered by the Chair.

12.40 మ.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిః- మా ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు మాట్లాడుతున్నప్పుడు, గౌరవ శాసన సభ్యుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారు ప్రాజెక్టుల గురించి మాట్లాడిండు, ఆయనకేమి సంబంధం అధ్యక్షా? 2014 సంవత్సరంలో ఆయన రాజకీయాలలోనే లేడు. అప్పుడు ఆయన ఒక ఇంజనీరింగ్ కాలేజీలో మేనేజర్, ఆయనకేమి తెలుసు అధ్యక్షా ప్రాజెక్టుల గురించి. ఆయన వచ్చి మధ్యలో మాట్లాడుతడు. అందుకే చెబుతున్నాను, మళ్లీ డిమాండ్ చేస్తున్నాం, క్షమాపణే కాదు, నల్గొండ జిల్లాలో కాలు పెట్టే అర్హత లేదని కేసీఆర్ గారికి మరొక్కసారి హెచ్చరిక చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు :- స్పీకర్ సార్, రాహుల్‌గాంధీ గారిని కూడా అమేథిలో [2]*** మరి. ఎందుకంటే, ఇవ్వాళ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు..... (మైక్ కట్)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- హరీష్‌రావు గారూ, ప్లీజ్... ప్లీజ్... ప్లీజ్...

శ్రీ టి.హరీష్ రావుః- స్పీకర్ గారికి నా రిక్వెస్ట్ ఏమిటంటే, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు మాట్లాడినటువంటి మాటలు ఆయన విత్‌డ్రా చేసుకోవాలి, బేషరతుగా క్షమాపణ చెప్పుకోవాలి, లేదంటే మీరైనా దానిని సభ యొక్క రికార్డుల నుంచి తొలగించాలి. అప్పటిదాకా నేను మాట్లాడను సార్. ఒక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌ను, పదేళ్లు పరిపాలించిన ముఖ్యమంత్రి గారిని పట్టుకొని అటువంటి భాష మాట్లాడటం తగదు. రాహుల్‌గాంధీ గారిని అమేథిలో [3]*** మేము అనలేమా? Let him withdraw the word, then I will speak, లేదా మీరైనా తొలగించండి.

మిస్టర్ స్పీకర్ :- తప్పకుండా రికార్డులను పరిశీలించి తొలగించే ప్రయత్నం చేస్తాను, మీరు కంటిన్యూ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు :- పరిశీలించేది ఏముంది సార్, ఆయన అన్నాడు సార్. [4]*** అనే పదాన్ని మీరు డిలీట్ చేయాల్సిందే.

మిస్టర్ స్పీకర్ :- తప్పకుండా... తప్పకుండా...

SRI. T. HARISH RAO:- I am deleting అని చెప్పండి సార్ మీరు. వారు అలాంటి పదాలు అసెంబ్లీలో మాట్లాడకూడదు.

MR. SPEAKER:- I am deleting.

SRI. T. HARISH RAO:- Thank you.

MR. SPEAKER:- Please continue.

శ్రీ టి. హరీష్ రావు :- ఒక్క రిక్వెస్ట్ అధ్యక్షా, నేను ఒక నిమిషం మాట్లాడితే వారికి ఐదు నిమిషాలు ఛాన్స్ ఇచ్చారు. దయచేసి నేను మాట్లాడిన తరువాత వాళ్లు ఎంతసేపు మాట్లాడినా నేను వినడానికి సిద్ధంగా ఉన్నాను. కైండ్లీ మమ్మల్ని డిస్టర్బ్ చేయొద్దు. ఉత్తమన్న మాట్లాడితే మేము గంటన్నరసేపు విన్నాము. దయచేసి వాళ్లను కూడా ఓపిగ్గా వినమనండీ. ఇవ్వాళ ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు ఎన్ని మాటలు చెప్పినా సారాంశమైతే ఒక్కటే అధ్యక్షా. పదేళ్ల కేసీఆర్ గారి పాలనలో ప్రాజెక్టులను అప్పగించలేదు. మీరు రాగానే అప్పజెప్పడానికి అన్నీ సంతకాలు పెట్టి వచ్చారు. మీరు ఎంత లొల్లి పెట్టినా, ఎంత అరిచినా ఇది దాగని సత్యం. నేను ఆధారాలతో సహా ఇప్పుడు సభ ముందు మీద్వారా ఉంచబోతున్నాను. నరే ఒకటైతే సంతోషం, ఎట్‌లీస్ట్ ఇవ్వాళ మేము గొంతెత్తి నల్గొండలో సభ పెట్టినందుకు ప్రభుత్వం స్పందించి, మేము ప్రాజెక్టులను అప్పజెప్పబోము అని ఒక తీర్మానం మీరు చేస్తున్నందుకు మేము సంతోషం వ్యక్తం చేస్తున్నాం. అయితే తీర్మానం గురించి మాట్లాడే ముందు అందులో ఒకరెండు, మూడు అంశాలకు సంబంధించి మాకు సీరియస్ అబ్జెక్షన్స్ ఉన్నాయి. అదర్‌వైజ్ ప్రాజెక్టులు అప్పజెప్పబోము అనేటువంటి దానిని మాత్రం మేము స్వాగతిస్తున్నాం. ఇవ్వాళ ఆంధ్రజ్యోతి పత్రికలో హెడ్డింగ్ చూశారు కదా, ఎవరిదది? (గౌరవ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారిని చూస్తూ)

మిస్టర్ స్పీకర్ :- హరీష్‌రావు గారూ..

(అంతరాయం)

2*** "Expunged as ordered by the Chair".
3*** "Expunged as ordered by the Chair".
4*** "Expunged as ordered by the Chair".

శ్రీ టి. హరీష్ రావు :- సార్, ఈ రన్నింగ్ కామెంటరీలు కొద్దిగా ఆపమనండి. ఈరోజు 'కృష్ణానది ప్రాజెక్టులపై వాస్తవాలు' అనే పుస్తకాన్ని ప్రభుత్వం సభ ముందు పెట్టింది. దీన్ని వాస్తవాలు అనేదానికంటే అవాస్తవాలు అని పేరు పెడితే కరెక్ట్‌గా ఉండేదేమో. ఎందుకంటే అధ్యక్షా, ఆ వాస్తవాలు ఏందో నేను ఇప్పుడు వివరిస్తాను. వాస్తవాలు ఏందో నేను మీ ద్వారా ప్రభుత్వం ముందు, ఈ సభ ముందు, ఈ రాష్ట్ర ప్రజల ముందు పెడతాను. పేజి నెం.1లో ఈ పుస్తకంలో కేంద్ర జల శక్తి అధ్యక్షతన 06.10.2020న రెండవ అపెక్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రాజెక్టులు అప్పజెప్పే విషయాన్ని ఆనాటి మా ప్రభుత్వం ఒప్పుకున్నది అని చెప్పి ఇందులో చెప్పారు. నేను I will read out the Second Apex Committee Minutes of the Meeting. రెండవ అపెక్స్ మీటింగులో కేసీఆర్ గారు హాజరై ఈ ప్రాజెక్టులను అప్పజెప్పడానికి ఒప్పుకున్నారని ఈ పుస్తకంలో వాస్తవాల క్రింద రాశారు. But కేసీఆర్ గారు ఏమన్నారు, ఇది minutes of meeting ఇది నాది కాదు ఢిల్లీ నుంచి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మినిట్స్ అధ్యక్షా. ఇందులో చాలా స్పష్టంగా కేసీఆర్ గారు ఏమి చెప్పారంటే,

Page No.5, Paragraph No.5.3:

"Until and unless water sharing is finalized by the Tribunal under Section 3 of ISRWD Act of 1956, the question of notification of jurisdiction of Board should not arise."

He also stated that the "Tribunal matter is pending in Supreme Court and is sub judice. Hence, on this account also, the jurisdiction matter cannot be deliberated."

రెండవ అపెక్స్ కమిటీ మీటింగులో ఈ బోర్డు అనే అంశాన్ని తీసుకునే అవకాశం లేదు, మ్యాటర్ sub judice అని చెప్పి కేసీఆర్ గారు స్పష్టంగా చెప్పారు. ఇది అవాస్తవం నంబర్ వన్. (మైక్ కట్)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి :- స్పీకర్ సార్, నేను ఒకటే విషయం చెబుతాను. The exact words in the Minutes of the Meeting are: "Hon'ble CM of Telangana stated that the working arrangement between both States is still continuing and until and unless water sharing is finalized by Tribunal under Section 3..." అంటే, వాళ్లకు 500 టిఎంసిలు ఇవ్వండీ, మాకు 299 టిఎంసిలు సరిపోతాయి అని ఈ సెకండ్ అపెక్స్ కౌన్సిల్‌లో అన్నట్లుగా Minutes of the Meeting లో రికార్డు అయింది, ఇక మీరు ఏమిచెప్పినా వేస్ట్.

శ్రీ టి. హరీష్ రావు :- సార్, నా రిక్వెస్ట్ ఏందంటే, నేను ఒక పది అంశాలు చెప్పాలి. లాస్ట్‌కు ఆయనను రాసుకోమనండి, ఎంత సేపు చెబుతారో చెప్పమనండి రాత్రి 12.00 అయినా మేము చర్చకు సిద్ధము. I have come prepared. మీలాగా లాస్ట్ టైమ్ మేము ప్రిపేర్ అయి లేము. వాపస్ పోయే పరిస్థితిలో మేము లేము. ప్రిపేర్ అయ్యే వచ్చినాం. ప్రతీ దానికి మేము సమాధానం చెబుతాం. దయచేసి మీరు రాసుకోండి. నేను మాట్లాడిన తర్వాత రిప్లై ఇయ్యండి, ఇంకా కావాలంటే మళ్లీ నేను ఆన్సర్ చేస్తాను.

(గౌరవ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారి నుండి అంతరాయం)

Yes, I will answer everything Venkanna, ఓపిక పట్టు కొద్దిగా, బి.పి. లేచినట్లుంది బయటికి పోయి ఒక గోళి వేసుకొని రాపో. అబద్ధం నెం.1. ఇక్కడ వాళ్లేమన్నారు, అపెక్స్ కమిటీ..

(అధికార పార్టీ సభ్యులు తమ స్థానం నుంచి లేచి నిలబడి 'అబద్ధం' అనే పదానికి అభ్యంతరం తెలిపారు)

మరి మీరు 5*** అనే భాషను మాట్లాడినప్పుడు చెప్పాలి కదా. రెండవ అపెక్స్ కమిటీ మీటింగులో కెఆర్ఎంబికి బోర్డులు అప్పజెప్పడానికి ఒప్పుకున్నారు అని అన్నారు. ఇక్కడ కేసీఆర్ గారు అప్పజెప్పడానికి అవకాశమే లేదు, మ్యాటర్ సబ్ జుడీస్ అని చాలా స్పష్టంగా చెప్పింది అపెక్స్ కమిటీ మీటింగ్ మినిట్స్ చదివి వినిపించాను, అది అవాస్తవం నంబర్ - 1. అవాస్తవం నెంబర్ - 2. ఇందులో ఏం రాశారంటే

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఇది మీ బుక్కే సార్ నేనేమి తెచ్చుకోలేదు. ఇక్కడ మీరు అసెంబ్లీ టేబుల్ మీద పెట్టారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ నోటిఫికేషన్‌ను గత ప్రభుత్వం సవాల్ చేయలేదు. ఫలితంగా

5*** "Expunged as ordered by the Chair".

ఈ కెఆర్ఎంబి నోటిఫికేషన్ అమలులోకి వచ్చింది. ఈ నోటిఫికేషన్‌కు అనుగుణంగా కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులను అప్పగించేందుకు అప్పటి ప్రభుత్వం మొగ్గు చూపి చర్యలు తీసుకున్నది అని ఇక్కడ రాశారు. దీనికి సాక్ష్యమేదో నేను కొత్తగా తెచ్చే అవసరం లేదు, మీ ప్రభుత్వంలో మీ కార్యదర్శి రాహుల్ బొజ్జ గారు రాసిన లెటర్‌లోనే దానికి సాక్ష్యముంది, ఆధారముంది, చూపిస్తాను, ఒకసారి వినండి, చదువుకోండి. ఏమన్నారు, గత ప్రభుత్వం జారీ చేసిన ఈ నోటిఫికేషన్‌కు అబ్జెక్షన్ చెప్పలేదు అన్నారు. దీనికి రెండు ఆధారాలిస్తాను. వీళ్ల ఇరిగేషన్ కార్యదర్శి రాహుల్ బొజ్జ గారు...

(గౌరవ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారి నుండి అంతరాయం)

ఆ వ్యంగ్యం తప్ప నీకేమొస్తదే, ఇంకేమున్నా షష్టదా నీకు? అది తప్ప ఏదీ రాదు నీకు. అధ్యక్షా, ఈ మీటింగ్‌కి సంబంధించి కెఆర్ఎంబి ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్‌ను గత ప్రభుత్వం ఎక్కడా కూడా అడ్డుకోలేదు అని చెప్పారు. దానికి సంబంధించి చాలా స్పష్టంగా రెండు, మూడు చోట్ల కూడా చెప్పడం జరిగింది. అది నేను వినిపిస్తాను.

12.50 మ. కెఆర్ఎంబి 17వ మీటింగ్‌లో చాలా స్పష్టంగా ఇరిగేషన్ శాఖ కార్యదర్శి చెప్పారు అది మీకు చదివి వినిపిస్తాను.

Page No.10, KRMB 17th Board Meeting Minutes. "To this, Special Chief Secretary, I & CAD, Government of Telangana stated that they did not agree for transfer of the components of Srisailam and Nagarjuna Sagar and stressed that the matter may be referred to Apex Council to discuss common assets and review the Gazette Notification No.2842E, dated 15.07.2021."

అంటే కేఆర్ఎంబి ఇచ్చినటువంటి గెజిట్‌ను రివ్యూ చేయాలి దాని మీద నిర్ణయం తీసుకొనే అధికారం లేదు అపెక్స్ కమిటీకి రిఫర్ చేయండని ఆరోజు చాలా స్పష్టంగా మన ఈ రాష్ట్రానికి చెందిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ గారు కెఆర్ఎంబి మీటింగ్‌లో చెప్పారు. ఇది అవాస్తవం నెంబర్ 2.

ఇకపోతే ఇన్‌స్ట్రక్ట్ రాహుల్‌బొజ్జ గారు కూడా లెటరులో చాలా స్పష్టంగా చెప్పారు. మూడవ విషయానికి వస్తే రాహుల్ బొజ్జ గారి లెటరు కూడ చదివి వినిపిస్తాను 27-01-2024 వతారీఖు నాడు రాశారు. రాహుల్‌బొజ్జగారు ఈ లెటరులో ఏమి రాశారు అంటే పేజీ నెంబర్ 3లో, at paragraph-d: "Further, Telangana sought modifications to Gazette Notifications S.O.No.2842 and S.O.No.2843, dated 15.07.2021." అంటే అప్పటి ప్రభుత్వం 15-07-2021వ తేది నాడు గెజిట్ నోటిఫికేషన్‌లో మాడిఫికేషన్లు చేయమని. ఈ ఉత్తరం మీ ప్రభుత్వం రాసిందనే విషయాన్ని తిరిగి రాహుల్ బొజ్జ గారు తన లెటరులో రాశారు ఇది రెండవ ఆధారం. ఇక మూడవ అవాస్తవం, పేజీ నెంబరు 3 పేరా గ్రాఫ్-2 ఇందులో ఏమి రాశారు 6-5-2022, మే ఆరవ తేదిన జరిగిన 16వ కెఆర్ఎంబి సమావేశంలో తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్ గారు, ఈఎన్‌సి మురళీధర్ గారు, నీటి నిర్వహణ నియమావళిని ఖరారు చేసి ప్రాజెక్టులను అప్ప జెప్పి ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారనేటటువంటి విషయాన్ని పేరా గ్రాఫ్ 2లో రాశారు. తెలంగాణ ప్రభుత్వం అప్పచెబుతామని ఒప్పుకున్నదని ఇందులో రాశారు. అప్పచెప్పేందుకు అవసరమైన ఉత్తర్వులను తెలంగాణ ప్రభుత్వం జారీ చేస్తుందని స్పెషల్ సీఎస్ బోర్డుకు హామీ ఇచ్చారని మీరు ఇందులో రాశారు. దీనికి మీ రాహుల్ బొజ్జ గారే మంచిగా సమాధానం చెప్పారు. అది కూడ మీరు అధికారంలోకి వచ్చిన తరువాత మీరే పెట్టుకున్న సెక్రటరీ. పేజి నెంబర్ 3, paragraph-c లో చాలా స్పష్టంగా రాశారు. "Similar views as stated in para (a) and (b) above are expressed in the 16th KRMB Meeting by Telangana that handing over of the Projects can be considered only after finalization of Operation Protocol." ఎవరు చెప్పారు, మీ సెక్రటరీ రాహుల్‌బొజ్జ గారు 16వ కేఆర్ఎంబి మీటింగ్‌లో ఆపరేషన్ ప్రోటోకాల్ కాకుండా ఒప్పుకోము అని అప్పటి ప్రభుత్వం చెప్పిందని మీ సెక్రటరీ గారు కొత్తగా రాసిన ఉత్తరంలో రాశారు, కానీ మీరేం రాశారు 16వ కేఆర్ఎంబిలో అప్పజెప్పుతమని ఒప్పుకున్నరు అని రాశారు. ఇదంతా తప్పుల తడక. ఇది అవాస్తవం నెంబరు 3. తరువాత ఇందులోనే రాహుల్‌బొజ్జ గారు ఏమన్నారంటే: "Further, in the 17th KRMB Meeting, Telangana stated that it does not agree to transfer the components and stresses that the may be referred to Apex Council." ఎట్టి పరిస్థితులలో

ఒప్పుకోమని స్ట్రెస్ చేసింది. అపెక్స్ కౌన్సిల్‌కు రెఫర్ చేయాలని 17వ కెఆర్ఎమ్‌బి మీటింగ్‌లో కూడ అప్పటి ప్రభుత్వం చెప్పిందని రాహుల్ బొజ్జ గారు, మీ సెక్రటరీ గారు, కేంద్రప్రభుత్వానికి రాసిన లెటరు. ఇది అవాస్తవం నెంబరు 3.

ఇక పోతే అవాస్తవం నెంబరు 4, ఇందులో అన్ని అవాస్తవాలే. ఈ పుస్తకానికి అవాస్తవాలు అని పేరు పెట్టాలి. పేజీ నెంబరు 4, last paragraphలో, తెలంగాణలో కేసిఆర్ గారి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి కృష్ణానదీ జలాలలో కృష్ణా నదీ ప్రాజెక్టులను తొమ్మిదిన్నరేండ్లలో ఏనాడు పట్టించుకోలేదు. ఉమ్మడి ప్రాజెక్టులను అప్పచెప్పేందుకు రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఉన్న నిబంధనలను, తెలంగాణ నీటి వాటాల విషయంలో ఒక్క రోజు కూడ వ్యతిరేకించలేదు అని రాశారు. ఇందులో రెండు విషయాలు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి మా బీఆర్ఎస్ ప్రభుత్వం నీటి వాటాలను ఎన్నడూ వ్యతిరేకించలేదన్నారు కదా, సెకండ్ అపెక్స్ కౌన్సిల్‌లో స్పష్టంగా కేసిఆర్ గారు నీటి వాటాలను వ్యతిరేకిస్తున్నట్లుగా మినిట్స్ ఉన్నవి. అంతేకాకుండా ఈ నీటి వాటాల పంపకము మీద మా ప్రభుత్వం 27 ఉత్తరాలు రాసింది. కావాలంటే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారికి బుక్కు పంపిస్తాను. ఫిఫ్టి రేషియో ఇవ్వాలని కేంద్రప్రభుత్వానికి.....

(అంతరాయం)

SRI N. UTTAM KUMAR REDDY:- Speaker Sir, this kind of blatant lying is not good. శాసన సభను గ్రామ పంచాయితి స్థాయికి తీసుకుపోవద్దని కోరుతున్నాను. మీ బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లపాటు ఆన్ రికార్డు మాకు 299టిఎంసిల నీళ్లు సరిపోతవి, ఆంధ్రులకు 500 టిఎంసిల పైచిలుకు నీళ్లు ఇవ్వండని పదేండ్లపాటు ఇదేవిధంగా చెప్పి, చెప్పి మీరేదో పోయిన సంవత్సరం ఫిఫ్టి ఫిఫ్టీ అనే రేషియో అని చెప్పారు. గౌరవస్పీకరు గారూ, దయచేసి గౌరవ బీఆర్ఎస్ సభ్యులను కోరేదేమంటే సభను తప్పుదోవ పట్టించవద్దని తెలియజేస్తున్నాను. ఇప్పుడేదో పొలిటికల్ యాంగిల్‌లో తీసుకొని ఫిఫ్టి ఫిఫ్టి అని అంటున్నారు మీరు అసలు ఫిఫ్టి ఎందుకు అడుగుతున్నరు. Why didn't you ask 68:32? What is the basis of 50:50? Speaker Sir, అవాస్తవం అనే విషయం కూడా, they are not quoting it correctly. It is not correct.

శ్రీ.టి హరీష్ రావు :- అధ్యక్షా, మేము చాలా చెప్పాల్సినవి ఉన్నవి. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగారు ఇప్పుడే నిలబడి ఒక అబద్దం ఆడారు. మేము ఫిఫ్టీ ఫిఫ్టీ అనేది గత సంవత్సరమే అడిగాము, ముందు అడగలేదు అన్నారు. I will read out. ఎన్ని అవాస్తవాలు మాట్లాడుతారు మీరు, మా బీఆర్ఎస్ ప్రభుత్వం మీద బురద చల్లుదామని డిసైడ్ అయి వచ్చారు. కానీ మేము బురద చల్లించుకోవడానికి మీలాగ మేము ప్రిపేరు అయి రాలేదని, బయటకు వెళ్లడానికి సిద్దంగా లేము. ప్రతీది ఆన్సర్ చేస్తాము. మీరు అడిగిన ప్రతిదానికి సమాధానం ఇస్తాము.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

భట్టిగారు, ముఖ్యమంత్రిగారు మాట్లాడతారా, కూర్చోవాల్నా. ఎందుకలా రన్నింగ్ కామెంటరీస్. You are the Chief Minister, you are a Leader of the House. Why are you speaking like that. ..

(Interruption)

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:- హరీష్ రావు గారు కోరుతున్నారు. తెలంగాణ సమాజానికి నీళ్లు అనేవి ప్రాణప్రదాయిని. ముఖ్యంగా దక్షిణ తెలంగాణ మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ, ఖమ్మం జిల్లా వరకు కృష్ణా నది జలాల మీదనే ఆధారపడి జీవితాలు కొనసాగిస్తున్నాము. మహబూబ్ నగర్ జిల్లా నుండి పది లక్షల మందికి పైగా వలసలు పోయి తట్ట పని, పార పని, మట్టి పని, బొగ్గు బాయి, ముంబాయి లాంటి ప్రదేశాలకు వలసలు పోవడానికి కారణం .. 2009 సంవత్సరంలో ఒక వ్యక్తి కరీంనగర్ జిల్లా ప్రజలు తరిమితే అక్కడి నుంచి పారిపోయి పాలమూరు జిల్లాకు వలస వస్తే, అయ్యో పాపం వలస వచ్చిండని ఆదరించి ఎంపీగా గెలిపిస్తే పాయ్యి అదే పక్క అటు పాయ్యిండు. ఇవ్వాళ అటు పక్కకు వెళ్లాడు. ఇవ్వాళ అలాంటి జిల్లాకు సంబంధించి కృష్ణా నది జలాలపై చర్చ జరుగుతున్నప్పుడు ఆ మహానుభావుడు ఇక్కడికి రాకుండ ఫాంహౌస్‌లో దాసుకొని తెలంగాణ సమాజాన్ని

అవమానిస్తున్నాడు. ఇంతకన్నా కీలకమైన అంశం ఈ తెలంగాణ సమాజంలో ఇంకా ఏదైనా ఉందా అధ్యక్షా? మీరు చెప్పండి. మీరు కూడా వికారాబాద్ జిల్లా, కరువు ప్రాంతం నుంచి వచ్చారు కదా. ఇంత కీలకమైన చర్చ జరుగుతున్నప్పుడు తెలంగాణ సమాజానికి చెప్పాల్సిన, వినిపించాల్సిన అవసరం వచ్చినప్పుడు, ఈ సభ మొత్తం, మా సాగునీటి పారుదల శాఖ మంత్రి గారు ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పేది లేదు, కృష్ణా నది జలాలలో పరివాహక ప్రాంతం ప్రకారం 68 శాతం వాటా నీటిని తెలంగాణకు ఇవ్వాలని ఒక ప్రత్యేక Resolution Move చేసినప్పుడు, హుందాగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వచ్చి ఇక్కడ కూర్చొని, ఈ తీర్మానానికి మద్ధతు పలికి, తెలంగాణ సమాజం అంతా తెలంగాణ హక్కుల మీద తెలంగాణ నీళ్లమీద ఒకే మాట మీద నిలబడ్డామని ఆంధ్రప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వం వరకు ఒక సందేశాన్ని పంపాల్సిన సందర్భంలో సభకు రాకుండా ఫాంహౌస్‌లో దాచుకొని ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, వారిని పంపించారు. వారు వచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు.

ఏదేమైనా మొన్న నేను చూసినప్పుడు ఆ కుర్చీ ఖాళీగా ఉండె. ఈ రోజు ఆ కుర్చీలో పెద్దలు పద్మారావు గారు కూర్చున్నారు. వారికి ఆ బాధ్యత ఇస్తే వారన్నా సక్రమంగా ఆ బాధ్యతను నెరవేరుస్తారు. దయచేసి ప్రతిపక్ష నాయకుడిగా... పద్మారావుగారు నిజమైన తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ కోసం కొట్లాడేటోడు. వారిలాంటి వారిని ప్రతిపక్ష నాయకుడిగా నియమిస్తే తెలంగాణ సమాజానికి మేలు జరుగుతుంది. నేను ఒక్కటే చెప్పదలచుకున్నాను. ఈ రోజు శ్రీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు సభలో ప్రవేశ పెట్టిన తీర్మానం .. కేంద్రానికి ఈ ప్రాజెక్టులను అప్పజెప్పేది లేదు అనేది మొదటి అంశం. దానితోపాటు పరివాహక ప్రాంతం ప్రకారం 68 శాతం నీళ్లు, అంటే 551టిఎమ్‌సిల నీళ్లు తెలంగాణకు రావాలని వారు ప్రవేశ పెట్టిన తీర్మానానికివాళ్లు అనుకూలమా? వ్యతిరేకమా? మొదట ఆ విషయంలో స్పష్టత ఇచ్చిన తరువాత మిగతా ఏ విషయాలైనా మాట్లాడమని చెప్పండి. అంతేకాని ఇవ్వాళ వారి మాటలు, చర్యల వల్ల శత్రువులకు బలం చేకూరుతుంది. దొంగలకు నద్దిమూట మోసే విధానం మంచిది కాదు. ఇప్పటికైనా దొంగ బుద్ధి మార్చుకొని, తెలంగాణ బుద్ధి తెచ్చుకోవాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

1.00 మ.

శ్రీ టి.హరీష్ రావు:- సభాపతి గారూ, రేవంత్ రెడ్డి గారు కూడా తెలంగాణ ఉద్యమం గురించి, తెలంగాణ గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటది, ఈయన మాట్లాడేది.....

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

కేసిఆర్ గారిని కరీంనగర్ నుంచి తరిమితే మహబూబ్‌నగర్ వచ్చారు అని అన్నారు, కేసిఆర్ జీవితంలో ఓటమి ఎరుగని నాయకుడు. సిద్దిపేట, కరీంనగర్, మహబూబ్‌నగర్, గజ్వేల్ ఎక్కడైనా ఆయనకు ఓటమి లేదు. నిన్ను కొడంగల్‌లో తరిమితే మల్కాజిగిరి వచ్చావా? నువ్వెందుకు వచ్చావు మల్కాజిగిరికి అని అడుగుతున్నాను. ఒకవేలు మమ్మల్ని చూపిస్తే రెండు వేళ్లు మిమ్మల్ని చూపిస్తాయి. సబ్జెక్టు డైవర్ట్ అవుతుంది కానీ otherwise అంతకంటే ధీటుగా, ఘాటుగా నేను సమాధానం చెప్పగలుగుతాను. But, I do not want to deviate. I want to maintain restraint. ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు మాట్లాడుతూ గత ఏడాది 50:50 రేషియో గురించి మాట్లాడడం ప్రారంభించారని అన్నారు, అది అవాస్తవం, మీరు రాసిన దాంట్లో పెట్టారు. రేవంత్‌రెడ్డి గారు అప్పుడు మీరు లేరు బయటకు వెళ్లారు. తేది.07-07-2018 రోజు తెలంగాణ చీఫ్ సెక్రటరీ ఎస్.కె.జోషిగారు అప్పటి కేంద్ర ప్రభుత్వానికి స్పష్టంగా ఒక లేఖ రాయడం జరిగింది.

As Krishna Water Disputes Tribunal (KWDT) did not specify the shares of Telangana and Andhra Pradesh in the Order and Krishna Water Disputes Tribunal-II (KWDT-II) is dealing with the same, the share of Telangana and Andhra Pradesh out of inflows received to Srisailam and NSP may be shared in the ratio of 50:50 pending the final settlement by the Tribunal. Further, 50% inflows received at Srisailam shall be allowed to flow down till requirements of NSP are met.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- మాజీ నీటిపారుదల శాఖ మంత్రిగారు ఏమంటున్నారంటే తెలంగాణ ఏర్పడ్డ తరువాత మేము కొన్నేళ్లపాటు తక్కువ వాటా అడిగామని వారే ఒప్పుకుంటున్నారు. 50:50 ఏ రేషియో మీద అండీ? గత అయిదారేండ్లు 299, 512 టిఎమ్‌సి వాటా ఒప్పుకొని 50:50 ఎందుకు అడుగుతున్నారు, 68శాతం ఎందుకు

అడగడం లేదు. తెలంగాణకు ద్రోహం చేసింది, తెలంగాణను మోసం చేసింది ఈ బిఆర్ఎస్ ప్రభుత్వమే.

శ్రీ టి.హరీష్ రావు:- ఇప్పుడు ఏమైందంటే ఉన్న వాస్తవాలు చెబితే అధికార పార్టీ సభ్యులకు మింగుడు పడడం లేదు. నాలుగు అవాస్తవాలు స్పష్టంగా ఇప్పుడు మీరు సభలో పెట్టిన పుస్తకంలోనే చూపించాను. I have shown you records and proofs. కృష్ణా నదిని కేంద్రానికి అప్పజెప్పలేదు అంటున్నారు కదా ఆ వాస్తవాలను కూడా మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తాను. మేము కేంద్రానికి అప్పజెప్పనే లేదు అని అన్నారు, కేంద్రానికి అప్పజెప్పారు గనుకనే అర్జెంటుగా నల్లగొండ మీటింగు ఉందని ఇవ్వాళ సభలో తీర్మానం పెట్టారు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అన్నా బండ్లు ఓడలు అవుతాయి, ఓడలు బండ్లు అవుతాయి. గతంలో నల్లగొండలో 12 సీట్లకు గాను కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. 17 జనవరి, 2024 కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తరువాత ఢిల్లీలో మినిస్ట్రీ ఆఫ్ ఇరిగేషన్, వాటర్ సెక్రటరీ దగ్గర సమావేశం జరిగింది. ఆ సమావేశం మినిట్స్ మీకు చదివి వినిపిస్తాను. ఆ సమావేశంలో అధికార పార్టీ నేతలు ఎంత స్పష్టంగా ఒప్పుకున్నారో మీరే చూడండి.

SRI N. UTTAM KUMAR REDDY:- Speaker Sir, I think we should move a Privilege Motion against him. Because, I have mentioned that the minutes of the meeting was not signed by the Secretary of Telangana. మళ్లీ అవే అబద్దాలు చెప్పి పదే పదే బిఆర్ఎస్ పార్టీ సభ్యులు అబద్దాల మీద ముందుకు వెళుతున్నారు. ఆ మినిట్స్‌పై మేము సంతకం చేయలేదు, కేంద్ర ప్రభుత్వం ఏమిచ్చిందో, మీరు అవి ఎక్కడ నుంచి తీసుకువచ్చారో అది మీ ఇష్టం. Secretary of Telangana has not accepted it and wrote a correction letter for that. అది కూడా చెప్పండి మీరు.

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, బాధ్యతాయుతమైన మంత్రి అయ్యుండి నా చేతిలో ఉన్న పేపరును ఎక్కడ నుంచో వచ్చింది అంటే ఎట్లా? ఇది కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పబ్లిక్ డాక్యుమెంట్, గెజిట్.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

కొద్దిగా ఓపిక పట్టండి, I will read it out. దీని తరువాత ఒక సమావేశం జరిగింది, దాని తరువాత వీడియో ఉంది, అన్నీ చెబుతాను. అధికార పార్టీ నేతలు మేము కేంద్రానికి ప్రాజెక్టులను అప్పజెప్పలేదని అంటున్నారు. 17.01.2024 తేదీనాడు ఈ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తరువాత సమావేశం జరిగింది. ఇందులో స్పష్టంగా ఏం చెబుతున్నారంటే ..

After detailed discussions and deliberations, the following have been mutually agreed by the States of Andhra Pradesh and Telangana:

1. Both the states and the Krishna River Management Board (KRMB) will discuss and finalize the protocols for handing over the Nagarjuna Sagar Dam and Srisailam Dam and all 15 prioritized component/outlets to Krishna River Management Board (KRMB) and come out with a concrete action plan in this regard within seven days.

ఏడు రోజుల్లోగా ప్రాజెక్టులను ఎట్లా అప్పజెపుతామనే కాంక్రీట్ ప్లాన్‌తో మీ ముందుకు వస్తాము,

2. Both the states will hand over 15 prioritized components/outlets of Nagarjuna Sagar project and Srisailam project to Krishna River Management Board (KRMB) within one month time period

నెల రోజుల్లోగా ఈ ప్రాజెక్టును కెఆర్ఎంబికి అప్పజెప్తాము.

3. CRPF will keep a strict vigil on the dam site and will allow the engineers, officials from Government of Andhra Pradesh or Government of Telangana to enter the premises of Nagarjuna Sagar Dam only after the permission of Krishna River Management Board (KRMB).

తెలంగాణ ఇంజనీర్లు ఎవరైనా డ్యాం మీదకు వెళ్లాలంటే కెఆర్ఎంబి అనుమతిస్తే తప్ప డ్యాంపైకి వెళ్లనీయము, ఇది మినిట్స్ ఆఫ్ ది మీటింగ్.

4. Both the states will immediately release the funds to Krishna River Management Board (KRMB) for the financial year and the dues.

అంటే రాష్ట్రాలు కెఆర్ఎంబి నడవడానికి వెంటనే డబ్బులు విడుదల చేస్తాము, ఇవి మినిట్స్ ఆఫ్ ది మీటింగ్.

దీని తరువాత ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆ మినిట్స్ ఆఫ్ ది మీటింగ్ పేపరుపై మేము సంతకం పెట్టలేదు, ఇది మాకు సంబంధం లేదని అన్నారు, ఇది 17వ తేదీ, జనవరి 2024 నాడు జరిగింది. 18వ తేదీన ఉదయాన్నే నేను పేపర్ చూస్తుంటే వెలుగు దిన పత్రికలో తెలంగాణకు అన్యాయం, ఆంధ్రప్రదేశ్‌కు లాభం, అయ్యో కరెంటు ఉత్పత్తి ఎట్లా అని ఆంధ్రజ్యోతిలో హెడ్డింగ్, జగన్ హర్షం అని సాక్షి పేపర్లో పెట్టి.. ఈ విధంగా ఒక్కొక్క పేపర్‌లో బ్యానర్ ఐటమ్‌గా వచ్చింది. బాధ్యతాయుమైన ప్రభుత్వం 18వ తారీఖునాడు అన్ని పత్రికల్లో ప్రాజెక్టులను అప్పజెప్పినట్లు వార్తలు వస్తే అధికార పార్టీ నేతలు ఖండించాలా వద్దా... ఎవ్వరూ నోరు మెదపలేదు, నేనెందుకు తొందరపడి ప్రెస్‌మీట్ పెట్టాలి, వాళ్లే ఖండిస్తారని అనుకున్నాను కానీ 18వ తారీఖునాడు ఎవ్వరూ నోరు మెదపనందున నేను 19వ తారీఖునాడు ప్రెస్‌మీట్ పెట్టి ఏం చేస్తున్నారు? నిద్రపోతున్నారా? ఒక వైపు ప్రాజెక్టులను అప్పజెప్పినట్లు అన్ని పత్రికల్లో పతాక శీర్షికలో వార్తలు వచ్చాయి, మినిట్స్ ఆఫ్ ది మీటింగ్‌కూడా అదే రోజు వచ్చాయి. కేంద్రానికి ప్రాజెక్టులను అప్పజెప్పినట్లు మినిట్స్ ఆఫ్ ది మీటింగ్ వచ్చాయి, మీరు ఏం చేస్తున్నారని నేను ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వాన్ని గట్టిగా నిద్రలేపే ప్రయత్నం చేశాను. అలా చేస్తే అధికార పార్టీ నేతలు ఎప్పుడు లెటర్ రాసారని ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు అన్నారు. మేము లెటర్ రాసాము, మీరు చెప్పింది తప్పు అని అన్నారు. మేము లొల్లి పెట్టి నల్లగొండలో మీటింగ్ పెడుతున్నామని కెసిఆర్ గారు మీటింగ్ పెట్టాక 2024 సంవత్సరం 27 జనవరి నాడు లెటర్ రాసారు, అంటే 10 రోజుల తరువాత లెటర్ రాసారు. సమావేశం అయ్యాక 10 రోజుల వరకు మీరు నిద్రపోతున్నారా? ఒకవేళ అది తప్పు అయితే మరుసటి రోజు ఉదయాన్నే ప్రెస్ మీట్ పెట్టి ఖండించాల్సి ఉండేది, అదే రోజు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాల్సి ఉండే. మినిట్స్ ఆఫ్ ది మీటింగ్ 19వ తారీఖునాడు బయటకు వచ్చాయి, వెంటనే స్పందించి 20వ తారీఖు నాడో, 21వ తారీఖు నాడో కేంద్రానికి లెటర్ రాసి ఉండవచ్చు కదా.. 27వ తేదీ వరకు మీరు కేంద్రానికి లెటర్ రాయలేదంటే అది మీ నిర్లక్ష్యం, మీరు ప్రాజెక్టులను అప్పజెప్పడానికి ఒప్పుకున్నారు. రాష్ట్రంలో ఏదో అన్యాయం జరుగుతోంది, ప్రజల నుంచి నిరసన వచ్చేలా ఉందని అప్పుడు 27వ తారీఖునాడు ఉత్తరం రాశారు, సంతోషం. కేంద్రానికి లెటర్ రాసారు కనీసం లైన్‌లోకి వచ్చారని అనుకున్నాను, ఆ తరువాత ఏమైంది తేది.01-02-2024 నాడు కెఆర్ఎంబికి సంబంధించి మరో సమావేశం జరిగింది. I will read out the report of Krishna River Management Board (KRMB)'s second meeting held on 01.02.2024.

The following is the report of Krishna River Management Board (KRMB) meeting held on 01.02.2024:

1. The Engineer-in-chief (General), Government of Telangana stated that they have to take concurrence of the government, as the permission for handing over outlets on Telangana State Power Houses, need to be obtained from TSGENCO.

2. When all the outlets are handed over to Krishna River Management Board (KRMB), these will be under the control of Krishna River Management Board (KRMB) and will be manned by the staff from both the states in equal proportion. The staff will report to Krishna River Management Board (KRMB) though their salary and other benefits will be paid by respective governments.

3. Both the state governments will work out actual realistic requirements of man-power for all the 15 outlets and submit the details of the same to Krishna River Management Board (KRMB) within a week.

1.10 మ. ఇది నేను చెప్పడమే కాదు, నేను గౌరవ సభ్యుల దృష్టికి కూడా తేదల్చుకున్నది ఏమిటంటే ప్రాజెక్టు అప్పగింత విషయం బయటకు వచ్చిన తరువాత రెండు రాష్ట్రాల ఇఎన్‌సిలు స్పష్టంగా బయట మాట్లాడింది వీడియోలో చూపిస్తున్నాను.

(ఈ దశలో సంబంధిత వీడియో క్లిప్పింగును సభలో చూపించారు)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి: - అధ్యక్షా, హరీష్‌రావు గారు చాలా చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. నేనొక ఇరిగేషన్ శాఖ మంత్రిగా గౌరవ ముఖ్యమంత్రి గారితో కూర్చుని మేం సంబంధిత ప్రాజెక్టును అప్పజెప్పలేదని చెబుతుంటే ఇఎన్‌సిలు ఇలా చెప్పారు, అటెండరు ఇలా చెప్పారని వారు చెబితే ఎలాగండీ? This is utter non-sense. వారు కామన్‌సెన్స్

లేకుండా మాట్లాడుతున్నారు. As an Irrigation Minister, I am saying that we are not handing over the project. అటెండరు ఏమన్నాడు, ఇంకొకరేమన్నారు, లేదంటే ఎక్కడెక్కడి పేపర్లనో సభకు తీసుకురావడం, ఎక్కడెక్కడి వీడియోలనో సభలో చూపించడం మంచి పద్ధతి కాదు. On record the Hon'ble Chief Minister and I are saying that we are not handing over the said project. You can put a resolution in the House. ఇలాంటి చిల్లర రాజకీయాలు మానేయాలని హరీష్‌రావు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావుః- అధ్యక్షా, మంత్రిగారు చిల్లర రాజకీయాలు అని అంటున్నారు, ఇలాంటి భాష సభలో మాట్లాడవచ్చా అని అడుగుతున్నాను. మా ఉత్తమన్న ఫ్రస్ట్రేషన్‌ను నేను అర్థం చేసుకుంటాను. ఉత్తమన్న పుట్టు కాంగ్రెస్‌వాది, ఆరేడుసార్లు ప్రజాప్రతినిధిగా గెలిచారు. అందువల్ల అయ్యో నేను ముఖ్యమంత్రిని కాలేకపోయాననే రంది వారికి బాగున్నది.

**శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఃఃః

శ్రీ టి. హరీష్ రావుః- అధ్యక్షా, మొత్తానికి వారి తప్పిదాన్ని ఒక అధికారి మీదకు నెట్టేసి తమను తాము కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. It is very simple. నేను చూపించిన వీడియో ఇఎన్‌సి గారు ఫిబ్రవరి ఒకటవ తారీఖునాడు మాట్లాడారు. వారు మాట్లాడింది అన్ని టి.విలలో, పత్రికలలో వచ్చింది. నిజంగా ఒకవేళ వారు మాట్లాడింది తప్పు అని ఈ ప్రభుత్వం భావిస్తే ఫిబ్రవరి 2వ తారీఖునాడు ఇరిగేషన్ శాఖ మంత్రిగారో లేదంటే ఇరిగేషన్ సెక్రటరీ గారో ఇఎన్‌సి మాట్లాడింది తప్పు అని ఖండించాలి కదా, ఒక రిజాయిండర్ రావాలి కదా కానీ అది రాలేదు. ఇవ్వాళ మేం వాస్తవాలు బయట పెడితే ఒక అధికారి మీదకు నెట్టేసి ఈ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మొదటి మీటింగ్ మినిట్స్ చూపించాను, రెండవ మీటింగ్ మినిట్స్ చూపించాను, రాహుల్ బొజ్జాగారి లెటర్ చూపించాను. వీడియో కూడా చూపించాను. వీటన్నింటిలో కూడా చాలా స్పష్టంగా ప్రాజెక్టులను కెఆర్‌ఎంబికి అప్పజెప్పుతామని ఒప్పుకున్నారు. అది కూడా ఈ ప్రభుత్వం ఎప్పుడు తేరుకున్నదంటే మేం బయటికొచ్చి పోరాటం చేస్తామని ఈ ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించిన తరువాత ఇవ్వాళ శాసనసభలో తీర్మానాన్ని పెట్టారు. ఈ ప్రభుత్వం పెట్టిన తీర్మానానికి మా పార్టీ సంపూర్ణంగా మద్ధతు తెలియజేస్తున్నది. కానీ దీనికంటే ముందు జరిగిన రెండు మీటింగులలో బోర్డుకు అప్పజెప్పుతామని తొందరపాటున ఒప్పుకున్నాము, తప్పయిందని క్షమాపణ కోరి అడిగితే మేం సపోర్టు చేస్తాము. ఈ ప్రభుత్వం క్షమాపణ చెబితే వారికే హుందాతనంగా, గౌరవంగా ఉంటుంది. .....

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిః- అధ్యక్షా, హరీష్‌రావు గారు, కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రంలోని ఇరిగేషన్ శాఖలో లక్షల కోట్ల రూపాయల కాంట్రాక్టులు అప్పజెప్పి తెలంగాణకు నీటి కేటాయింపుల్లో అన్యాయం చేసి వారు మాట్లాడటం చాలా దుర్మార్గంగా ఉన్నది. అసలు నీటి కేటాయింపుల్లో 299 టిఎంసిలు గత ప్రభుత్వం ఒప్పుకున్నదా లేదంటే ఇంకొకరు ఒప్పుకున్నారా? కాళేశ్వరం ప్రాజెక్టును లక్షకోట్ల రూపాలు ఖర్చు పెట్టి కట్టిన తరువాత ఆ ప్రాజెక్టు కూలిపోయింది బిఆర్ఎస్ హయాంలోనా లేదంటే ఇంకెవరి హయాంలోనా అని అడుగుతున్నాను. కృష్ణానదికి సంబంధించి జగన్‌మోహన్‌రెడ్డి గారి ఒప్పందంతో రాయలసీమ లిఫ్ట్ కట్టింది ఎవరి హయాంలో అని అడుగుతున్నాను. కాబట్టి కెసిఆర్ గారు క్షమాపణ చెప్పేవరకు బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎవరూ మాట్లాడకూడదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావుః- అధ్యక్షా, ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు క్షమాపణ చెప్పకపోతే అది వారి ఇష్టం గాని ప్రజలకు మాత్రం అర్థమైంది ఏమిటంటే రెండు మీటింగులలో ఈ ప్రభుత్వం ఒప్పుకున్నట్లుగా సంబంధిత వీడియో ఫుటేజ్‌ను, మినట్స్ ఆఫ్ ద మీటింగ్‌ను కూడా సభలో చూపించాను. ఈ సభలో ప్రవేశపెట్టిన తీర్మానంలో రెండు విషయాలను వారు తొలగించాలని కోరుతున్నాను. అవి తప్ప మాకు మిగతా విషయాలలో ఎలాంటి అభ్యంతరం లేదు. ఒకటి 299, 512 టిఎంసిల విషయంలో అప్పటి ప్రభుత్వం అన్యాయం చేసిందనే విషయాన్ని అదే విధంగా కెఆర్‌ఎంబి విషయం వీటి వివరాలు కూడా ఒకదాని తరువాత ఒకటి వివరిస్తాను. ఇప్పుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు చెప్పిన అంశాలు ఎంతవరకు కరెక్టు అనే విషయాలను కూడా క్లుప్తంగా వివరిస్తాను. మొదటి మూడు పేరాగ్రాఫ్‌లు తప్ప లాస్టులో మన రాష్ట్రం ఏదైతే డిమాండ్ పెడుతున్నదో ఆ డిమాండుకు మా మద్దతు తెలియజేస్తున్నాను. ఈ డిమాండ్లు కొత్తవి కూడా కావు, గతంలో అనేకమార్లు మేం కేంద్ర ప్రభుత్వం ముందు పెట్టిన డిమాండ్లే. ఇవే డిమాండ్లను తిరిగి ఈరోజు ఈ ప్రభుత్వం శాసనసభలో పెట్టింది. గతంలో మేం పెట్టిన డిమాండ్లనే తిరిగి ఈ ప్రభుత్వం శాసనసభలో పెట్టింది తప్ప ఇవి కొత్త డిమాండ్లేమీ కాదు. అందువల్ల తప్పకుండా మేం కూడా మా పార్టీ తరపున సంపూర్ణ మద్ధతు తెలియజేస్తున్నాము.

1.20 మ. అధ్యక్షా, ప్రతిపక్షపార్టీ వారు ఎంతసేపు మాట్లాడినా మైక్ కట్ చేయమని బయట అంటారు. నాకు మైకు ఇచ్చిన గంట సమయంలో అరగంట పాలకపక్ష సభ్యులే మాట్లాడారు. గౌరవ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం 299/512 టిఎంసీలకు ఒప్పుకొని తెలంగాణకు శాశ్వతంగా అన్యాయం చేశారనే పదాన్ని పదే, పదే చెప్పే ప్రయత్నం చేశారు. అది కరెక్ట్ కాదు. I will read out the minutes of the meeting. These are minutes of the meetings of 18th and 19th June 2015. Fall out: As the working

arrangements for the current year only without prejudice to the rights of the two States about their entitlements which have to be raised before the appropriate forum. The entire arrangements agreed for the current year would be without any prejudice to the stand of both the States before any forum. నీటి కేటాయింపుల్లో మన రాష్ట్రానికి ఈ తాత్కాలికమైన arrangement రేపు ట్రైబ్యునల్ ముందు ఏవిధమైన stand ఉండదని ఆ మినిట్స్‌లో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.

అధ్యక్షా, 50:50 రేషియో గురించి మేము 27 లేఖలు వ్రాయడం జరిగింది. ఎవరెవరు ఎప్పుడు వ్రాశారనేది స్పష్టంగా ఉంది. కావాలంటే ప్రభుత్వానికి పంపిస్తాము. ఏదో మేము అడగనట్లు, మేము అన్యాయం చేసినట్లు వారు సత్యదూరంగా మాట్లాడుతూ సభను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారు, అది కూడా కరెక్ట్ కాదు. అధ్యక్షా, ఇప్పుడు 24-05-2021న వ్రాసిన లేఖలో కూడా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. I earnestly argue that there is a critical need to consider an Ad-hoc water sharing ratio 50-50 Krishna Water between Andhra Pradesh and Telangana from this ensuing year. Telangana has been continuously writing to KRMB and Ministry of Jal Shakti to restrain AP from diverting Krishna water to outside the basin. Honourable Telangana CM has expressed strong objection on the diversions to outside basin while in-basin lands are craving for water. అంటే ఇట్లా చాలా స్పష్టంగా అనేక సందర్భాల్లో మేము కేంద్ర ప్రభుత్వానికి లేఖలు వ్రాయడం జరిగింది. I need at least another one and half hour.

మిస్టర్ స్పీకర్ :- చర్చలో పాల్గొనడానికి ఇంకా చాలామంది సభ్యులున్నారు. ఇప్పటికే 45 నిమిషాలు మాట్లాడారు. దయచేసి పూర్తి చేయండి.

శ్రీ టి.హరీష్ రావు :- అధ్యక్షా, we are the principal opposition. ఇది మన రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించింది గనుక కొంచెం వివరంగా మాట్లాడుతున్నాను. ఇలా అయితే ఎట్లా అధ్యక్షా? ఇవన్నీ 50:50 రేషియో గురించి వ్రాసిన ఉత్తరాలు అధ్యక్షా. వీటన్నింటిని చదివి వినిపిద్దామని అనుకున్నాను. కానీ, మీరు సమయం లేదని అంటున్నారు. కాబట్టి, కావాలంటే మీద్వారా వారికి పంపిస్తాము. అలాగే 299 టిఎంసిల గురించి గౌరవ మంత్రివర్యులు మాట్లాడే ప్రయత్నం చేశారు. అసలు ఈ 299 టిఎంసిలకి ఆద్యులే కాంగ్రెస్ పార్టీ. వారు చేసిన దుర్మార్గం వల్ల, వారు చేసిన తప్పిదం వల్ల ఆరోజు temporary arrangement కి ఒప్పుకోవాల్సి వచ్చింది. అసలు ఈ ఫిగర్ ఎక్కడినుండి వచ్చింది? దీనికి కారణం ఇన్నేళ్లు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ. నేను ఊరికే మాట్లాడటం లేదు, I will show the documents. అధ్యక్షా, అప్పటి మన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారు పి.కె. మోహంతి గారు...

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, చర్చ అంతా ఏమిటంటే, కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పజెప్పడానికి ప్రస్తుత ప్రభుత్వం ఒప్పుకుంది, మేము ఒప్పుకోలేదు. కాబట్టి, మేము చాలా గొప్పగా చేశాము, వారు రాష్ట్రానికి నష్టం చేస్తున్నారని వారు చెబుతున్నారు. ఇప్పుడున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, నీటిపారుదల శాఖామాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, మేము అట్లా ఒప్పుకోలేదు, అట్లా ఒప్పుకోము కాబట్టే మేము ఈ తీర్మానం చేస్తున్నామని చాలా స్పష్టంగా చెబుతున్నారు. వారేమో అట్లా అనలేదు, అట్లా అనలేదు అని అంటున్నారు. అప్పటి ముఖ్యమంత్రి గారి వద్ద ఉన్న నీటిపారుదల శాఖకు సంబంధించిన సెక్రటరీ స్మితా సబర్వాల్ గారు ఒక లేఖ వ్రాయడం జరిగింది. ఆ లేఖలో ఏముందంటే, "You are also aware of the fact that both the States have agreed in principle to hand over the control of common projects of Srisailam and NSP in terms of Gazette notification dated 15-07-2020." ఆ లెటర్ ఎప్పుడు వ్రాశారు, 1st December, 2023 నాడు. ఆరోజు ముఖ్యమంత్రి గారు వారు, వీరు (శ్రీ టి. హరీష్‌రావు) మంత్రి గారు, వారు సాగు నీటిపారుదల శాఖ సెక్రటరీ గారు. ఇంకేముంది ఇంత స్పష్టంగా వారే లెటర్ వ్రాసి ఇంక మేము చేయలేదు, ఇంక మేము చేయలేదని అంటున్నారు. ఇది మీ సెక్రటరీ గారు వ్రాసిందా? కాదా? చెప్పండి. స్మితా సభర్వాల్ గారు వ్రాసిన లెటరా? కాదా?

వారు అప్పుడు నీటి పారుదల సెక్రటరీగా ఉన్నారా? లేరా? వారు ముఖ్యమంత్రి గారి కార్యాలయంలో ఉన్నారా? లేదా. ఆ రాష్ట్రం, ఈ రాష్ట్రం ఇద్దరం కలసి ఒప్పుకున్నాం. అని చాలా స్పష్టంగా వ్రాసిన తరువాత ఇంకా మేము చేయలేదు, మేము చేయలేదని మాట్లాడుతారేంటండి. దీనిమీద మాట్లాడండి. ఇది వదిలేసి, మిగతావన్నీ ఏవో మాట్లాడుతారు.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, పాపం వీరి పరిస్థితి ఎలా అయిపోయిందంటే, కుడితిలో పడ్డ ఎలుకలాగా అయిపోయింది. అయితే స్మితా సభర్వాల్ గారు వ్రాసిన లెటర్ మళ్లీ వారు చదివారు. కానీ, వారు ఎక్కడిదాకా చదివారు. 15.07.2020 వరకు చదివి అక్కడికి ఆగిపోయారు. But, తరువాత దాని కంటిన్యూయేషన్ చదువాలి కదా. But for want of finalization of operation protocol of both the dams handing over process is being delayed. అంటే ఆపరేషన్ ప్రొటోకాల్ నిర్ణయం కాకపోవడం వల్ల... రాహుల్ బొజ్జా గారు కూడా ఇదే విషయాన్ని వ్రాశారు. ఎన్నడు వ్రాశారు, 27.01.2024 నాడు రాహుల్ బొజ్జా గారు వ్రాసిన ఉత్తరంలో కూడా ఆపరేషన్ ప్రొటోకాల్ ఫైనల్ అయ్యేదాకా 50:50శాతం ఇవ్వండి అని మీ ప్రభుత్వం వ్రాసిన ఉత్తరమే. మరి ఈయన కూడా మా చుట్టమేనా? ఈయన కూడా మా ఇన్ఫార్మరేనా? అధికారులకు ముద్రలేసుకొంటా, అధికారులను బదనాం చేసుకొంటూ ఎంతకాలం పాలనా చేస్తారు?

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, నేను అధికారులను తప్పు పట్టడం లేదు. స్మితా సభర్వాల్ గారిది తప్పు అని నేను అనడం లేదు. స్మితా సభర్వాల్ గారు ఎక్కడైతే పని చేశారో, వారి బాస్ ఆనాటి ముఖ్యమంత్రి, కెసిఆర్ గారు చెప్పి ఉంటేనే వారు వ్రాసి ఉంటారు. ఆనాటి సాగు నీటిపారుదల శాఖ మంత్రి గారు చెబితేనే, నీటిపారుదల శాఖ సెక్రటరీగా వారు వ్రాసి ఉంటారు. మేము స్మితా సభర్వాల్ గారిని తప్పు పట్టడం లేదు. వీళ్లు చెబితేనే వారు వ్రాశారు కాబట్టి, తప్పు వారిదే. వీళ్లు హ్యాండోవర్ చేయడానికి ఆల్‌రెడీ ఒప్పుకున్నారు కదా, మీరు ఎందుకు తొందరపడి పోలీసులను అక్కడికి పంపిస్తున్నారు, ఎట్లాగూ హ్యాండోవర్ చేస్తామని వారే ఒప్పుకున్నారు. ఒప్పుకొని మళ్లీ అధికారులను తప్పు పడుతున్నారేంటి?

మిస్టర్ స్పీకర్ :- హరీష్ రావు గారూ, మీరు పూర్తి చేయాలి.

శ్రీ టి. హరీష్ రావు :- వాళ్లే తాపకోసారి లేచి మధ్యలో వస్తే నేనేమి చేయాలి సార్? క్లారిఫికేషన్ ఇవ్వాలా? వద్దా. ఇచ్చేస్తున్నట్లు స్మితా సభర్వాల్ గారు ఎక్కడా చెప్పలేదు భట్టన్నా. but for want of finalization of operation protocol of both the dams handing over process is being delayed. ఇదే విషయాన్ని రాహుల్ బొజ్జా గారు చెప్పారు. Let me read out..

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి :- అధ్యక్షా, హరీష్ రావు గారు ఎన్నిసార్లు చదివినా, నేను ఒక్కటే మాట చెప్పదలచుకున్నాను. Denyకి, delayకి తేడా ఉంది. ఒకవేళ ఇంగ్లీష్ రాకపోతే, ఇంగ్లీష్ చానా వచ్చు అనే ఒకాయన వెనకాల ఉన్నాడు. ఆయనను అడగండి. సింపుల్‌గా దీంట్లో ఏందంటే You are also aware of the fact that both the states have agreed in principle to hand over the control of common projects i.e. Srisailam and Nagarjuna Sagar Project (NSP) in terms of Gazette notification dated 15-07-2021. 15.07.2021లో ఏ, ఏ ప్రాజెక్టులు ఎలా హ్యాండోవర్ చేయాలో కంప్లీట్‌గా గెజిట్ నోటిఫై చేశారు. తరువాత వారు ఏమన్నారంటే but for want of finalization of operation protocol of both the dams handing over, process being delayed.

1.30 మ. దీని అర్థం కొన్ని కార్యక్రమాల వల్ల దీన్ని అప్పజెప్పడానికి కొంత ఆలస్యమే అయింది తప్ప మేము దీన్ని ఎక్కడా వ్యతిరేకిస్తలేము, మేము మీకు అప్పజెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈలోపల ఆంధ్రప్రదేశ్ నుంచి వాళ్ళు పోలీసులతోని వచ్చి దాని పొసెషన్ తీసుకున్నారు, దీన్ని తక్షణమే మీరు పరిష్కరించండని చెప్పి మీరు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి.. 30వ తారీఖునాడు పోలింగ్ జరిగింది, 3వ తారీఖు నాడు ఫలితాలు వచ్చాయి. డిశంబరు 1వ తారీఖు నాడు స్పష్టంగా ఆనాటి ముఖ్యమంత్రి కేసిఆర్ గారు, మరియు సాగునీటి పారుదల శాఖ మంత్రి, వారి ప్రిన్సిపల్ సెక్రటరీ అధికారికంగా

లేఖ రాసి.. ఇన్ని రోజులు ఇన్ని నీతులు చెపుతున్నాడు కదా! ఇన్ని రోజులు మా స్మితాసబర్వాల్‌గారు ఈ రకమైన లేఖ రాశారు., మా ప్రభుత్వ విధానము అని ఎప్పుడైనా చెప్పారా? ఈ రోజు ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు ఈ లేఖ బయటపెట్టిన తరువాత ఇప్పుడు మాట్లాడుతున్నారు. ఏమని మాట్లాడుతున్నారు .. అవును మా స్మితా సబర్వాల్‌గారు లేఖ రాశారు, మా ముఖ్యమంత్రిగారి ఆలోచననే ఇది అని.

అసలు వీళ్ల బాధ ఏంది., ఇప్పుడు అప్పజెప్పాలనా? వద్దనా? వద్దు అని మేము అన్నపుడు, ఆమేరకు తీర్మానం చేసినపుడు చర్చల్లో శపథాలకు తావెక్కడిది? నూటికి నూరు శాతము ఈ ప్రభుత్వం ప్రతిపాదించిన, ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు ఈ సభలో ప్రవేశ పెట్టిన తీర్మానానికి unconditional గా మేము మద్దతు ఇస్తున్నాము, పదండి ఢిల్లీకి పోదాం., కొట్లాడుదామని వారి నోటి నుంచి మాత్రలేదేంటి అధ్యక్షా. అసలు వాళ్ళ నాయకుడు ఎందుకు రాలేదు? ఎందుకు మొహం చాటేసిండు? అంటే ఈరోజు ఇక్కడకు వస్తే పార్టీలో వీళ్ళకెవరికీ విలువ లేదు. వీళ్ళ మాటలకు విలువ లేదు, మనుషులకు విలువ లేదు. పార్టీ యజమాని, ప్రతిపక్షనాయకుడు వారొచ్చి మాట్లాడాలి ఇక్కడ. ఈరోజు ఇంత ముఖ్యమైన కృష్ణానదీ జలాలకు సంబంధించి శాశ్వతంగా తెలంగాణ రైతాంగం జీవితాలమీద మరణ శాసనం రాసే పరిస్థితులు ఉత్పన్నమైతే వారు సభలోకి రాకుండా, ఈ సభలో జరుగుతున్న చర్చలో వారి అభిప్రాయం చెప్పకుండా.. వీరు చెప్పే అభిప్రాయానికి ఎలాంటి విలువ లేదు. వీళ్ళు ఎంత సేపు మాట్లాడినా ఈ మాటలకు, ఈ చర్చలకు ఏ మాత్రము చట్టబద్ధత లేదు. కాబట్టి అధ్యక్షా ఇప్పటికైనా మీరు వారికి సూచన చేయండి లేకపోతే సభని వాయిదా వేయండి. చంద్రశేఖర రావు గారిని సభలోకి రమ్మనండి, చంద్రశేఖర రావు గారు వచ్చినాక .. ఎందుకంటే ఈ పది సంవత్సరాలు జరిగిన పాపాలకు వారు కారణము. పాపాల భైరవుడు ఈ సభలోకి వచ్చి చర్చ చేస్తే తప్పకుండా మేమందరం సమాధానం చెపుతాము.

(బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

వారిని ఈ సభలోకి రమ్మనండి, చర్చలు చేద్దాం. ఎవరు తప్పు చేశారు, ఎవరు తెలంగాణకు అన్యాయం చేశారు, ఎవరు తెలంగాణకు రావలసిన కృష్ణానదీజలాలను, వాటాలను తెగనమ్ముకున్నారు? ఎవరు చేపల పులుసుకి తెలంగాణ నీళ్ళ దోపిడీకి అలుసిచ్చారు? వారిని ఈ సభలోకి రమ్మనండి. చంద్రశేఖర రావుగారు సభలోకి వస్తే ఎంతసేపైనా వారికి మైకు ఇవ్వండి అధ్యక్షా. వీరికి ఏ అధికారమూ, ఏ హక్కూ, ఏ అవకాశమూ లేదు. కాబట్టి చంద్రశేఖర రావు గారు ఈ సభలోకి వచ్చి మాట్లాడమనండి. ఇక వాళ్ళు మాట్లాడటనికి ఏమీ లేదు, వాళ్ళు చెపితే వినడానికి కూడా ఏమీ లేదు అధ్యక్షా.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు:- సార్, ఇది శాసన సభ. ఇదేమీ గాంధీభవన్ మీటింగ్ కాదు, పబ్లిక్ మీటింగ్ కాదు. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన అన్‌పార్లమెంటరీ భాషను దయచేసి డిలీట్ చేయాలని రిక్వస్టు చేస్తున్నాను అధ్యక్షా.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారు, ముఖ్యమంత్రిగారు ఒక విషయం చెప్పారు. దీనికి ఒప్పుకుంటున్నారా? ఒప్పుకోవడం లేదా!

శ్రీ టి. హరీష్ రావు:- మూడు సార్లు చెప్పాను.

మిస్టర్ స్పీకర్:- మీరు డిస్కషన్‌ని వేరే విధంగా తీసుకుపోతే అది సభకు ప్రాబ్లం అవుతుంది. దయచేసి కంక్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, ఇప్పుడు స్మితాసబర్వాల్ లెటరు గురించి మీరు మాట్లాడుతున్నారు. రాహుల్ బొజ్జాగారు కూడా అదే విషయాన్ని లెటరులో రాశారు. ఆపరేషన్ ప్రొటోకాల్ అంటే ఏంటి అధ్యక్షా. ఇప్పుడు రాహుల్ బొజ్జా గారి లెటరు కూడా ఒకసారి చదివి వినిపిస్తాను. Page No.3.. KWDT-II is mandated to make operation protocol between Andhra Pradesh and Telangana under Section 89. Remaining adjudication by KWDT-II, Telangana is willing to consider for Ad-hoc operation protocol 50-50. 50-50 ఇవ్వమని మీరెందుకు ఒప్పుకున్నారు. మీ సెక్రటరీగారే రాశారు 50-50 ఇవ్వమని. ఎప్పటిదాకా.. ఆపరేషన్ ప్రోటోకాల్ ఫైనల్ అయ్యేదాకా అని రాశాడు. అదే విషయాన్ని స్మితాసబర్వాల్‌గారు రాశారే తప్ప ఇందులో కొత్త విషయం ఏమీ లేదు. అనవసరంగా అందులో ఏదో ఉందని చెప్పాల్సిన అవసరం అంతకంటే లేదు.

ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు, ఇంకా కొంతమంది కేసిఆర్‌గారి గురించి వ్యక్తిగతంగా తూలనాడుతున్నారు. వాస్తవానికి తెలంగాణ ఉద్యమం ప్రారంభించినప్పటినుంచీ కూడా కెసీఆర్‌గారిమీద చాలా మంది గత సమైక్యవాదులు, అప్పటి కాంగ్రెస్ నాయకులకు అడుగులకు మడుగులొత్తే కొంతమంది తెలంగాణ వాదులు కూడా వ్యక్తిగతంగా ఆయన్ని దూషించే ప్రయత్నం చేశారు. కానీ దురదృష్టం ఏంటంటే ఒక రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి .. ఈరోజు కేసీఆర్‌గారే లేకపోతే ఈ తెలంగాణ రాష్ట్రం లేదు, ఈ రేవంత్‌రెడ్డిగారు ఇక్కడ ముఖ్యమంత్రిగా కూర్చునే అవకాశం లేదు.

(కాంగ్రెసు సభ్యులచే అంతరాయం)

ఎందుకంటే కేసిఆర్ గారిని నిందిస్తే మేమేమీ బాధపడలేదు. ఈరోజు మా పోరాటం ఏంటి? కేసిఆర్ గారిని నిందిస్తే సరే ప్రజలే చూసుకుంటారు. మాకు చాలా మంది ఫోనులు కూడా చేశారు. ఈ ముఖ్యమంత్రిగారి భాష చూసి మేధావులు, చాలా మంది విజ్ఞులు మాకు ఫోను చేసి ఇదేం భాషలని బాధపడ్డ సందర్భాలు ఉన్నాయి. అది వారి విజ్ఞతకు వదిలేస్తున్నాం. ప్రజలు చూసుకుంటారు.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ టి. హరీష్ రావు:- సార్, ఆయన మాజీ ముఖ్యమంత్రిగారి గురించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు. ఆయన మాట్లాడొచ్చు కానీ మేము చెప్పొద్దా సార్. సబ్జెక్టు డీవియేట్ చేసింది వాళ్ళు. I have to give rejoinder. అధ్యక్షా, ఆనాడు తెలంగాణకు అవమానాలు జరిగితే కెసిఆర్‌గారు తనకు అవమానం జరిగిందని భావించి ఆరోజు ఒక్కడిగా బయలుదేరిండు. ఎదురొడ్డిండు, పోరాడిండు, ఈరోజు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిండు.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, ఎందుకంటే ఒక్కడుగా బయలుదేరిండు అనే ముచ్చట గురించి మాట్లాడినపుడు మాత్రం తెలంగాణ బిడ్డను, తెలంగాణ సాధనకు సంబంధించి, తెలంగాణ విభజన హామీల అమలుపట్ల పది సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం ఏమి చేసిందో చెప్పాల్సిన అవసరం ఉంది. మా బాధ ఏంటంటే తెలంగాణ ఏర్పడటానికి పోరాడిన వ్యక్తులుగా.. మిత్రులు ఇక్కడ కొంత మంది పార్లమెంటు సభ్యులు ఉన్నారు, కొంతమంది బయట ఉన్నారు. మాకెన్నడూ కలవడానికి అవకాశం ఇవ్వలేదు అధ్యక్షా, కానీ రాయలసీమ వెళ్ళి, ఎవరైనా మాట్లాడితే కూడా అవకాశం ఇవ్వకుండా, ఎదుటివాడికి జీర్తి అయినా అజీర్తి అయినా రాయలసీమ రతనాల వీణ కావాల్సిందే అని.. తెలంగాణ కొట్లాడింది దేనికి. తెలంగాణలో నీళ్ళు, నిధులు, నియామకాల కోసం కొట్లాడితే రాయలసీమకు వెళ్ళి భోజనం చేసి, రాయలసీమను ప్రశంసిస్తే ఈరోజు మా గుండె బాధ పడదా అధ్యక్షా? ఎన్నడు కూడా ప్రగతిభవన్‌కు..

(ఆ సమయంలో బీఆర్ఎస్ సభ్యురాలు శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడటానికి ప్రయత్నించగా)

అమ్మా! నువ్వు (శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డిని ఉద్దేశించి) కాంగ్రెసులో ఉండి మాట్లాడినావు. ఆరోజు నువ్వు తెలంగాణ మంత్రివి. మళ్ళీ మళ్ళీ ఆ అంశాన్ని బయటకు తీసుకురాకండి. ఆనాడు మీరు మంత్రిగా ఉండి.. ఇప్పుడే హరీష్‌రావుగారు చెప్పిన మాట మీకు వర్తిస్తది. మీరు మళ్ళీ మళ్ళీ మాట్లాడకండి.

అధ్యక్షా, మాకు ఎన్నడూ కూడా అవకాశం ఇవ్వలేదు. తెలంగాణను వ్యతిరేకించిన బిడ్డలకు ప్రగతిభవన్‌లో రెడ్ కార్పెట్ వేశారు. అదే విధంగా తెలంగాణ విభజన కొరకు మా నాయకుడొకరు ఈనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారితో విభేదించారు. కానీ మీరేమో ఇంటికి పిలిచి, ఫ్లవర్ బొకేలు ఇచ్చి స్వాగతం చెప్పారు. తెలంగాణకు, తెలంగాణ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుంటే మాట్లాడకుండా ఏమిచేశారు? ఎవరు తెచ్చారు అధ్యక్షా 44 టిఎంసిల నుంచి 88 టిఎంసిలకి? అసెంబ్లీలో ఎవరు ప్రకటించారు? తెలంగాణ ప్రభుత్వంలో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాలేదు, ఈరోజు మీరు ఈ విధంగా ఆరోపణలు చేస్తుంటే.. ఈరోజు కృష్ణా లేదంటే గోదావరి. అంటే గోదావరిని దోచుకుని పోనియ్యాలా? కృష్ణా కావచ్చు, గోదావరి కావచ్చు ఈ తెలంగాణ ప్రజలు వ్యవసాయానికివాడుకునే నీళ్ళు మా హక్కు. దాన్ని మీరు ఈరోజు ఏది పడితే ఆ జి.ఒలు తీసుకువచ్చి.. ఈరోజు నీళ్ళకు సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయి. జలాశయాలు ఎప్పుడూ సదాశయాలే. అవి బిఆర్ఎస్ పాలనలో పాలిచ్చే ఆవులుగా మారిపోయి ఎప్పుడు కావాలంటే అపుడు డబ్బులు తీసుకెళ్ళే విధంగా, ఈ మాట నేను అనలేదు. నరేంద్రమోదీ గారు ఇవి ఎటిఎం ప్రాజెక్టులు అని అన్నాడు

అధ్యక్షా. ఇటువంటి వాళ్ళు ఈరోజు మా గురించి మాట్లాడితే ఎట్లా అధ్యక్షా? ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించిన చర్చ ఈరోజు ఆరోపణలుగా మారిపోయింది. దయచేసి ఈరోజు ముఖ్యమంత్రిగారు చెప్పినట్టుగా ఈసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి.. ఎందుకంటే ఇది తెలంగాణ ఆత్మగౌరవానికి సంబంధించిన ముచ్చట. తెలంగాణ హక్కుల కోసం అవసరమైతే అందరం రాజకీయంగా ఢిల్లీకి వెళ్ళి కొట్లాడుదాం. మళ్ళీ ఎన్నికలు వచ్చినపుడు కొట్లాడుదాం. కానీ మన తెలంగాణకు సంబంధించిన ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా తీర్మానం చేసి మనందరం కలిసి తెలంగాణ ప్రజల, రైతుల హక్కుల కోసం, తెలంగాణ నీళ్ళ కోసం కొట్లాడుదాం అనే మాటను సభాధ్యక్షుడిగా మీరు ఒక రూలింగ్ ఇచ్చి ఈ తీర్మానం పట్టుకుని ఢిల్లీ గద్దె మీద కూర్చుందాం. మన తెలంగాణకు అన్యాయం జరగకుండా 2014 సంవత్సరంలో తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన తరువాత 10 అధికారంలో ఉండి ఇంకా కృష్ణా జలాల సమస్యను పరిష్కరించుకోలేకపోతే మేము పరిష్కరిస్తాము రండి. ఈరోజు మేమందరం తెలంగాణ బిడ్డలం ఉన్నాం. మనందరం కలిసి పోరాడుదాం రమ్మని ఆహ్వానిస్తున్నాను. అంతే తప్ప ఇది జరిగిందా, అది జరిగిందా ఈ చర్చనే వద్దు. నేను మహేశ్వర రెడ్డి గారిని కోరుతున్నాను. తీసుకువెళ్తాం భారత ప్రధానమంత్రిగారి దగ్గరకి.

1.40 మ. తెలంగాణ హక్కులకి సంబంధించిన విషయం ఇది. నేను గౌరవ సభ్యులు మహేశ్వర్‌రెడ్డిగారిని కోరుతున్నాను. అందరం కలిసి భారత ప్రధానమంత్రిగారి దగ్గరకు పోదాం. తెలంగాణ హక్కులకు భంగం కలగకుండా పోరాడదాం. ఇవ్వాళ మనందరం సమైక్యంగా పోరాడి, తెలంగాణ హక్కులను కాపాడుకుందాం. అందరూ కలిసి రావాలి. కాని ఇక్కడే రాజకీయం చేస్తున్నారు. గౌరవ మాజీ ముఖ్యమంత్రిగారు ఇవ్వాళ ఇక్కడికి చర్చకు రావాలి కదా. చర్చలో జరుగుతున్న పరిణామాల గురించి చెప్పాలి కదా. అది చెప్పకుండా రేపు రాజకీయ సభకు పోతే తప్పు కాదా? అది కృష్ణా జలాలు కావచ్చు, లేదా మా ప్రాంతం మీదగా వెళ్లే గోదావరి నీళ్లు కావచ్చు, ఏదైనా తెలంగాణ హక్కు తెలంగాణ హక్కే. ఆ తెలంగాణ హక్కును కాపాడడానికి శాసన సభాపతిగా మీరు శాసన సభ్యులందరినీ ఆదేశించి, రైతుల హక్కులను కాపాడే ప్రయత్నం చేయమని తమరిని కోరుకుంటున్నాను.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- అధ్యక్షా, తెలంగాణ మలి దశ ఉద్యమం ఎప్పుడు మొదలైంది? మీ స్థానంలో డిప్యూటీ స్పీకర్‌గా అధికారం అనుభవిస్తున్న వాళ్ల మామగారు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు అక్కడ కూర్చున్నారు. 41 మంది తెలంగాణ శాసనసభ్యులం చిన్నారెడ్డిగారు, జానారెడ్డిగారు, ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు మేమందరం, మీరు అందరం మన సోనియా గాంధీగారిని కలిసి, మాకు తెలంగాణ రాష్ట్రం కావాలని ఆరోజు ప్రణబ్‌కుమార్‌గారి కమిటీ వేయించి, తెలంగాణ ఉద్యమానికి కారణమయింది కాంగ్రెస్ పార్టీ. కేసీఆర్‌గారు డిప్యూటీ స్పీకర్‌గా ఉండి, ఉద్యమం పైకి లేచిన తరువాత ఆయన దొంగ దీక్షలు, ఆయన నాటకాలు, ఆయనంట తెలంగాణ తెచ్చిండట, ఒంటిచేత్తో పోరాటం చేసి, తెలంగాణ తెచ్చిండట. హరీష్‌రావు గారూ, మీకు పెట్రోల్ దొరుకుతుంది కాని, అగ్గిపెట్టె దొరకదు. మా శ్రీకాంతాచారి గారిని చంపినవ్. తెలంగాణ తెచ్చింది సకల జనులు, ఉద్యోగులు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ. ఆంధ్ర ప్రదేశ్‌లో 25 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. మా పార్టీ పోయినా సరే, మా పిల్లలు చావొద్దు, ఆరు దశాబ్దాల కోరిక నెరవేర్చిన దేవత అని అక్కడ కేసీఆర్‌గారు కూర్చుని అన్నారా, లేదా? కేసీఆర్‌గారు మీ మామ. ఇప్పుడేమంటాడు? కేసీఆర్‌గారు తెలంగాణ తెచ్చిండట. మీ మామనే అన్నడు. ఎవరు ఒప్పుకున్నా, లేకపోయినా సోనియా గాంధీగారు చేయబట్టే తెలంగాణ వచ్చింది అని అక్కడ కూర్చుని అన్నాడా, లేడా? ఇవ్వాళ ఏం మాట్లాడుతున్నారు మీరు? మీరు మాట్లాడేముందు ఆలోచించుకుని మాట్లాడాలి. కాంగ్రెస్ పార్టీ పుణ్యమాని ఇవ్వాళ తెలంగాణ వచ్చింది. మీ మామ ఒప్పుకున్నాడు, దేవత అని. కేసీఆర్‌కు, తెలంగాణకు సంబంధమే లేదు.

శ్రీ టి. హరీష్ రావు :- సార్ ఇప్పుడు గౌరవనీయులు మా వెంకన్నగారు మాట్లాడారు. మా లీడర్ దేవత అన్నారని. మరి మీ లీడర్ అదే సోనియా గాంధీగారిని బలిదేవత అన్నాడు కదా. వీడియో చూపిస్తా, బలిదేవత అన్నాడు కదా. అధ్యక్షా,

కేసీఆర్‌గారి గురించి వారు మాట్లాడతా ఉన్నారు. ఆరోజు ఏం మాట్లాడారు? పరిపాలన చేతకాదని, తెలంగాణ వస్తే చీకటమయం అయితదని, తెలంగాణ వాళ్లకు వ్యవసాయమే రాదని, వడ్లే పండవని మాట్లాడిన తెలంగాణలో, ఇవ్వాళ రాష్ట్రాన్ని సాధించడమే కాదు అధ్యక్షా, ఆరోజు చెప్పారు తెలంగాణ వస్తే నక్సలైట్ల రాజ్యం వస్తది, తెలంగాణలో పరిపాలన అస్తవ్యస్తమవుతుందని అంటే, ఇవ్వాళ పరిపాలన చేసి చూపించిండు, 24 గంటల కరెంటు ఇచ్చి చూపించిండు, మూడు కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి దేశానికి ధాన్యాగారంగా కేసీఆర్‌గారు తెలంగాణను తయారుచేశారు.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం. కేసీఆర్ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలిసి ఉన్న ఛాయా చిత్రాలను సభకు ప్రదర్శించి చూపించారు)

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, ఫొటోలు మేము కూడా చూపించగలం. జగన్మోహన్‌రెడ్డి గారి విషయంలో ఆరోజు నేను మాట్లాడింది ఏమిటంటే సముద్రంలో కలుస్తున్నటువంటి గోదావరి జలాలను ఎక్కడైతే కరువు ప్రాంతాలు ఉన్నాయో దానికి వాడుకోండి...

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఈరోజు ఈ సమస్య తెలంగాణ రాష్ట్రానికి జీవన్మరణ సమస్య. రాష్ట్రం తెచ్చుకుందే నీళ్లకోసం. కృష్ణానదిలో నీళ్లలో మన వాటా కోసం ఎంతో పెద్ద ఎత్తున మాట్లాడి, తెచ్చుకోవలసిన అంశాన్ని గత పదేళ్లుగా పట్టించుకోకుండా వదిలేశారు. కనీసం ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు, అటు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు ఆ నీళ్ల కోసం, ఆ నీళ్లపైన ఉన్న మన వాటా కోసం ఆల్‌రెడి కట్టి ఉన్న ప్రాజెక్టుల కోసం, నడుస్తున్న ప్రాజెక్టుల కోసం, కట్టబోయే ప్రాజెక్టులలో నీటి వాటా కోసం పాపం తపించి, వాళ్లేదో ప్రయత్నం చేస్తున్నారు. ప్రయత్నం చేయడమే కాదు, KRMBకి ప్రాజెక్టులు అప్పచెప్పేది లేనే లేదు, మా వాటా మాకు వచ్చేంతవరకు అని ఒక తీర్మానం చేయాలని, ఈ సభలో తీర్మానం కూడా పెట్టారు రాష్ట్రప్రయోజనాల కోసం.

మొత్తం సమస్యంతా ఒకటే చిన్న సమస్య. ఆ నీళ్లకోసం పోరాటం. అందుకు చేసిన తీర్మానం. ఇంత ముఖ్యమైన తీర్మానానికి సంబంధించి ఇప్పుడు మనం రామాయణమంతా చర్చించుకోవలసిన పనిలేదు. కట్టె, కొట్టె, తెచ్చె. వారధి కట్టాడు, కొట్టాడు, సీతమ్మని తెచ్చాడు. ఇదే మొత్తం రామాయణం. అలాగే ఈ కృష్ణా నది నీళ్లకు సంబంధించి మూడే అంశాలు అధ్యక్షా. ఇంత ప్రధానమైన అంశం చర్చ జరుగుతున్నప్పుడు, నీళ్ల కోసమే ఈ రాష్ట్రం తెచ్చుకున్నప్పుడు, ఈ రాష్ట్రం కోసమే మేము పోరాటం చేశామని చెప్పిన మాజీ ముఖ్యమంత్రిగారు నిజంగా ఈ రోజు సభకు రావాలి కదా. ఈ చర్చలో పాల్గొనాలి కదా. మీరు చేస్తున్న పోరాటానికి నా మద్దతు ఉందయ్యా, తీర్మానం ఏకగ్రీవంగా చేద్దాం, ఢిల్లీ పోదాం అని చెప్పాలి కదా. మీరు చెప్పండి, వారు వస్తారా, రారా? నెంబర్ వన్. రెండవది అతి ముఖ్యమైనది. మీరు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు, ముఖ్యమంత్రి గారి దగ్గర కార్యదర్శిగా పనిచేసినటువంటి స్మితా సబర్వాల్‌గారు ఆ లేఖ రాశారా, లేదా? చెప్పండి. ఈ రెండే కదా ముఖ్యమైనవి.

ఇక మూడవది అతి ముఖ్యమైనది ..మేము పెట్టిన తీర్మానానికి మీరు సంపూర్ణంగా మద్దతు ఇచ్చి, మేము చేసే ప్రయత్నానికి సపోర్ట్ చేస్తూ, మీరు బాగా చేస్తున్నారు, మా వల్ల కాలేకపోయింది, మేము తప్పులు చేశాం, పొరపాటై పోయింది, మీ తీర్మానానికి మద్దతిస్తున్నామని చెబుతారా, లేదా? ఈ మూడే కదా ముఖ్యమైన అంశాలు. వీటిని వదిలేసి, కథలన్నీ చెబితే ఉపయోగం ఏముంది? హరీష్‌రావు గారూ, ఈ మూడింటి మీద సమాధానం చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, తొందరగా కంక్లూడ్ చెయ్యండి. చాలామంది సభ్యులు మాట్లాడవలసి ఉంది.

శ్రీ టి. హరీష్ రావు:- గౌరవనీయులు భట్టి విక్రమార్కగారు మంచిగా చెప్పారు అధ్యక్షా. విషయం ఏందంటే సింపుల్, కుల్లం కుల్లా. బడ్జెట్ మొన్న ప్రవేశపెట్టుకున్నాం. ఇవ్వాళ బడ్జెట్‌ను పక్కకు పెట్టి, అర్జెంటుగా తీర్మానం వచ్చిందంటే రేపటి నల్లగొండ సభ పుణ్యమే. కేసీఆర్‌గారు గొంతు విప్పడం వల్లనే. అంటే ఇది బిఆర్ఎస్ పార్టీ సాధించిన విజయం. కుల్లం కుల్లా.

రెండు, ఇవ్వాళ క్షమాపణ చెప్పాల్సింది మీరు. ఎందుకంటే మీ ప్రభుత్వం వచ్చినంక రెండు మీటింగుల మినిట్స్‌లో మేము ప్రాజెక్టులు అప్పచెబుతామని స్పష్టంగా ఒప్పుకున్నారు గనుక ఇప్పుడు మీరు ఆ తప్పును సవరిస్తూ ముందుకొచ్చినారు, చాలా సంతోషం. మీ తప్పుని

సవరించుకొని, ముందుకొచ్చినందుకు మేము స్వాగతిస్తూ, ఆ తీర్మానంలో గత ప్రభుత్వం అనే కామెంట్స్ తీసివేసినట్లయితే, మీరు పెట్టిన తీర్మానానికి మేము సంపూర్ణంగా మద్దతిస్తాము.

ఇకపోతే 299 టిఎంసిల నీళ్లు. దీనికి సంబంధించి అప్పటి చీఫ్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మొహంతి గారు, మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ కార్యదర్శి అనిల్ గోస్వామిగారికి రాష్ట్ర విభజన సందర్భంగా లెటర్ రాసిన డిటెయిల్స్. దీని గురించి ఆరోజు అసెంబ్లీలో కూడా డిస్కస్ చేశాము. దాంట్లో తెలంగాణకు, as on today 299 TMC contemplated, ongoing Projects అన్నీ కలిపి 299 టిఎంసీలు మాత్రమే ఈరోజు ఉన్నది అని గత కాంగ్రెస్ హయాంలో, తెలంగాణాను నిర్లక్ష్యం చేయడం వల్ల, ప్రాజెక్టులు కట్టకపోవడం వల్ల, ఆరోజు 299 టిఎంసీలు మాత్రమే అవసరముందని మీరు రాస్తే, దాని ఆధారంగా

(అంతరాయం)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, హరీష్‌రావు గారు పదే పదే హౌజ్‌ని మిస్‌లీడ్ చేస్తున్నారు. అసలు why are you quoting from Andhra Pradesh? No, No, that is why Congress Government has given a separate Telangana State. స్పీకర్‌గారూ, గత గంట, అరగంట నుండి హరీష్‌రావు గారు పదే పదే ఈ హౌజ్‌ని మిస్‌లీడ్ చేస్తున్నారు. బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 811 టిఎంసీలు, en bloc కేటాయింపు చేసింది. Project-wise allocation చేయలేదు. మేమేదో తెలంగాణ తెచ్చామని చెప్పుకుంటున్నారు. తెలంగాణ వచ్చిన తరువాత మీరు వెళ్లి 2015లో 299 అన్నారు, 2016లో 299 అన్నారు.

1.50 మ. అధ్యక్షా, existing ప్రాజెక్టులకు 299, ఆన్‌గోయింగ్ వర్క్స్‌కి 225 అంటే 525 TMC. There is no question of not asking. So it should have been started from that point. అసలు contemplated వదిలేసినా existing and ongoing we can ask 525 TMC. మీరు ఆ మీటింగ్‌కు వెళ్లారు. మీరందరూ ఆ మీటింగ్‌కి వెళ్లి ఏ మాట్లాడుకున్నారో, ఏమి చేసుకున్నారో. You went as a Irrigation Minister of Telangana to Ministry of Jal Shakti in New Delhi. వాళ్లు పోయి 299 టిఎంసి అని రాసుకొచ్చారు. 525 TMC is automatic for existing and ongoing. మీరేదో ఆంధ్రప్రదేశ్‌లో ఆయనేదో రాశారు, 1953 సంవత్సరంలో అంటున్నారు. నీటి కేటాయింపుల్లో న్యాయం జరగాలనే తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత Why are you quoting Andhra Pradesh figures? అదొకటి, రెండవది అసలు జగన్మోహన్‌రెడ్డిగారితో మీరు collude అయ్యారా లేదా? కేసీఆర్‌గారు, జగన్మోహన్‌రెడ్డిగారు ఏ స్థాయిలో collude అయ్యారంటే...

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శాసనసభలో జగన్మోహన్‌రెడ్డిగారు, కేసీఆర్‌గారు మెగ్నానిమస్‌గా వాళ్ల బౌండ్రీలో, వాళ్ల నీళ్లు మనకు ఇస్తుండంటుంటే దాని గురించి సమాధానం చెప్పరా హరీష్‌రావుగారూ.. అదే విధంగా the entire House దయచేసి ఒకసారి ఆలోచన చేయండి. ముఖ్యమంత్రిగారు, మేము ప్రాజెక్టులు అప్పజెప్పం అని అంటున్నాము.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అంటే You have also been a Minister (pointing at Sri Harish Rao garu) Can the ENC go and decide for himself? Can the Central Government? That's why we have removed the services of ENC. Now you can't quote him. He may be related to you but you can't quote him. As a Minister and Chief Minister we are saying we are not handing over our projects. వాళ్లు గతంలో పదేండ్లు అధికారంలో ఉండి ఇరిగేషన్ శాఖను వాళ్లు నాశనం చేసినంత స్వతంత్ర్య భారతదేశంలో ఎవరూ నాశనం చేయలేదు. You are directly responsible. లక్షల కోట్ల రూపాయలు మీరు దోపిడీ చేశారు. ఇంక వాళ్లు ఇరిగేషన్ గురించి మాట్లాడవద్దు.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్):- అధ్యక్షా, నేనొక్క విషయాన్ని క్లారిఫై చేయాలనుకుంటున్నాను. ఉత్తమ్ కుమార్‌రెడ్డిగారు పదేపదే ఒక మాట మాట్లాడుతున్నారు. ఉత్తమ్‌గారూ, నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మైనర్ ఇరిగేషన్

శాఖా మంత్రిగా పని చేశాను. ఆ అనుభవంతో ఆనాడున్న అరేంజ్‌మెంట్ మాత్రమే నేను మీకు చెబుతున్నాను. బచావత్ అవార్డ్ కెడబ్ల్యూ డి.టి.-1లో ఆంధ్రప్రదేశ్‌కు en bloc 811TMC అలకేట్ చేసినా బచావత్ అవార్డ్ ఫైనల్ ఆర్డర్‌లో You go through that Bhachawat Award. చివరి 4,5పేజీలను చదివి చూడండి. You please go through that Bhachawat Award. చివరి 4,5పేజీలలో ప్రాజెక్ట్ వైజ్ కూడా అలకేషన్ ఇచ్చారు. You please go through కృష్ణా డెల్టాకు ఎంత ఉంది, పక్కన తుమ్మల నాగేశ్వరరావుగారు ఉన్నారు వారిని కూడా అడగండి. కృష్ణా డెల్టాకు ఎంత అలకేట్ అయింది. అదేవిధంగా నాగార్జున సాగర్‌కు ఎంత అలకేట్ అయింది అవన్నీ కూడా దాంట్లో ఉన్నాయి. అయితే ఈ 299 టిఎంసీలు అనేది ఎట్లా వచ్చిందంటే 811 టిఎంసీలలో యుటిలైజేషన్స్, తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులు ఆంధ్రలో ఉన్న ప్రాజెక్టులు, తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులలో యుటిలైజేషన్ ఎంత జరుగుతున్నది, ఆంధ్ర ప్రాజెక్టులల్లో యుటిలైజేషన్ ఎంత జరుగుతున్నది it is not allocation, it is utilization. తెలంగాణలో అప్పటివరకు కన్‌సీవ్ కాబడ్డ ప్రాజెక్టుల ద్వారా 299 TMC వాడుతున్నారు. ఆంధ్రలో అప్పటివరకే కన్‌సీవ్ అయిన ప్రాజెక్టుల ద్వారా 512టిఎమ్‌సీలు వాడుతున్నారనేది It is only utilization not allocation. Allocation is again en bloc, but these are the project wise utilizations made by the Bhachawat Award. దానిని ఊరికే 299 టిఎంసీలకి మీరు ఒప్పుకున్నారు. 512 టిఎంసీలకు మీరు ఒప్పుకున్నారు అంటున్నారు.

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి :- శ్రీహరి గారూ, సరే, I totally agree with Sri Kadiyam Srihari Garu, en bloc అలకేషన్ ఉన్నప్పుడు when a new State is formed you can ask what you think is your rightful share . Why didn't you ask your rightful share?

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

I want to clarify వారే చెప్పారు. బచావత్ అవార్డ్ హియరింగ్స్ జరిగేటప్పుడు బచావత్ ట్రిబ్యునల్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో యుటిలైజేషన్ గురించే తెప్పించుకున్నారు. వాళ్లు ఏమి రాశారు సరే it is not relevant now. When the new State is formed, you read the Bhachawat Award. I have read the entire judgment. It is not relevant. మీరు చెప్పేది మీకు తెలియదు. వారికి బచావత్ అవార్డులో చాలా స్పష్టంగా.. On record, I have read the entire judgment. In 1976 it was published. It says en bloc Award to Andhra Pradesh is 811. When the new State is created, we could have asked for 300, 400, 500, 600 TMCs. They are trying to give the wrong one. వారు చెప్పింది కరెక్ట్ కాదు.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, నేను సభను మిస్‌లీడ్ చేయడం లేదు. నిజాలు మాత్రమే చెబుతున్నాను. బచావత్ అవార్డ్ en bloc 811 TMC అని వారే ఒప్పుకున్నారు. నేను చెబుతున్నాను. అది కరెక్టే, ఆంధ్రప్రదేశ్‌కు 811 టిఎమ్‌సి వాటర్ ఇచ్చిన మాటా వాస్తవమే. కానీ అదే బచావత్ అవార్డులో యుటిలైజేషన్ తెలంగాణకు 299 టిఎంసీలు ఉన్నది. ఆంధ్రాలో 512 టిఎంసీలు ఉన్నదనేది కూడా ఇచ్చింది. ఆ లెక్కనే మనం చెబుతున్నాము. As you said, as we said, ఇప్పుడు మీరు, మేము చెప్పినట్లుగా మనమందరం డిమాండ్ చేస్తున్నట్లుగా proportionate to our catchment area, we have to demand. దాని కొరకే గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక పర్యాయాలు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు లేఖలు రాసింది. ఒకే ఒక మాట మీకు చదివి వినిపిస్తాను.

This is the minutes of the Apex Body meeting dt. 22-10-2020. అందులో కేసీఆర్‌గారు ఒక మాట స్పష్టంగా చెప్పారు. పోతురెడ్డిపాడు గురించి ఉత్తమ్ కుమార్‌రెడ్డిగారు మాట్లాడుతున్నారు. కానీ ఉత్తమ్ కుమార్‌రెడ్డిగారు అప్పటి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడే పోతురెడ్డిపాడు పాక్క వెడల్పు చేశారు. 11వేల క్యూసెక్‌ల నుంచి 44వేల క్యూసెక్‌లకు మీ జమానాలో అయింది. అది మరిచిపోతున్నారు. రెండవది, ఉత్తమ్ కుమార్‌రెడ్డిగారు ఇంకోకమాట చెప్పారు. బచావత్ అవార్డ్ ప్రకారం శ్రీశైలం ఎమ్‌డిడిఎల్ 830గానే ఉండాలని చెప్పారు. Yes, I agree with that. కానీ when Sri Y.S. Rajasekhara Reddy was the Chief Minister, the MDDL was made 850. అప్పుడు మీరు మంత్రిగా ఉన్నారు. ఈ విషయాలన్నీ మరచిపోయి సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి :- అధ్యక్షా, ఆయన ఈ విధంగా మాట్లాడడం కరెక్ట్‌కాదు. సీనియర్ అంటే గౌరవం ఇస్తాను. రాజశేఖర్‌రెడ్డిగారి టైమ్‌లో నేను మంత్రి కానే కాలేదు. నేను మంత్రికాదు. మీరు చంద్రబాబునాయుడి గారి టైమ్‌లో మంత్రిగా ఉన్నప్పుడు.. మీరేమన్నారు, మీరు మంత్రిగా ఉన్నారని అన్నారు.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

కడియం శ్రీహరిగారి మాటల్లో అసలు ఏ మాత్రం.. very unfortunate ,..... ఏనాడు కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత క్యాచ్‌మెంట్ ఏరియా ప్రకారం నీటి కేటాయింపులు చేయమని ఒక్కసారి కూడా కేసీఆర్ అడగలేదు.

2.00 మ.

(గౌరవ సభ్యులు శ్రీ టి. హరీష్‌రావు గారి నుండి అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మునుగోడు):- హరీష్‌రావు గారూ, కడియం శ్రీహరి గారికి ఇచ్చింది మెయిన్ స్పీకర్‌గా కాదు. అధ్యక్షా, నేను పదే పదే ఎందుకు అడుగుతున్నానంటే తర్వాత నేనే స్పీకర్‌ని. నేను గతంలో చెప్పాను, మళ్లీ చెబుతున్నాను. మా గౌరవ ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు, మా నీటిపారుదల శాఖామాత్యులు, మా సోదరులు వెంకట్‌రెడ్డి గారు, పొన్నం ప్రభాకర్‌గారు.. గత పదేళ్లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయం కంటే ఎక్కువగా ఈ పదేళ్ల కాలంలో కేసీఆర్ గారి టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ విధంగా అన్యాయం జరిగిందో మా ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు బ్రహ్మాండంగా కళ్లకు కట్టినట్లు ఇచ్చిన ప్రజంటేషన్ ప్రజల్లోకి పోయింది. ఇప్పటికైనా వాళ్లు చేసిన తప్పులను ఒప్పుకోవాలి. కుటుంబ దాహం కోసం, అధికార దాహం కోసం, అవినీతి కోసం వై.ఎస్. జగన్‌తో ఒప్పందం కుదుర్చుకొని, బీఆర్ఎస్ అనే పార్టీ పెట్టి ఎంపి సీట్లతో నేను ప్రధానమంత్రి కావాలి, నా కొడుకుని ఇక్కడ ముఖ్యమంత్రిని చేయాలనే ఒక దుర్మార్గమైన ఆలోచనతో తెలంగాణ ప్రజలకు అన్యాయం చేసిన మాట వాస్తవం. ఈరోజు మా గౌరవ మంత్రివర్యులు మీకు క్లియర్‌గా చెప్పిండు. మీకు దురాలోచన పుట్టింది. అధికారం పర్మినెంట్‌గా మాదే, ఇక ఎవరూ రారు.. మీరు ఏనాడైతే బీఆర్ఎస్ అని పార్టీ పెట్టి 'తెలంగాణ' అనే పదం తొలగించారో, తెలంగాణ ప్రజలతో ఉన్న పేగు బంధం తెగిపోయింది, మీ పని కతమైపోయింది. ఎందుకు అధ్యక్షా, ఏం మాటలు అవీ? నోటికొచ్చినట్లు అబద్ధాలాడుతున్నారు. నల్గొండ జిల్లాకు పోరు సభ చేస్తానని వస్తున్నడు. ఈరోజు నల్గొండ జిల్లాలో పోరు సభ అని పెట్టారు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- మీకు గంటన్నర సేపు మాట్లాడానికి అవకాశమిచ్చాను. మీరు మళ్లీ సభను తప్పుదోవ పట్టించే కార్యక్రమం చేస్తున్నారు. వారు మాట్లాడిన తర్వాత అవకాశం ఇస్తాను, కూర్చోండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- అయితే మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి గారు ఈరోజు సభకు వచ్చారా? ఆయన సభకు జనాలను సమీకరించేందుకు, ఊరూరికి పోయి సభకు రమ్మని జనాలను బతిమిలాడుతున్నాడు. అరె, ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు చెంప చెల్లుమనేటట్లు మీకు సమాధానం చెప్పారు. ఏమని చెప్పారు, 11 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించారు. 12 వ స్థానం సూర్యాపేటలో కూడా నైతిక విజయం మాదే. గత పదేళ్ల కాలంలో మీ స్వార్థం కోసం కాంట్రాక్టులు గాని, కృష్ణానీటి మీద ఆధారపడిన నల్గొండ జిల్లాను అన్యాయం చేసినందుకు నల్గొండ జిల్లా ప్రజలు ఇవ్వాళ తీర్పిచ్చారు. వారందరూ బాధలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత, గత ప్రభుత్వ హయాంలో తెలంగాణకు ఏ విధంగా అన్యాయం చేశారో అవన్నీ ఈరోజు ప్రజలకు చెబుతుంటే జీర్ణించుకోలేక హరీష్‌రావు గారు... అధ్యక్షా, హరీష్‌రావు గారి గురించి నేను ఇంకొక మాట చెబుతాను. మొన్న సభలో కూడా చెప్పాను. మళ్లీ చెబుతున్నా. ఈయనకు మేనమామ సాలు వచ్చింది. అంటే, కేసీఆర్ గారి జుట్టులోకెళ్లి వెళ్లిండు అబద్ధాలాడుటలో. మామను మించిన అల్లుడు. నిజాలను అబద్ధాలు చేసుటలో.. ప్రతీ మాట అబద్ధం అధ్యక్షా. పదేళ్ల పాలనలో ప్రాజెక్టుల పేరు మీద, రీడిజైన్ పేరు మీద వారికి ఇష్టమొచ్చినట్లు కాంట్రాక్టులు ఇచ్చి లక్షల కోట్ల అప్పు చేసిన చరిత్ర వాళ్లది. వీళ్లు ఏమన్నరు, తెలంగాణ ప్రజల కలలను సాకారం చేస్తామన్నారు. కాని ఏం సాకారం చేయలేదు. బెల్టు షాపులను పెట్టి తాగుబోతుల తెలంగాణ చేశారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రూ.7 లక్షల

కోట్లు అప్పులమయం చేశారు. ఏం మాట్లాడుతున్నారు మీరు? తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.

(అంతరాయం)

తెలంగాణ కోసం కొట్లాడింది ఎవరు అధ్యక్షా? పార్లమెంట్ సభ్యులమైన నేను, పొన్నం ప్రభాకర్ గారు కొట్లాడి పార్లమెంటులో బిల్లు పాస్ చేసి తెలంగాణ తీసుకొచ్చినాం. ఈయన తెలంగాణ కోసం చావు నోట్లో తలకాయ పెట్టినా అంటాడు. వంద మంది, వెయ్యి మంది చనిపోయారు గాని కేసీఆర్ గారి కుటుంబంలో ఎవరికైనా కాలికి దెబ్బైనా తాకిందా? ఇంత గీత పడ్డదా? కాని అమాయకులను పొట్టన పెట్టుకున్న చరిత్ర వీళ్లది. తెలంగాణ తెచ్చింది మేము కాంగ్రెస్ పార్టీ ఎంపిలము, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అధ్యక్షా.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- ఎల్.ఏ. మినిస్టర్ గారూ, ప్లీజ్..

శ్రీ డి. శ్రీధర్ బాబు :- నేను గౌరవ స్పీకర్ గారిని కోరుతున్నాను, ఇది మన రాష్ట్రానికి సంబంధించిన ప్రధానమైన అంశం. మూడు ప్రధానమైన అంశాలపైన వారు మాతోని ఏకీభవిస్తున్నారా, లేదా అని ఇప్పుడే డెప్యూటీ చీఫ్ మినిస్టర్ గారు అడగడం జరిగింది. బిజెపి పార్టీ మాట్లాడేది ఉంది, కమ్యూనిస్టు పార్టీకి సంబంధించి మాట్లాడేది ఉంది. బిఆర్ఎస్ వాళ్లు కంక్లూడ్ చేశారు, అయిపోయింది. నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను, హరీష్‌రావు గారిని కూడా కోరుతున్నాను. పూర్తి స్థాయిలో వారి అభిప్రాయాలను మొత్తం హౌస్ విన్నది. సింపుల్ తీర్మానమండీ. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా నీటివనరులకు సంబంధించి వారు సపోర్ట్ చేస్తామన్నారా, లేదా అనే క్లారిటీ వారిపరంగా ఉన్నప్పుడు ఇంకేమి అవసరం లేదు. చెప్పేదంతా చెప్పారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారు పెట్టిన తీర్మానానికి సంబంధించి సంపూర్ణ మద్దతు మీ పరంగా ఉన్నదనుకుంటూ, మళ్లా ఇంకేదో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నేను ఇప్పటికైనా చెబుతున్నాను. నేను ప్రతిపక్షాలను కోరుతున్నాను, మీరు ఒక నిమిషంలో కంక్లూడ్ చేయండి. ఎందుకంటే, బిజెపి, కమ్యూనిస్టు పార్టీలకు సంబంధించి అలాగే ఎంఐఎం సోదరులున్నారు. ఈ తీర్మానం విషయంలో వారి అభిప్రాయం కూడా తీసుకోవలసిన అవసరముంటది. ఇది ప్రజాస్వామికమైన ప్రభుత్వం. అందుకోసమే మేము వారిని కోరుతున్నాం కంక్లూడ్ చేయమని.

శ్రీ టి. హరీష్ రావు :- శ్రీధర్‌బాబు గారూ, మీరు చెప్పడం బాగుంది గాని ఎన్నిసార్లు మీరు మినిస్టర్‌గా లేచారు? మీరు లేచి ఏదో ఒక టాపిక్ మాట్లాడి సబ్జెక్టును డైవర్ట్ చేసి, నా ఫ్లోను కంటిన్యూ కాకుండా చేసి, చెప్పాల్సిన విషయాన్ని చెప్పకుండా చేసి మీరు ఇట్లా అడ్డుకోవడం కరెక్టు కాదు నెం1. నెం.2 – Sir, at least I require15 minutes. నేను రాష్ట్రానికి ఉపయోగపడేదే చెబుతా. గౌరవనీయులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు..

మిస్టర్ స్పీకర్ :- హరీష్‌రావు గారూ, ఒక్క నిమిషం. ఎన్నిసార్లు మంత్రులు డిస్టర్బ్ చేసినా కూడా మీరు మాట్లాడటానికి 45 నిమిషాల టైమ్ ఫిక్స్ అయి ఉన్నది. కాని మీరు గంటన్నరదాకా మాట్లాడారు. 5 నిమిషాల్లో కంక్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు :- సార్, ఏ పార్టీకి ఎంత సమయమిస్తరో ఫైనల్ అలోకేషన్ చేయండి.

మిస్టర్ స్పీకర్ :- నా దగ్గర సమాచారమున్నది.

శ్రీ టి. హరీష్ రావు :- ఎక్కడ సార్, 39 మంది ఉన్న పార్టీకి ఇదా సార్? 45 నిమిషాలు ఉంటదా సార్?

(గౌరవ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారి నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- రాజగోపాల్ రెడ్డి గారూ, ప్లీజ్. హరీష్ రావు గారూ, ఒక గంట సభ నడుస్తే కాంగ్రెస్‌కు 32 నిమిషాలు మాట్లాడే సమయం కేటాయించబడుతుంది. మీకు 20 నిమిషాల సమయం కేటాయించబడుతుంది. సభ రెండు గంటలు నడుస్తే, 64 నిమిషాలు అధికార పక్షానికి కేటాయించవలసి వస్తుంది, మీకు 39 నిమిషాలు. కాని ఈరోజు నడిచిన మూడు గంటల్లో మధ్యలో మాట్లాడిన మంత్రుల సమయం తీయంగా గంటన్నర మీరే మాట్లాడారు. ఇప్పుడు 5 నిమిషాల్లో కంక్లూడ్ చేయండి ప్లీజ్. అధికార పక్షం అడిగిన మూడు అంశాలకు మీరు సమ్మతమా, కాదా? అది చెప్పండి. ఏమైనా వేరే అభిప్రాయముంటే చెప్పండి.

SRI T. HARISH RAO:- Speaker Sir, my humble submission is దయచేసి ఒక 15 నిమిషాలు ఇయ్యాలి ఒకటి. రెండు – వాళ్లు లేటుగా అయినా కనీసం అంగీకరించి ఈ తీర్మానం రూపంలో ముందుకు వచ్చినందుకు మేము స్వాగతిస్తున్నామని మూడుసార్లు చెప్పినా. తప్పని ఒప్పుకున్నారు. రెండు మీటింగులలో అక్కడ బోర్డుకు

అప్పజెప్పుతామని ఒప్పుకొని ఇప్పుడు నల్గొండ సభ దెబ్బకి ఇవ్వాళ పెట్టినందుకు చాలా సంతోషం, దాన్ని స్వాగతిస్తాం. ఇకపోతే, గౌరవనీయులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు...

మిస్టర్ స్పీకర్ :- కంక్లూడ్ చేయండి, 5 minutes.

SRI T. HARISH RAO:- 15 minutes Sir, నేను చాలా ముఖ్యమైన విషయాలు చెప్పాలి. ఒకటి – ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు చాలా సీనియర్ సభ్యులు, గతంలో కూడా మంత్రిగా పని చేశారు. వారు ఏం చెప్పే ప్రయత్నం చేశారంటే, నేను పోలేదు కదా మీటింగుకు, నేను సంతకం పెట్టలేదు అంటుండూ. అసలు గవర్నమెంట్ ఎట్లా పని చేస్తది అధ్యక్షా? ఇంటర్నేషనల్ అగ్రిమెంట్లు జరిగినా, రాష్ట్రాల మధ్య అగ్రిమెంట్లు జరిగినా సంతకాలు పెట్టేది హెచ్ఓడి పెడతాడు లేకపోతే సెక్రటరే పెడతాడు తప్ప మంత్రులు పోయి సంతకాలు పెట్టేదో, మంత్రులు పోయి మీటింగులు అటెండ్ చేసేది ఉండదు. ఆ విషయం ఒకసారి వారు తెలుసుకుంటే మంచిది. బేసికల్లి ఈ నీటి కేటాయింపులు ఎట్లా జరుగుతాయి? ఈ పంపకాలు ఎట్లా జరుగుతాయి? సెక్షన్ – 3 మనకు..

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

వారు ప్రశ్నించారు. ఈ నీటి కేటాయింపుల కోసం చాలా ముఖ్యమైన విషయం, రాష్ట్రానికి పనికొచ్చేది చెబుతున్నాను నేను. రాష్ట్రానికి ఉపయోగపడే విషయాన్ని నేను చెప్పే ప్రయత్నం చేస్తున్నాను.

(గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారి నుండి అంతరాయం)

విక్రమార్కన్న, నువ్వు చాలా సీనియర్. అరె.. అరె.. అరె.. ఎన్నిసార్లు లేస్తరు సార్?

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- సార్, హరీష్‌రావు గారు ఇరిగేషన్ శాఖ మంత్రిగా చేశారు. ఒకవేళ ఇరిగేషన్ మీద మాట్లాడాలనుకుంటే ఒక రోజు షార్ట్ డిస్కషన్ తీసుకుందాం, తప్పనిసరిగా వాటన్నింటి మీద మాట్లాడుదాం. కాని ఇప్పుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు పెట్టిన రిజల్యూషన్‌లో ఈ మూడు అంశాల గురించి మేము చాలా స్పష్టంగా అడిగాము. ఇంత ప్రధానమైన అంశం. గతంలో వాళ్లు చేసిన తప్పులన్నీ సరి చేయడానికి మంత్రిగారు ఒక తీర్మానం పెట్టారు. దానికి మీరు సంపూర్ణమైన మద్దతు ఇస్తారా లేదా చెప్పండి నెంబర్ 1.

2.10 మ. ఇంత పెద్ద అంశం మీద చర్చ జరుగుతుంటే, తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే నీళ్ల కోసమైతే, ఇంత పవిత్రమైన సభలో చర్చ జరిగి ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఢిల్లీకి పంపిద్దామంటే ప్రధాన ప్రతిపక్షనాయకుడు ఇక్కడకు వచ్చి తీర్మానానికి సంపూర్ణమద్దతు ఇవ్వడానికి ఈ శాసనసభకు హాజరుకాకుండా రేపు నల్గొండ జిల్లాకు వెళతారట.. చెప్పాల్సిందే ఇక్కడ, ఇక్కడకు రాకుండా ఎక్కడో బయటకు వెళుతా అంటే ఎలా? శాసనసభకు వారు రావాలనేది రెండవ అంశం. మూడవది స్మితాసబర్వాల్ గారు రాసిన లేఖ కరెక్టా కాదా? వారు రాసిన దానిని మీరు ఒప్పుకొని పొరపాటైందని చెప్పండి. పోతిరెడ్డిపాడు గురించి ఎవరు మొదలు పెట్టారు ఎందుకు మొదలు పెట్టారు, అనే అంశాలన్నీ షార్ట్ డిస్కషన్ తీసుకుందాం మాట్లాడుకుందాం. ఇప్పుడు ఈ తీర్మానానికి మద్దతు ఇస్తున్నారా లేదా చెప్పి ముగించాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, దయచేసి మీరు అయిదు నిమిషాలలో కంప్లీట్ చేయండి. మీరు సీనియర్ శాసనసభ్యులు, గౌరవ శాసనసభ్యులు కాబట్టి నేను మైక్ కట్ చేస్తే బాగుండదు. దయచేసి అయిదు నిమిషాలలో ముగించండి.

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, నేను ఒక్క నిమిషం మాట్లాడితే మంత్రులు పది నిమిషాలు మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- మీరు ఆ విధంగా మాట్లాడించే విధంగా చేస్తున్నారు. ఆ విధంగా చేయకండి.

శ్రీ టి.హరీష్ రావు:- దయచేసి ప్రభుత్వం కొంచెం ఓపికతో, సంయమనంతో వింటే రాష్ట్రానికి మేలు జరుగుతుంది. గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి, పోతిరెడ్డిపాడు గురించి అనేక విషయాలు మా బీఆర్ఎస్ ప్రభుత్వం మీద స్వీపింగ్ రిమార్క్స్ చేశారు. వాటిని క్లారిఫై చేసి, రాష్ట్రానికి ఉపయోగపడే విధంగాచెప్పాల్సిన బాధ్యత మా పైన ఉన్నది. మీరేమో కేవలం తీర్మానానికి కన్‌ఫైన్ అవ్వమని అంటున్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డిగారు ఇచ్చిన ప్రజెంటేషన్‌లో

తీర్మానానికి కన్ఫైన్ కాలేదు కదా? వారు మొత్తం ప్రజెంటేషన్‌లో శ్రీశైలం, పోతిరెడ్డిపాడు అన్ని అంశాలను చూపించారు. అందులో ఒకటి నేను గవర్నమెంటుకు ఉపయోగపడేది, రెండు వారు కొన్ని సత్యదూరమైన విషయాలు చెప్పారు దానిని రెక్టిఫై చేయాల్సిన బాధ్యత మా పై ఉంటుంది. దయచేసి సమయం ఇవ్వండి. గౌరవనీయులైన సభానాయకులు బయట మాట్లాడుతూ ఏమన్నారంటే, కేఆర్ఎంబి మీద చర్చ పెడుతాము. రెండురోజులైనా మాట్లాడుదాము. మేము మైకు కట్ చేయము. మీరు ఎన్ని గంటలైనా మాట్లాడవచ్చని అన్నారు. ఇక్కడ నిమిషనిమిషానికి మీకు మైకే కట్ చేయమని అన్నారు. దయచేసి పదిహేను నిమిషాలు సమయం ఇవ్వండి.

గౌరవనీయులు ఉత్తమ్‌కుమార్ రెడ్డికి నా మనవి ఏంటంటే, తెలంగాణలో గత పదేండ్లలో చాలా కష్టపడి ఒక ట్రిబ్యునల్‌ను మనం తెచ్చుకోగలిగాము. వాస్తవానికి రాష్ట్రం ఏర్పడిన తరువాత ఒక నెల లోపల 2014 జూన్ 2న మనకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే 2014 జులై 14వ రోజు కేంద్రప్రభుత్వం దగ్గరకు స్వయంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వెళ్లి మీరు వెంటనే కృష్ణానదీ జలాలను పునఃపంపిణి చేయండి, దానికి ట్రిబ్యునల్‌ను కాన్‌స్టిట్యూట్ చేయండి , సెక్షన్-3 ప్రకారం ఇది మా రాష్ట్రానికి సంబంధించి హక్కు అని, ఒక నెల రోజుల్లోనే కేంద్రప్రభుత్వం దగ్గరకు వెళ్లి కృష్ణానదీ జలాల పునఃపంపిణీ కోసం సెక్షన్-3 క్రింద లెటరు పెట్టాము. అంటే That is our commitment. అయితే కేంద్రప్రభుత్వం దాదాపు సంవత్సరంన్నర కాలం అయినా పట్టించుకోకపోతే, కేంద్రం నిర్ణయం తీసుకోకపోతే భారతప్రభుత్వ పార్లమెంటు చట్టంలో ఏముందంటే.. ఏదైనా ఒక రాష్ట్రం నదీ జలాల పంపిణీ విషయంలో గానీ, డిస్ప్యూట్ విషయంలో గానీ కేంద్రప్రభుత్వానికి వస్తే ఎడాదిలోగా పరిష్కరించాలి లేదా దానిని ట్రిబ్యునల్‌కు రెఫర్ చేయాలని ఉంది. సంవత్సరంన్నర అయిన కేంద్రప్రభుత్వం స్పందించకపోతే ఆ రోజు మేము సుప్రీంకోర్టుకు వెళ్లాము. సుప్రీంకోర్టులో సీరియస్‌గా pursue చేశాము. తరువాత రెండవ అపెక్స్ కమిటీ సమావేశంలో షెకావత్ మంత్రిగారి దగ్గర గట్టిగా కేసీఆర్‌గారు వాదిస్తే మీరు సుప్రీంకోర్టులో కేసు విత్‌డ్రా చేసుకోండి. తప్పకుండా నేను దానిని ట్రిబ్యునల్‌కు రెఫర్ చేస్తానని వారు హామీ ఇచ్చారు. వారి మీద ఉన్న గౌరవంతో, హామీతో సుప్రీమ్‌కోర్టులో కేసు విత్‌డ్రా చేసుకొని తిరిగి మళ్లీ సెక్షను 3 క్రింద కేంద్రప్రభుత్వం దగ్గర పిటిషన్ పెట్టాము. దాని మీద సరే ఉత్తరప్రత్యుత్తరములు జరిగాయి, ఎన్ని సార్లు కష్టపడ్డామనేది ఇందులో దాదాపు 35నుంచి 45 లెటర్లు కేంద్రప్రభుత్వానికి కృష్ణా నదీ జలాలల్లో ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేయాలి. అది జరగాలంటే సెక్షన్ 3 క్రింద ట్రిబ్యునల్‌కు రెఫర్ కావాలి. సుమారు ఎనిమిది, తొమ్మిదేళ్ల నిరంతర ప్రయత్నం తర్వాత మొన్న ఈ మధ్య కాలంలో కేంద్రప్రభుత్వం 06.10.2023 ట్రిబ్యునల్‌ని కానిస్టిట్యూట్ చేస్తూ వారు గెజిట్ పబ్లికేషన్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు మనకు నిజంగా ఈ సమస్యకు ఒక పరిష్కారం దొరికింది. ఇప్పుడు ఈ ట్రిబ్యునల్ ముందు.. ఇందులో చాలా స్పష్టంగా చెప్పారు. 811టిఎమ్‌సిలు ఫ్లస్ మన కెడబ్ల్యూడిటి-2లో అదనంగా ఇచ్చిన నీళ్లు తర్వాత పట్టిసీమకు మళ్లించడం ద్వారా వచ్చిన 45టిఎమ్‌సిలు వీటన్నింటిని కూడా ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేయడండని చెప్పి కేంద్రప్రభుత్వం ట్రిబ్యునల్‌ను కాన్సిట్యూట్ చేసింది. Now we got the order. ఇప్పుడు మీరు ఈ తీర్మానంలో ఇంకొకటి పెట్టండి. ఈ ట్రిబ్యునల్‌ను కానిస్టిట్యూట్ చేశారు కదా, మన దేశంలో ట్రిబ్యునల్ అంటే 20ఏండ్లు నడుస్తుంది. ఇప్పుడున్న ప్రస్తుత బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 2004 సంవత్సరంలో ప్రారంభమైతే ఇది 2024 సంవత్సరం అంటే 20ఏండ్లుగా అదే ట్రిబ్యునల్ కొనసాగుతున్నది. My request through you Sir, to the Government is... ఇప్పుడు ఈ తీర్మానంలో ఏమని పెట్టడంటే, ట్రిబ్యునల్‌ని కానిస్టిట్యూట్ చేశారు. ఇప్పుడు ఈ ట్రిబ్యునల్ ద్వారా ఏ ప్రాజెక్టుకు ఎన్ని నీళ్ల కేటాయింపులు.. మనకు ఇంటర్నేషన్ లా ఉన్నదని ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు చెప్పారు. I don't want to repeat. పరివాహక ప్రాంతం ఆధారంగా, కరువు ప్రాంతం ఆధారంగా మనకు ఆ సాగుభూమి లభ్యత ఆధారంగా నీటికేటాయింపులు జరగాలి. ఇప్పుడు మనం ఇందులో పెడదాము. ఈ ట్రిబ్యునల్‌కు ఒక stipulated time అని ఒక ఆరు నెలలు పెట్టి, ఆరు నెలల్లోగా ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేయండని చెప్పి ఇదే తీర్మానంలో దాన్ని కూడా యాడ్ చేసి కేంద్రప్రభుత్వానికి పంపిస్తే మన రాష్ట్రానికి మేలు జరుగుతుంది. ఇందులో రాజకీయమేమి లేదు. ఆలస్యమైనా కేంద్రప్రభుత్వం కష్టపడితే తొమ్మిదేళ్ల తర్వాత ట్రిబ్యునల్ ఇచ్చింది కనుక మనకు నిజంగా ఇప్పుడు ..... రాయలసీమకు ఏదైతే హక్కు లేని ప్రాంతానికి నీళ్లు

తీసుకొనిపోతున్నారో అది ఆగాలంటే ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు జరగాలి. Now we got an opportunity. ఇప్పుడు ట్రిబ్యునల్ కాన్స్టిట్యూట్ అయింది. దానికి టైమ్ ఫ్రేమ్ పెట్టి నీళ్లు ప్రాజెక్టుల వారీగా కేటాయించేటట్లు చేయాలి. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కూడా మంచి మెరుగైన వాదనలు వినిపించగలిగితే తప్పకుండా మన నీటి కేటాయింపులు పెరిగే అవకాశం ఉంది. ఈ తీర్మానంలో దీనిని పొందుపరచడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి గౌరవ మంత్రిగారు కొన్ని స్వీపింగ్ రిమార్క్స్ చేశారు. దయచేసి నేను ఒకటి కోరుతున్నాను. పంచభక్ష పరమాన్నాలను పెట్టారని ఒకాయన అంటారు.

శ్రీ డి.శ్రీధర్ బాబు :- నేను ఏమి చెబుతున్నానంటే, మీకు కావాలంటే we will have short discussion. తీర్మానం పైన మీరు ఒక అభిప్రాయాన్ని తెలియజేశారు. మీరు ఇంతకు ముందు ట్రిబ్యునల్ విషయంలో సలహా ఇచ్చారు. స్పష్టంగా ఇప్పుడు ప్రభుత్వం తన స్వంత అభిప్రాయాలను చెప్పలేదు. గౌరవ మంత్రిగారు వాస్తవాలను చూపించారు. మీరు చేసిన తప్పిదాలను సరిచేయడానికి మేము తీర్మానం పెట్టాము. మీరు మద్దతు ఇస్తారా లేదా స్పష్టంగా మరోసారి చెప్పండి. తీర్మానం లేదు వదిలేద్దామంటే ఊరుకుందాము. మీరు ఊరుకోండి. ఈరోజు మంత్రిగారు పెట్టిన తీర్మానం గురించి చెప్పమంటే మళ్లీ తిరిగి సబ్జెక్ట్‌లోకి వెళుతున్నారు. With your permission, we are open for any short discussion. మీరు ఎక్స్‌టెండ్ చేయండి. Short discussionలో కృష్ణానదీ జలాలపై, గోదావరి నదీ జలాలపై సంపూర్ణంగా మాట్లాడుదాము. ఈరోజు హరీష్‌రావుగారిని కోరుతున్నాను తీర్మానం వరకు మీరు లిమిట్ అయి దాని విషయంలో మీరు చెప్పిన అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొనే ముందుకు నడుద్దాము.

శ్రీ టి. హరీష్ రావు:- శ్రీధర్‌బాబుగారూ, మీరు తీర్మానం మాత్రమే పెట్టి ఉంటే మేము అక్కడి వరకే మాట్లాడే వాళ్లము. మీరు తీర్మానం పెడుతూ ప్రజెంటేషన్ పెట్టి మా మీద స్వీపింగ్ రిమార్క్స్ చేశారు. మీరు అన్ని విషయాలు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ విషయాలను కూడా తెచ్చి చూపించారు. మరి వాటన్నింటి మీద మేము మాట్లాడకపోతే ఎలా? రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ గురించి గౌరనీయులు మాట్లాడారు. కేసీఆర్‌గారు ఆయన ప్రాణం పోయినా పర్వాలేదు కానీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటే అంగీకరించే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. ఆరోజు వారు చెప్పింది ఏమంటే ప్రతి సంవత్సరం రెండువేల టిఎమ్‌సిలు సముద్రంలో కలుస్తున్నాయి, సముద్రంలో కలిసే గోదావరి నీళ్లు వీరు తీసుకొని పోవడానికి సహకరిస్తామని చెప్పారు. అంతే తప్ప మన రాష్ట్రప్రయోజనాలను దెబ్బతీయాలనో ఒక్క చుక్క నీళ్లు మన రాష్ట్ర హక్కును వదులుకొనో చెప్పిన సందర్భం లేదు. సముద్రంలో కలిసే గోదావరి నీళ్లను తీసుకొనిపోవడానికి కేసీఆర్‌గారు ఆరోజు ముందుకుపోయి వారికి అవకాశం ఇచ్చారు. అందులో తప్పకుండా మన ప్రయోజనం కూడా ఉంది. గోదావరి నీళ్లు వాళ్లు రాయలసీమకు తీసుకొనిపోతే ఈ కృష్ణానది నీళ్లను మనం ఎక్కువగా మహబూబ్‌నగర్‌కు, నల్గొండకు, సాగర్‌కు తెచ్చుకునే అవకాశం ఉంటుందని, అందుకే మనకు మేలు జరగాలంటే వాళ్లకు అక్కడ ప్రత్యామ్నాయంగా సముద్రంలో కలిసే నీళ్లు ఉన్నాయి అవి తీసుకొనిపోండి, ఆ నీళ్లు అటుపోతే ఆటోమెటిక్‌గా మనకు కృష్ణా నీళ్లు ఎక్కువగా రావడానికి ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించడానికి ఉపయోగపడుతుంది.

2.20 మ.

శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు (ఖమ్మం):- అధ్యక్షా, గోదావరి జలాలు శ్రీశైలంలోని మన భూ భాగంలో ఉన్నాయి. 92వేల క్యూసెక్కులకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఫ్లడ్‌లైట్స్ పెట్టి గడిచిన ఐదేండ్లలో వాళ్లు ఎన్ని కోట్ల రూపాయల పని చేశారు, ఎన్ని రోజులు పనిచేశారు, మనం స్టేలు తెచ్చుకున్నా మన ప్రభుత్వం అభ్యంతరం చెప్పినా కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పనులు జరిపిస్తూ ఉంటే, గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చేందుకు మేము ఒప్పుకున్నామనే మాట అర్థరహితం, ఇప్పటికీ ఆత్మవంచన చేసుకోవద్దు, సముద్రంలో కలిసే మాట వాస్తవం. ఆంధ్రప్రదేశ్ గోదావరి నదిపై కట్టే పోలవరం ప్రాజెక్టులో 80 టిఎమ్‌సి డైవర్షన్‌లో తెలంగాణకు వచ్చే 45 టిఎమ్‌సిల నీళ్లు కూడా మనకు రాలేదు. గడిచిన అయిదు సంవత్సరాలుగా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ 92వేల క్యూసెక్కులకు పనులు జరుగుతుంటే, మనం గోదావరి జలాలను ఇవ్వడానికి ఒప్పుకున్నామంటే మన దగ్గర సమావేశం జరిగిన తరువాతనే పనులు మొదలు పెట్టారు, టెండర్లు పిలిచారు, మనం మాట్లాడలేదు. గత అయిదు సంవత్సరాలలోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు జరిగాయి,

అంతకుముందు అయిదు సంవత్సరాలలో ముచ్చుమర్రి, మల్యాల ప్రాజెక్టుల పనులు జరిగాయి. దాని ద్వారా మన కృష్ణా జలాలు ఆంధ్రప్రదేశ్ పోతుంటే మాట్లాడలేని వాళ్లు, గోదావరి జలాలను ఇవ్వడానికి ఒప్పుకున్నామని అంటున్నారు, గోదావరి జలాలు శ్రీశైలానికి వచ్చేది ఎప్పుడు? శ్రీశైలం నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు పోయేది ఎప్పుడు? టెండర్లను పిలిచింది ఎప్పుడు? పనులు చేసింది ఎప్పుడు? ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారు? ఫ్లడ్ లైట్స్‌తో రేయింబవళ్లు పనులు జరుగుతుంటే గత ఐదేండ్లుగా ఆంధ్రప్రదేశ్‌తో మాట్లాడలేదు, పోలవరంలో మనకు వచ్చే 45 టిఎమ్‌సి నీళ్లనే తీసుకోలేకపోయినప్పుడు రేపు ఊహించని విధంగా గోదావరి జలాలను శ్రీశైలం ద్వారా తీసుకొని వెళుతుంటే మాట్లాడకుండా ఉంటే మంచిది కాదు. అందుకే ఇప్పుడు రేవంత్‌రెడ్డి గారి అధ్యక్షతన ఈ రోజు తీర్మానం పెట్టింది ఎందుకు? తెలంగాణ నీళ్లకోసమే పుట్టింది, మనం నీళ్లకోసమే పోరాటం చేశాము, కాంగ్రెస్ అధిష్టానం నీళ్లకోసమే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది, ఆ నీళ్లను ఇప్పుడైనా సమర్థవంతంగా వాడుకునేందుకు ప్రయత్నం చేయాలని ఈ ప్రభుత్వం అగుడుతుంటే గతంలో జరిగిన వాటిని మళ్లీ తవ్వుకొని తెలంగాణ రాష్ట్రానికి ఇంకా అన్యాయం చేసే పద్ధతి మంచిది కాదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారు మీరు దయచేసి రెండు నిమిషాలలో ముగించండి, మీరు సబ్జెక్టు డీవియేట్ అవుతున్నారు.

శ్రీ టి. హరీష్ రావు:- నేను డీవియేట్ కాను సార్, మంత్రులు ప్రతి అయిదు నిమిషాలకొకరు లేచి నా ప్రసంగానికి అడ్డు తగులుతుంటే నన్ను ఏం చేయమని అంటారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము జీ.ఓ వచ్చింది తేది.05-05-2020 కానీ, జీ.ఓ రావడానికి ముందే పత్రికల్లో వార్తలు వస్తే తెలంగాణ ప్రభుత్వం తరపున 29 జనవరి, 2020 నాడే ఇట్లాంటి ప్రాజెక్టులు కంటెంప్లేట్ చేసే విధంగా వార్తలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీ.ఓ ఇవ్వడానికి ముందే దీన్ని ఆపండి అని కేంద్ర ప్రభుత్వానికి, కెఆర్ఎంబికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ తరువాత రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము మీద అనేక ప్రయత్నాలు చేశారు, దాన్ని ఆపడానికి తెలంగాణ ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తేది.05-05-2020నాడు జీ.ఓ ఇస్తే సరిగ్గా వారం రోజుల లోపల ఏడవ రోజు తేది.12-05-2020నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీ.ఓ ఇచ్చింది, దాన్ని వెంటనే నిలిపివేయాలి, ఇది ఇల్లీగల్ ప్రాజెక్టు అని తేది. 12-05-2020నాడు తెలంగాణ రాష్ట్ర స్పెషల్ సీఎస్, ఇరిగేషన్‌గారు కెఆర్ఎంబి ఛైర్మన్‌గారికి లేఖ రాసి ఆ ప్రాజెక్టును ఆపాలని చెప్పడం జరిగింది. ఆ తరువాత గౌరవనీయులు అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ గారు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ గారికి తేది.02-10-2020 నాడు లేఖ రాయడం జరిగింది.

"The illegal Pothireddypadu Head Regulator Project and its unauthorised expansion by Andhra Pradesh will irreversibly compromise the interests and rights of Telangana. Though the Rayalaseema Lift Irrigation Scheme was never sanctioned by any ....."

SRI N.UTTAM KUMAR REDDY:- Speaker Sir, the then Chief Minister was aware of the tendering process dates of Rayalaseema Lift Irrigation Scheme because the Engineer-in-Chief (ENC) here has written a letter to the KRMB. During the tendering process, both the Chief Ministers were invited by the Central Government for a video conference call. The Telangana Chief Minister found it convenient not to attend the meeting and asked for a postponement till the tendering process is over. హరీష్‌రావు గారు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము టెండరింగ్ పీరియడ్‌లోనే ఆనాటి తెలంగాణ ముఖ్యమంత్రి గారికి ఢిల్లీ నుంచి మినిస్ట్రీ ఆఫ్ వాటర్ రిసోర్సెస్ ఆహ్వానం పంపించింది. అది వీడియో కాల్, ఎవరూ ఎక్కడికీ పోనవసరంలేదు, ఇంటి నుంచే మాట్లాడాలి. ఆ రోజు మాకు అనుకూలంగా లేదని తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీగారు కేంద్రానికి లేఖ రాశారు.

(బీఆర్ఎస్ సభ్యులు శ్రీ హరీష్‌రావు గారి నుంచి అంతరాయం)

టెండర్ ప్రాసెస్‌లో మీ భాగస్వామ్యం ఉందని మీకు తెలుసు. టెండర్ ప్రాసెస్‌లో ఏం జరిగిందో మీకు తెలుసు. See beyond the point, we don't want to speak. ఆనాటి ముఖ్యమంత్రి గారి నాలెడ్జ్‌తోనే ఈ మీటింగ్ డేట్ పోస్ట్‌పోన్ చేయించడం జరిగింది, టెండర్ ప్రాసెస్ అయిపోయింది, అగ్రిమెంట్ అయిపోయింది, ఆ తరువాతనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిగింది.

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, ఇప్పుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఏదో ఒక రకంగా మాపై బురద జల్లే తాపత్రయంతో మాట్లాడుతున్నట్లు కనిపిస్తోంది. మా కమిట్మెంట్ ఏంటనేది కెసిఆర్ గారు స్వయంగా కేంద్ర జలశక్తి మంత్రికి రాసిన లెటర్ చూస్తే అర్థమవుతుంది. ఇది దానికంటే ముందే తేది.02-10-2020కి రాసిన లెటర్ 'The Andhra Pradesh Government has proposed to lift 3 tmc per day from the bottom of Srisailam reservoir and transport it to the Pennar and adjoining basins vide G.O.No.23. Andhra Pradesh has gone ahead with the finalization of tenders for that work despite our strong objections and the orders given by KRMB not to proceed with the project. It has also issued additional administrative sanction amounting to approximately Rs.24,000 crore. In these circumstances, we would like to request you to kindly direct Andhra Pradesh Government to immediately stop these diversions as any addition is being illegal and also severely detrimental to projects sanctioned to the Telangana Region by the erstwhile combined State. The Government of India must take immediate and effective action to stop further diversion of Krishna water through Potireddypadu'. ఇంత స్పష్టంగా కెసిఆర్‌గారు దీన్ని ఆపండి అని కేంద్ర జలశక్తి మంత్రి గారికి రాసిన లేఖ. అంతేకాకుండా ఆ తరువాత జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కూడా ఇంత స్పష్టంగా ఈ ప్రాజెక్టును అపోజ్ చేశారో ఒకసారి అపెక్స్ కమిటీ మీటింగ్‌మినిట్స్ చదివి వినిపిస్తాను. In May 2020, Andhra Pradesh has started Rayalaseema Lift Irrigation and Potireddypadu expansion on river Krishna for which Telangana has objected. He also stated that...

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ఈ రెండూ ఉన్నాయి సార్, ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు చాలా స్పష్టంగా చెప్పారు. వారు ఎంత స్పష్టంగా చెప్పారంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి టెండర్లు పిలిచే సమయంలోనే ఆ టెండర్ డేట్ అయిపోయేంత వరకు అపెక్స్ కమిటీ మీటింగ్‌కు పోకుండా వారికి అనుకూలంగా ఉండడం కోసం ఒక లేఖ రాసారు. ఆ లేఖ, ఆనాటి చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ గారు dated: 30-07-2020 'With reference to your letter under reference cited, I have briefed the Chief Minister, the Hon'ble Chief Minister has expressed his inconvenience to attend the proposed second meeting of the Apex Council on 5.8.2020, due to prior commitments. It is therefore, requested to kindly convene the meeting after 20th August, 2020. టెండర్లకు ఆఖరి తేదీ 10-08-2020 టిఆర్ఎస్ నాయకులు ఏమని అడిగారు, 10-08-2020 అయిపోయేంతవరకు ఈ డేట్‌ను పొడగించమని అడిగారు. It is therefore requested to kindly convene the meeting after 20th, August, 2020.

ఈ మీటింగ్ 10వ తారీఖున అయిపోతుంది, ఆ తరువాత 20వ తేదీ తరువాత మీటింగ్ పెడితే ఏమైనా చేసుకోవచ్చనే ఉద్దేశంతో కావాలనే టెండర్ అగ్రిమెంటు సమయం ముగుస్తుంది, ఆ సమావేశం ముగిసిన తరువాత మీటింగ్ పెట్టమని చెప్పడం కోసం రాసిన లేఖ. ఇంత స్పష్టంగా ఆనాడు....

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

Yes, Tender date కూడా నేను చెబుతున్నాను, టెండర్ చివరి తేది.10-08-2020. కెసిఆర్‌గారు మీటింగ్ ఎప్పుడు పెట్టమని అడిగారు, 20 ఆగస్టు, 2020నాడు అంటే పది రోజుల తరువాత సమావేశం ఏర్పాటు చేయమని అడిగారు. ఇది చిన్న పిల్లవాడికి అయినా అర్థమవుతుంది, ఈ టెండర్ లోపలే మీటింగ్ పెడతాను. ఆ తరువాత మరో విషయమేమంటే అది వీడియో కాన్ఫరెన్స్ మాత్రమే బయటకు పోయేది కూడా కాదు. ఇంట్లోనే టీ.వీలు, మొబైల్ ఫోన్లల్లో కూడా మాట్లాడవచ్చు, దానికి ప్రియర్ కమిట్మెంట్స్ కారణంగా చూపించారు. నాకు తెలిసి ఈ రాష్ట్రానికి కృష్ణా నది జలాల కంటే ఇంకా దానికన్నా పెద్ద ప్రియర్ కమిట్మెంట్స్ ఇంక ఏం ఉంటాయని అడుగుతున్నాను. నీళ్ల కోసమే కదా రాష్ట్రాన్ని తెచ్చుకుంది, అంత ముఖ్యమైన కృష్ణా నది జలాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అని పాక్క పెట్టి సంగమేశ్వరం దగ్గర పనులు మొదలు పెట్టి నీళ్లను తీసుకొని పోతుంటే దానికి సంబంధించిన అంశాలు అపెక్స్ కమిటీలో మాట్లాడి, దాన్ని ఆపడానికి మీటింగ్ పెట్టి కేంద్రం పిలిస్తే ఆ టెండరు టైం అయ్యేంత వరకు మీటింగ్ పోస్టుపోన్ చేయండని, నేను రానని చెప్పిన ముఖ్యమంత్రి గారికి సంబంధించిన చీఫ్ సెక్రటరీ గారు రాసిన లేఖ, ఇంతకన్నా

ఏం కావాలి? ఈ రాష్ట్రానికి గత పాలకులు చేసిన అన్యాయం కృష్ణా నది జలాలకు సంబంధించిన వారు చేసిన తప్పులను సరి చేయడానికి నెల రోజుల నుంచి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చస్తున్నారు.

2.30 మ. మీరు చేసిన తప్పులన్నింటిని సరిచేయడానికి మా ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు నెల రోజుల నుంచి చస్తున్నారు. ఆ తప్పిదాలన్నింటిని సరిచేయడం కోసం ఈరోజు సభలో తీర్మానం పెట్టి గత ప్రభుత్వం చేసిన ఎన్ని తప్పులనైనా సరిచేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం, దయచేసి సభకు వచ్చి మద్ధతివ్వాల్సిందిగా కోరితే ఈ ప్రతిపక్ష నాయకుడేమో సభకు రాడు. మరొక్కసారి నేను విజ్ఞప్తి చేసేదేమంటే దయచేసి ఇప్పటికైనా మా ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు ప్రవేశపెట్టిన తీర్మానానికి ప్రధాన ప్రతిపక్షం మద్ధతునిచ్చి నీళ్ల కోసం మీరు పోరాటాలు చెయ్యండి, మా ప్రభుత్వ హయాంలో ఏమైనా తప్పిదాలు జరిగితే అయిపోయిందేదో అయిపోయింది, సరి చేసుకుంటాం, మా మద్ధతు ఇస్తామని చెబుతారా లేదా అనేది గౌరవ సభ్యుడిని క్లారిటీ ఇచ్చి కూర్చోమనండి.

శ్రీ టి. హరీష్ రావుః- అధ్యక్షా, చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నట్లుగా ఈ ప్రభుత్వం పరిస్థితి ఉన్నది. అక్కడేమో ప్రాజెక్టులను అప్పజెప్పుతామని సంతకాలు పెట్టొచ్చి ఇప్పుడేమో నానా తంటాలు పడుతున్నారు. గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు ఇప్పుడు ఇంత మాట్లాడుతున్నారు గతంలో పోతిరెడ్డిపాడు ప్రాజెక్టును తేది.19-12-2005నాడు జి.ఓ.నెం.233 ద్వారా పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు పాక్క పెద్దగ చేస్తూ 44వేల క్యూసెక్కులకు ఆరోజు పెంచినప్పుడు వీరందరు ఎందుకు నోర్లు మూసుకున్నారండీ? ఈ రాష్ట్రానికి ఇంత పెద్ద అన్యాయం జరుగుతుంటే ఆరోజు ఏమి చేశారు? నేను చెబుతున్నది అసెంబ్లీ రికార్డు..

మిస్టర్ స్పీకర్ఃు- హరీష్‌రావు గారూ, నేను మీకు మాట్లాడేందుకు చాలా సమయం ఇచ్చినప్పటికీ మీరు డీవియేట్ అవుతున్నారు. మీరు కంక్లూడ్ చేస్తానంటే ఒకటి, రెండు నిమిషాల్లో కంక్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావుః- అధ్యక్షా, ఆరోజు పోతిరెడ్డిపాడు గురించి పేగులు తెగేవరకు కొట్లాడింది మేము. ఈ సభలో 40 రోజులు సభను స్తంభింపజేశాము. ప్రతిరోజు వాయిదా ప్రతిపాదననిచ్చి పోతిరెడ్డిపాడు కోసం మేం కొట్లాడితే ఆనాటి సభలో సభ్యులుగా ఉన్నవాళ్లు ఇప్పుడు మంత్రులుగా ఉన్నారు, ఆరోజు పెదవులు మూసుకున్నది వీరు. ఆరోజు పోతిరెడ్డిపాడు కోసం పేగులు తెగేవరకు కొట్లాడింది మేము. అదే విధంగా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో కూడా అనుమానాలు, అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు.. రాయలసీమ లిఫ్ట ఇరిగేషన్ మీద కూడా ఈ ప్రభుత్వం గ్రీన్ ట్రైబ్యునల్‌కు వెళ్లి స్టే ఆర్డర్ తెచ్చేవరకు మేం వెంటపడ్డాం, కేంద్ర ప్రభుత్వానికి, కెఆర్ఎంబికి చెప్పాం, ఎన్‌జిటికి వెళ్లి ఆ పనులు ఆపే విధంగా స్టే కూడా తీసుకొచ్చాము. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం యొక్క హక్కులకు భంగం కలుగుతుంటే ఏరోజు కూడా కాంప్రమైజ్ అయ్యే ప్రశ్ననే ఉత్పన్నం కాదు, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అనవసరంగా అపోహలు సృష్టించి సభను తప్పుదోవ పట్టించొద్దని, ఈరోజు సభలో ప్రవేశపెట్టిన తీర్మానంలో ఆరు నెలల స్టిప్యులేటెడ్ టైంలో ట్రైబ్యునల్ నీటి పంపకాలు ప్రాజెక్టులవారీగా చేయాలని సూచన చేశాను. కాబట్టి దానిని తీర్మానంలో యాడ్ చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డిఃు- అధ్యక్షా, నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరేదేమంటే.....

మిస్టర్ స్పీకర్ఃు- మహేశ్వర్ రెడ్డి గారూ, ఒక నిమిషం కూర్చోండి. మంత్రిగారూ మాట్లాడండి.

శ్రీ జూపల్లి కృష్ణారావుఃు- అధ్యక్షా, హరీష్‌రావు గారు మాట్లాడింది మొత్తం విన్న తరువాత ఎలా ఉన్నదంటే ఆపరేషన్ సక్సెస్, పేషంట్ డైడ్ అన్నట్లుగా ఉన్నది. రీ ఆర్గనైజేషన్ యాక్టులో ప్రధానమైన అంశం వాటర్‌కు సంబంధించి .....

మిస్టర్ స్పీకర్ఃు- మంత్రిగారూ, మీకు లాస్టుకు మాట్లాడే అవకాశం ఇస్తాను.

శ్రీ జూపల్లి కృష్ణారావుఃు- అధ్యక్షా, నాకొక పది నిమిషాలు మాట్లాడే అవకాశాన్ని చివరికైనా ఇవ్వండి. ఎందుకంటే చాలా ముఖ్యమైన అంశాలు మాట్లాడాల్సి ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ఃు- మంత్రిగారూ, తప్పకుండా ఇస్తాను. మహేశ్వర్ రెడ్డి గారూ మాట్లాడండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి (నిర్మల్):- అధ్యక్షా, మీద్వారా నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరేదేమంటే దయచేసి గత ప్రభుత్వం చేసిన తప్పులు గాని గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని గాని కప్పి పుచ్చుకోవడానికి వారు చేస్తున్నటువంటి ఒక నాటకంలో భాగంగా ఈరోజు కెఆర్ఎంబికి అప్పగించొద్దని వారు చేస్తున్న ఒక నాటకంలో దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారు పడొద్దని నేను కోరుతున్నాను. 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత తెలంగాణ రాష్ట్రంలో ఏ నీటికోసమైతే తెలంగాణ రాష్ట్రం వచ్చిందో ఆ నీటికి ఇప్పుడే ప్రభుత్వం చూపించినటువంటి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కానివ్వండి లేదంటే మన దగ్గరున్న డేటా ప్రకారం కానివ్వండి కొన్ని వందల టిఎంసిల నీటిని తరలించుకొని పోతుంటే కూడా కెసిఆర్ గారు గమ్మున ఉండి 2016 సంవత్సరంలో కెసిఆర్ గారు స్వయంగా ఆరోజు ముఖ్యమంత్రి హోదాలో సంతకం పెట్టి చంద్రబాబు నాయుడు గారేమో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి హోదాలో సంతకం పెట్టి తెలంగాణ రాష్ట్రానికి 299 టిఎంసిలు సరిపోతాయని ఒప్పుకొని తెలంగాణకు నష్టం చేస్తే, తెలంగాణకు అన్యాయం చేస్తే ఈ తెలంగాణ రాష్ట్రం గడచిన పది సంవత్సరాల నుంచి అదే 299 టిఎంసిలకు కన్ఫైన్ అవుతున్నదనే మాట వాస్తవమని సభ్యులకు తెలుసు. కెఆర్ఎంబి ఎందుకు వద్దనుకుంటున్నారో ఈ సభకు చెప్పాల్సిన అవసరం ఉన్నది. దాదాపు 15 అవుట్‌లెట్స్ ఆంధ్ర ప్రాంతంలోని సరిహద్దుల్లో ఉన్నప్పుడు వారు నీటిని తరలించుకొని పోతుంటే ఆపే శక్తి మనకు లేనప్పుడు మనం చేయగలిగింది ఏందని నేను అడుగుతున్నాను. ఒకవైపు ఈరోజు కూడా ఆ 15 అవుట్‌లెట్స్ ఉన్న ఆంధ్ర ప్రాంతంలో వాటిని ప్రభుత్వం కంట్రోల్‌లోకి తీసుకొని అక్కడి ప్రభుత్వం సిఆర్‌పిఎఫ్ పోలీసు బలగాలను పెట్టుకొని నీటిని తరలించుకుపోతుంటే ఆపే శక్తి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేనప్పుడు కేంద్రం ఇంటర్‌వీన్ కావాల్సిన అవసరమున్నది. ఇలాంటి పరిస్థితులలో కేంద్రాన్ని ఇంటర్‌వీన్ చేసి కెఆర్ఎంబి ద్వారా దీనిని కంట్రోల్ చేయాల్సిన అవసరం మన మీద ఉన్నదని చెబుతున్నాను.

1956 యాక్టు ప్రకారం బచావత్ ట్రైబ్యునల్ ఇచ్చిన ఎన్‌బ్లాక్ 811 టిఎంసిల నీటిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన తెలంగాణ రాష్ట్రానికి 299 టిఎంసిల నీటిని మాత్రమే తీసుకొని 512 టిఎంసిల నీటిని ఆంధ్ర ప్రాంతం వాళ్లు తరలించుకుపోయిన మాట వాస్తవం. అక్కడ అన్యాయం జరిగిందనే కదా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం జరిగింది? తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని జరిగిన పోరాటంలో తెలంగాణకు ఛాంపియన్ అని చెప్పుకునే కెసిఆర్ గారు అదే డాక్యుమెంటు మీద సంతకం చేసి గడచిన 8 సంవత్సరాలుగా ఇదే 299 టిఎంసిల నీళ్లకు ఎందుకు కన్ఫైన్ అయ్యారో చెప్పాల్సిన బాధ్యత కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం మీద ఉన్నది.

నేను అడిగేదేమంటే 811 టిఎంసిలు కాకుండా ఒకవేళ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను విభజించిన టైంలో రీఆర్గనైజేషన్‌లో జరిగిన ఒకే ఒక తప్పు 2014 యాక్టులో ఎగ్జిస్టింగ్ ట్రైబ్యునల్ ఇచ్చినటువంటి అవార్డులను కంటిన్యూ చేయాలని, ఎగ్జిస్టింగ్ ట్రైబ్యునలే కంటిన్యూ అవుతుందని చెప్పారు. కాబట్టే ఈరోజు 1956 యాక్టు చెల్లకుండా 2014 యాక్టు చెల్లడం వల్లనే కదా ఈరోజు మనకు నష్టం జరిగింది. ఒకవేళ 1956 యాక్టు ప్రకారం అయి ఉంటే whenever there is a re-organization of the State కొత్తగా మనకు మన వాటా అడిగే అధికారం ఉండేది. యాభై శాతం వాటా తీసుకునే అధికారం మనకు ఉండేది. కానీ 1956 యాక్టును 2014 యాక్టు సూపర్‌సీడ్ చేసిన తరువాత 2014 యాక్టు ప్రకారం ఈరోజు మళ్లీ 299 టిఎంసిలకే మనం కన్ఫైన్ అయ్యే దుస్థితి మనకు వచ్చింది. ముఖ్యమంత్రి హోదాలో కెసిఆర్ గారు కొత్త ట్రైబ్యునల్ కావాలని కోర్టును ఆశ్రయించారు. స్పెషల్ లీవ్ పిటిషన్‌లో ఏడు సంవత్సరాలు వారు కోర్టులో కేసు మీద నిలబడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఒకటే అడిగింది. మీరు కేసు విత్‌డ్రా చేసుకుంటే తప్పనిసరిగా దీని మీద మేం కొత్త రెఫరెన్స్ ఇస్తామని చెప్పింది. కానీ మొండిగా ఏడు సంవత్సరాలు కోర్టులో కేసు విత్‌డ్రా చేసుకోకుండా సడన్‌గా 2022 సంవత్సరంలో కేసు విత్‌డ్రా చేసుకున్నారు.

2.40 మ. అధ్యక్షా, 2022లో విత్‌డ్రా చేసుకున్నారు. 2022లో విత్‌డ్రా చేసుకున్న తరువాత కేంద్ర ప్రభుత్వం 06-10-2023వ రోజు new terms of reference కింద పబ్లిష్ చేస్తూ ఉంది. ఇదే 2014లో చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ఒకవేళ కెసిఆర్ గారు 2014లో ఈ నిర్ణయం తీసుకొని ఉంటే, ఈ దుస్థితి వచ్చేది కాదు. కేవలం వారి మిత్రుడో, వారి సహచరుడు

అయినటువంటి జగన్‌మోహన్ రెడ్డి గారికి న్యాయం చేయడానికో, లేదంటే ఆంధ్ర ప్రాంతంలో ప్రాజెక్టులు నిర్మిస్తున్నటువంటి ఆస్థాన గుత్తేదారు అయినటువంటి కృష్ణారెడ్డి గారికి న్యాయం చేయడానికో, పగలు-రాత్రి నెలల పాటు, సంవత్సరాల పాటు వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులు అక్కడ నడుస్తూ ఉంటే దానిని ఆపడానికి ఏరోజు కూడా చర్య తీసుకోనటువంటి వ్యక్తి కెసిఆర్ గారు. టెండర్ నోటీస్ వచ్చినప్పుడు అపెక్స్ కౌన్సిల్ పిలిస్తే కూడా పోస్ట్‌పోన్‌మెంటు అడిగారు తప్ప, అక్కడికి వెళ్లి దానిని ఆపే ప్రయత్నం చేయలేదని అంటేనే వారి చిత్తశుద్ధి ఏపాటిదో దీనిని బట్టి అర్థం అవుతుంది.

2014 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం రీఆర్గనైజేషన్‌లో చేసిన తప్పిదం గానీ, నష్టం గానీ, కెసిఆర్ చేసిన నష్టం వల్ల తెలంగాణ రాష్ట్రానికి భారీ నష్టం జరిగిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అలాగే ఇప్పుడే చాలా అంశాలు మన దృష్టికి వచ్చాయి. ఎక్కడైతే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి ప్రతిరోజు ఎనిమిది టిఎంసిలు దోచుకుపోతూ ఉంటే గత ప్రభుత్వం ఎందుకు ఊరుకున్నది, ప్రస్తుత ప్రభుత్వం ఏమి చర్య తీసుకోబోతున్నది అని అడుగుతున్నాను. నాగార్జున సాగర్ మీద ఉన్నటువంటి 15 అవుట్‌లెట్స్ గానీ, పోతిరెడ్డిపాడు వద్ద ఉన్న హెడ్ రెగ్యులేటర్ నుండి వెళ్లే నీటిని ఆపి ఈ రాష్ట్రానికి ఏ రకంగా మేలు చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను. 2016లో చంద్రబాబు నాయుడు గారు మరియు చంద్రశేఖర్ రావు గారు కలిసి ఏర్పాటు చేసుకున్న సమావేశపు మినట్స్‌ని పరిశీలిస్తే ఇద్దరు కూడా ఆ నీటి వంపకాలకు ఒప్పుకొనే ఇవన్నీ కూడా జరిగినట్లు మనకు చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. సంబంధిత మినట్స్ వివరాలు కూడా మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి పంపిస్తాను.

అదేవిధంగా, కొత్త ప్రభుత్వం ఏర్పడినాక 17.01.2024న వ్రాసిన లేఖను ఇప్పుడే గౌరవ సభ్యులు హరీష్ రావు గారు కోట్ చేయడం జరిగింది. కెఆర్ఎంబికి ఇవ్వడానికి ఒప్పుకున్నట్లుగా అందులో ఉన్నట్లుగా చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారి కార్యాలయం నుండి 27.01.2024నాడు వ్రాసిన లేఖలో కూడా కెఆర్ఎంబికి అప్పగిస్తలేము అని చెప్పడం లేదు. Terms and Conditions పైననే డిమాండ్ చేస్తున్నారు. జనవరి 27న కెఆర్ఎంబికి అప్పగిస్తా అని చెప్పని ముఖ్యమంత్రి గారి మైండ్‌సెట్ సడన్‌గా ఈరోజు ఎందుకు చేంజ్ అయిందో నాకైతే అర్థం కావడం లేదు. అంతేకాకుండా ఫిబ్రవరి 1వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు రెండు గంటలపాటు సమావేశం అయినట్లుగా నాకున్న సమాచారం. అది అధికారిక సమావేశమా, క్యాజువల్‌గా సమావేశమయ్యారా తెలియదు. అందులో చాలా అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లుగా, అందులో ముఖ్యమంత్రి గారు కన్విన్స్ అయినట్లుగా నాకున్నటువంటి సమాచారం. కానీ, ఎందుకో ఒకరెండు నెలలు వేచి చూద్దామని సడెన్‌గా ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నట్లుగా నాకున్న సమాచారం, దానికి సంబంధించిన minutes of the records కూడా ఉన్నాయి.

స్పష్టంగా సమస్య పరిష్కారం కావాలని, స్పష్టంగా సమస్యకు పరిష్కారం దొరుకుతుందని, కెఆర్ఎంబికి అప్పగిస్తే నష్టం లేదని బహుశా వారు భావించి ఉంటారని అనుకుంటున్నాను. దానిని నేను స్వాగతిస్తున్నాను. కానీ, సడన్‌గా ఈ తీర్మానం ప్రవేశపెట్టడానికి ఎందుకంత అర్జెన్సీ వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. ఇలా ఈ రెండు రాష్ట్రాల మధ్య ఈ dispute ఒడిసేది కాదు. ఇది కేవలం వారు ఎనిమిది సంవత్సరాలు ఇవ్వలేదు, మేము ఇచ్చామని వారు ఏమైనా తప్పు పడతారని అనుకుంటే, ఈరోజు కెఆర్ఎంబికి ఇస్తే నష్టమేందో, ఇవ్వకపోతే జరిగే లాభమేందో ప్రభుత్వం ఒకసారి బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఉంది.

కేవలం ఎనిమిది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని, మేము కెఆర్ఎంబికి అప్పజెప్పలేదని గొప్పలు చెప్పుకోవడం తప్ప, బిఆర్ఎస్ పార్టీకి మరోటి ఏమి లేదు. కానీ, ఎనిమిది సంవత్సరాలు ఈ రాష్ట్రానికి రావలసిన నీటిని ధారాదత్తం చేయడమే కాకుండా, అక్కడ ఉన్నటువంటి గుత్తేదారుల జేబులు నింపి, అక్కడ ఉన్నటువంటి వారి స్నేహితునితో మంచి మాట చేసుకోవడం కోసం మన నీటిని ధారాదత్తం చేసిన మాట వాస్తవం. గత ప్రభుత్వం చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి, కెఆర్ఎంబికి అప్పజెప్పలేదనే option తప్ప, వారికి మరోటి కనబడటం లేదు. కాబట్టి, ఈరోజు వారు డైవర్ట్ చేసే ప్రయత్నం చేస్తూ ఉన్నారు.

అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గాని, గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు సాగునీటి పారుదల శాఖా

మాత్యులు కలిసి ఏర్పాటు చేసుకున్న ఈ రెండు సమావేశాల్లో గానీ, ముఖ్యమంత్రి గారు కన్వీన్స్ అయి కెఆర్ఎంబికి అప్పగించడానికి వారి మంచి హృదయంతో ఆలోచన చేశారో లేదంటే రాష్ట్రానికి మేలు జరుగుతుందని ఆలోచించవచ్చు. కానీ, ఈరోజు ఎందుకు వెనకకు పోవాల్సి వస్తున్నది, కెఆర్ఎంబి వల్ల నష్టమేంది, ఎందుకు కెఆర్ఎంబికి వెళ్లలేకపోతున్నామనేది సభకు చెప్పాల్సిన అవసరముందని మీద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. అవుట్‌లెట్స్ తెలంగాణ ఆధీనంలో ఉన్నాయని ఏపి రీఆర్గనైజేషన్ యాక్ట్ చెబుతోంది. కానీ, టెరిటరీ మాత్రం ఆంధ్ర ప్రాంతంలో ఉంది. కాబట్టి, ఎంతవరకు మన కంట్రోల్‌లో ఉంటుందో ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. Similarly, శ్రీశైలం ప్రాజెక్టుకు కూడా అదే సమస్య ఉంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని అంతర్ రాష్ట్ర జల వివాదాలు తేలాలంటే, మేనేజ్‌మెంట్ బోర్డు ఉండడం వల్ల నష్టం ఏమున్నదో సభకు తెలియజేయాల్సిన అవసరముందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు పర్యటనకు అన్ని పార్టీల నాయకులను స్వాగతిస్తున్నానని గౌరవ ముఖ్యమంత్రి గారు తెలియజేయడం జరిగింది. శాసనసభ్యులు అంత సాంకేతిక నిపుణులేమి కాదు. కాబట్టి, వారంతా అక్కడికి వెళ్లడం వల్ల ఏదో పిక్‌నిక్ వెళ్లినట్లు ఉంటుంది తప్ప, మరోటేమీ లేదు. దాని బదులు సిబిఐకి అప్పగించడం వల్ల వాస్తవాలు ఏమిటో బయటకు వస్తాయని నేను భావిస్తున్నాను. ఎందుకంటే, వారు కూడా గతంలో సిబిఐకి అప్పగించాలని కోరారు. We are not giving it to KRMB, We are not giving it to KRMB అని గౌరవ మంత్రివర్యులు పదే, పదే మాట్లాడుతున్నారు. I need to understand and I need to know the reason why he is not inclined to give it to the KRMB? That is one of my major issues.

అంతే కాకుండా, new terms of reference కోసం 2023 అక్టోబర్‌లో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ నోటిఫికేషన్‌పై అఖిలపక్షంగా మనందరం వెళ్లి 50శాతం నీటి వాటా మనకు ఎందుకు రాదు అని అడుగుదాము. ఈ 50శాతం నీటి వాటా కొరకు కొత్త ట్రైబ్యునల్ వేస్తారా? అదే ట్రైబ్యునల్‌తో రీఆర్గనైజ్ చేస్తారా? ఎలా చేస్తారో ఆలోచించుకుందాం. లేదంటే, 2023 అక్టోబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్‌ను ఆధారం చేసుకొని మనకు రావాల్సిన 50 శాతం నీటి కేటాయింపును సాధించుకుందాం తప్ప, ఇలాంటి ట్రాప్‌లో పడి తెలంగాణ రాష్ట్రాన్ని stakeలో పెట్టినట్టపోవద్దని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి తెలియజేస్తున్నాను.

2.50 మ.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- ఈ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన new terms of reference క్రింద తప్పనిసరిగా మేము కృష్ణానదీ జలాలపై తెలంగాణ వాటా కోసం, హక్కుల కోసం పోరాడి సాధిస్తామని మనవి చేస్తున్నాను.

SRI A. MAHESHWAR REDDY:- I welcome the statement of Hon'ble Minister Uttamji. Sir, Central Government has been kind and Centre is ready to resolve this issue. In the meantime, I also request the Hon'ble Minister not to hasten the decision not handing over to KRMB. Let us wait for the new decision to come. Let all Parties go and meet Hon'ble Prime Minister. We will also represent on behalf of the State and definitely we will see to it that మన తెలంగాణకు న్యాయం జరగడానికి అందరం కలిసికట్టుగా ఒకటిగా మనం పోరాటం చేద్దాం కానీ దయచేసి ఇలాంటి ఆవేశాలకు వెళ్ళి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఒక అవకాశాన్ని పోగొట్టుకోవద్దని దయచేసి మీద్వారా నేను మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANGUTTA):- Hon'ble Speaker Sir, the Government has brought forward this Resolution on Krishna Water issue. I may point out that Krishna River Management Board and also Godavari River Management Board were created under the provisions of the A.P. Reorganisation Act enacted in Parliament by the UPA Government at the Centre. The objective of the River Board was for regulating water sharing between the two States i.e. Residuary Andhra Pradesh and Telangana. However, when the A.P. Reorganisation Bill was debated in Lok Sabha and later in the A.P. Legislative Assembly and Legislative Council, my party AIMIM had warned about the negative consequences of the formation of the two River Management Boards

and it is well placed in the records of the State Legislature. Sir, we had also cautioned about the Inter-State River Water Disputes that would arise mainly with regard to Krishna River Water sharing between Andhra Pradesh and Telangana but the concerns expressed by us were ignored and the then UPA Government at the Centre and the Congress Government in United A.P. piloted and approved the A.P. Reorganisation Act with all its flaws and controversial provisions. Not only this, there are many more. Thereafter in the discussion in the State Assembly on the Governor's Address, State Budget, Appropriation Bill and on Irrigation Demands for the Grants, every year in the last 10 years, we had repeatedly expressed our Party's view on these issues. Sir, now after 10 years, the Congress Party has realized the impact of these Inter-State River Disputes on Telangana and the new Government has brought this Resolution before the House. Sir, when the Notifications S.O. 2842E and 2843E were issued by the Ministry of Jal Sakthi, Government of India under the provisions of Sections 84 to 89 of the A.P. Reorganisation Act, 2014, we had discussed the impact of this Notification on Telangana at the meeting of the Public Accounts Committee held on 30th August, 2021 where my learned friend and Legislative Affairs Minister Mr. Sridhar Babu was also the Member and he is witness to that. Sir, the PAC which I had chaired, expressed deep concern over the issues viz. the Notification of Government of India, which adversely affected the interests of Telangana State in several ways. So, Hon'ble Panel Speaker Sir, firstly under the provisions of the Notification, the KRMB and GRMB were empowered to take over the jurisdiction, administration, operation, maintenance and regulation of all Major and Medium Irrigation Projects, including Dams, Power Houses, Canals, Pipelines in the two Rivers in the State. Sir, secondly, under the Notification, the completed and ongoing works unapproved projects on the two River systems would be subject to the appraisal and approval of the authorities concerned. The Notification also sought to put a stop on the ongoing works on unapproved projects as on the date of publication of the Notification until these are apprised and approved. Sir, this is a very serious issue. I was listening to the Presentation and was also seeing the Presentation made by the Hon'ble Minister Mr. Uttam Kumar Reddy Sahab and I also heard the Ex-Irrigation Minister and Finance Minister Mr. Harish Rao Sahab. But none has spoken about this. That is the reason I am just trying to speak on the issues which have not been spoken by anyone in this House. Sir, the Notification also sought to put a stop on all ongoing works on unapproved projects as on the date of publication of the Notification until these are apprised and approved. The Notification had also set a deadline of six months, the date of publication of the Notification for the State Government to obtain appraisal and approval of all the unapproved projects whether completed or ongoing if approvals are not obtained within the stipulated six months. This is very important. If approvals are not obtained within the stipulated six months, such completed unapproved projects would cease to operate. I would like the Hon'ble Minister to kindly give a clarification on these. Sir, there are 16 unapproved projects under KRMB and 10 under GRMB and these include four operational projects under KRMB and GRMB. Sir, I have the list of unapproved projects in Telangana State. Sir, here under Krishna Water Management Board, first is Srisailam Left Bank Canal, Intake tunnel, Structures and Nakkalagandi Reservoir and the second is Srisailam Left Bank Canal, additional 10 TMC intake and other works, Kalwakurthi Lift Irrigation Scheme Pump House and appurtenant works Kalwakurthi Lift Irrigation Scheme Additional 15 TMC Pump House and other works and so on. I have the complete list Sir. Under Godavari River Management Board, P.V. Narasimha Rao Kanthapalli Barrage, Kaleshwaram Project Additional One TMC, Pump House at Kannepalli and then balance work and also J. Chokkarao Lift Irrigation Scheme, Regulator Ramappa Lake. So, there is a list of these unapproved works. So, there are 16 unapproved projects under KRMB and 10 under GRMB and these include, 4 operational projects each under KRMB and GRMB. I would like to know what is the present status of these unapproved projects, including operational and ongoing and the outlay incurred on them so far and the allocation required for their completion. This is very important Sir because I have been asking this repeatedly for the last 10 years. But the Government never gave a clear answer to this.

3.00 సా. I hope that this government would give me the answer and once again I want to repeat my question. What is the present status of these unapproved projects including operational and ongoing and the outlay incurred on them so far and the allocation required for their completion and what would be the impact of these unapproved projects and what will happen if these projects are not approved? We know that a Tribunal has been constituted. So we can go to the Tribunal, we can file about an issue and can also resolve all the issues.

At the same time, another important thing is that the government needs to see whether the Tribunal will approve these unapproved projects or not and the amount spent on that will be recovered, how are we going to recover that? At the same time, the Notifications were to come into force with effect from 14th day of October, 2021. The KRMB and GRMB were expected to take over the administration, operation and maintenance regulation of operational irrigation projects, staff, plant machinery, equipment, stores, office premises and all records of operational projects on the two river systems would come under the jurisdiction of their respective Boards. Also, the Central Industrial Security Personnel would be deployed on security duty at the operational irrigation projects under the two River Boards.

The Public Accounts Committee, which I had chaired, had also noted that the Telangana Government made its plea before the Krishna Water Dispute Tribunal-II and KWDT-II, known as Brijesh Kumar Tribunal, for allocation of 771 TMC of Krishna waters for its in-basin drought prone area. I would like to remind my Hon'ble learned friend, Mr. D. Sridhar Babu that when we were discussing about all these issues in the Public Accounts Committee, the then Principal Secretary came on record and said that the government also never discussed so much as the way the Public Accounts Committee is discussing. We had shown our concern over this issue for which the Resolution is being moved. It is so unfortunate that in spite of showing our concern and also making it known to the officials that this is a very issue, it was not addressed. So, I welcome that the government has now moved a Resolution and on behalf of my Party, we would lend our full support and we welcome this move of moving this Resolution.

Sir, at the same time, the KRMB had allocated water for the water year 2020-21 in the ratio of 34:66 for the states of Telangana and Andhra Pradesh. However, for the water year 2021-22, the Telangana government had asked KRMB to allot water in 50:50 ratio to two states. Responding to our queries then and the concern of Public Accounts Committee meeting, the then Principal Secretary for Irrigation, i.e., Mr. Rajat Kumar had briefed us on the steps taken up by the Telangana government to protect its interest in the backdrop of the two Notifications issued by the Government of India.

Sir, I may also recall that the Telangana government had stoutly opposed the Andhra Pradesh governments move to take up the construction of Rayalaseema Lift Irrigation project for diversion of 59 TMC of water unauthorizedly from Krishna River. The Hon'ble Irrigation Minister, Mr. N. Uttam Kumar Reddy after moving the Resolution has given a detailed presentation on the issue which I have seen. He says that the then Telangana government has agreed to the grossly unfair ratio of water sharing between the two states i.e., 299 TMC to Telangana and 512 TMC to Andhra Pradesh out of 811 TMCs. The ratio works out to approximately 37:63 and to be more precise it is 36.86:63.14 for the states of Telangana and Andhra Pradesh. If I am wrong I may be corrected.

The previous government had sought sharing in 50:50 ratio but the KRMB gave its order ignoring the plea of Telangana state. The Irrigation Minister had referred to the incident which happened on the night of 29.11.2023 which was few hours before the polling for the Telangana Assembly, wherein the Andhra Pradesh government by sending Andhra Pradesh Special Police Personnel forcibly took over the control of the right side of the Nagarjuna Sagar Dam which was still under the control of Telangana State. Subsequently, the Central government stepped in and sent CRPF personnel to remove the Andhra Pradesh police.

We support the Government Resolution which resolves that the government of Telangana shall not hand over the control of common

projects of KRMB unless the conditions put forth by the state are fulfilled. So, the Resolution has spelt out the conditions of water sharing between two states on the basis of catchment area, drought prone area, basin population and cultivable area. Other conditions include that the in-basin needs shall be met first on priority as per Krishna Water Disputes Tribunal-I (KWDT-I). The key condition is that the State shall be permitted to carry over water to the next year as per Krishna Water Disputes Tribunal-I (KWDT-I). Another stipulation is that unauthorized construction of projects expansion, new components and diverting Krishna water to outside basin shall not permitted strictly unless it is approved by the Central Water Commission or Ministry of Resources.

Hon'ble Panel Speaker Sir, I may point out that the allocation of 811 TMC to both the states of Andhra Pradesh and Telangana together under the Krishna Water Disputes Tribunal-I (KWDT-I) includes the share of Krishna water to flow down from upstream Karnataka i.e., upper Krishna and Alamatti Dam into Jurala Project and thereafter to Srisailam and Nagarjuna Sagar. The share of 811 TMC also includes the water that flows into river Krishna from catchment area of river in the states of Telangana and Andhra Pradesh. Hence, if there is deficit of rainfall during monsoon in Maharashtra and Karnataka or in the catchment area of Telangana or Andhra Pradesh, we may face water crunch in Krishna, Nagarjuna Sagar or Srisailam dams.

Sir, Karnataka now proposes to build another dam upstream on the Tungabhadra River and the state of Andhra Pradesh is also keen to complete Rayalaseema Lift Irrigation Project on a war footing. I would like to know the reply of the Congress Government on the above two issues. We have to stop both these states from going ahead with these projects so as to protect the riparian interests of Telangana at any cost. Sir, we are talking about the water allocation as per the ratio stipulated by KRMB. I would like the Irrigation Minister to give us the data on the actual availability and utilization of Krishna water in both the states of Andhra Pradesh and Telangana.

Lastly, out of 811 TMC, 369 TMC i.e., 41% has to be self-generation of water in the catchment area of Andhra Pradesh and Telangana. We should not forget this. With these words, on behalf of my Party, I would support this Resolution and once again I would like to request that, now, as the Tribunal has been formed, let us get all the pending approvals and also let us get solved all the issue relating to the waters of Telangana.

تو آپ نے مجھے جو موقع دیا ہے،اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں اور میری پارٹی کی طرف سے میں حکومت کے Resolution کو support کرتا ہوں۔

3.10 సా. **SRI N. UTTAM KUMAR REDDY:-** I would like to give a preliminary reply to the Hon'ble Floor Leader of MIM, Sri Akbaruddin Owaisi. What you have expressed about unapproved projects is a matter of serious concern. The Gazette Notification was issued when I was a Member of Parliament and we had a detailed discussion in the Parliament also. It is also a matter of serious concern that projects which have been under construction for a fairly long time i.e., Srisailam Left Bank Canal, Kalwakurthy, Palamuru-Rangareddy, Dindi, Kanchanpally, J. ChokkaRao Project, Thummilla Nettempadu, Sita Rama Sagar, Bhaktha RamaDasu are all unapproved projects and significant funds have been spent on them.

As far as the progress and the way forward, Hon'ble Chief Minister and myself went to the Minister for Jal Shakti right after we sworn in the state of Telangana as Members of Legislative Assembly and we have specifically requested for hydrology clearance for these projects. The main issue in these projects was that there is no proper CWC clearance and water allocation. Whatever be the reasons, the earlier governments started the projects and spent a significant amount of money of own resources, mostly, because banks and financial institutions of any kind are unwilling to give loans for unapproved projects.

In fact, I had raised the issue in the Parliament also on how the Telangana and Andhra Pradesh governments have spent thousands of crores on unapproved projects. I will send you the exact figures concerning to those also. For projects like Palamuru-Rangareddy, the Central Minister has assured us that 45 TMC would be approved on fast track basis out of 90 TMC which we have applied to CWC. Projects like Kalwakurthy, Dindi and Nettempadu have been going on for some time

and since there is no water allocation, these projects come under unapproved list. We are definitely working on this. I will send you a detailed note about the funds spent and the funds which are yet to be spent.

As far as water allocation is concerned, the earlier government agreeing to a share of 299 TMC for Telangana and 512 TMC for Andhra Pradesh for which we totally disagree. I think the previous government has started off on wrong foot and have placed future claims also in jeopardy. Whatever be the excuse of the earlier government, it was a wrong way to go about it because we thought we should have started with a much higher claim for several years of their accepting 299 TMC and 512 TMC for the states of Telangana and Andhra Pradesh. From a couple of years they have started asking for the water share in ratio of 50:50. As rightly pointed out by you, if there is criterion in catchment area then we would have got more than 50% also. Now, I will also try to respond to you about Rayalaseema Lift Irrigation Scheme and the proposed Karnataka Project in Tungabhadra and we are bitterly opposing legally and in every way possible. Definitely, we will take it up seriously. Thank you.

శ్రీ కూనంనేని సాంబశివరావు(కొత్తగూడెం):- అధ్యక్షా, ఈ రోజు జరిగే చర్చకు సంబంధించి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీ ఆనాడు 11వేల క్యూసెక్‌లు ఉన్న దాన్ని 44వేలకు పెంచిన సందర్భంలోనే దీనికి బీజం పడింది. ముఖ్యంగా అప్పుడు రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. నాకు చాలా బాగా గుర్తు, ప్రధానంగా మన తెలంగాణ ప్రాంతంలో ఉన్న రైతులు, రైతుసంఘాలు చాలా ఆందోళనలు చేశారు. రాజకీయపార్టీలు కూడా భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేశాయి. అల్టిమేట్‌గా రాజశేఖర్‌రెడ్డిగారు అందరిని ఒప్పించేసి 44వేల క్యూసెక్‌లు తీసుకెళ్లే విధంగా ఒప్పందం చేసినట్లుగా నాకు గుర్తు ఉంది. అదే సందర్భంలో ఆ ప్రభుత్వంలో మొదట్లో 2004 సంవత్సరం ఎన్నికల్లో నాకు తెలిసి టిఆర్ఎస్ కూడా కాంగ్రెస్‌తో కలిసే ఉన్నది. కాంగ్రెస్, టిఆర్ఎస్ కలిసి అప్పటి ప్రభుత్వంలో హరీష్‌రావుగారు కూడా మంత్రిగా ఉన్నారో లేదో నాకు తెలియదు. పోతురెడ్డిపాడుకు సంబంధించి మాత్రం అప్పుడు కాంగ్రెస్, టిఆర్ఎస్ అందరూ కలిసే ఉన్నారు.

శ్రీ టి.హరీష్‌రావు (మైక్ లేకుండా):- నేను మంత్రిగా లేను, రిజైన్ చేశాను. పోతురెడ్డిపాడు జీ.ఓ వచ్చిననాడు నేను మంత్రిగా లేను. వారు బయట ప్రెస్ మీట్‌లో చెప్పింది తప్పు, సరిచేసుకోమనండి.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- మొత్తం మీద ప్రభుత్వంలో ఉన్నారు. అంటే మంత్రిగా రిజైన్ చేశారేమో.....

శ్రీ టి.హరీష్ రావు (మైక్ లేకుండా):- మంత్రిగా ఉంటేనే ప్రభుత్వంలో ఉన్నట్లు, ఆనాడు ప్రభుత్వంలో లేను.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- ఎమ్మెల్యేగా ఉన్నారా లేక అది కూడా రాజీనామా చేశారా?

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి (మైక్‌లేకుండా):- సాంబశివరావు గారూ, ఆ జి.ఓ. వచ్చినప్పుడు కేసీఆర్‌గారు ప్రభుత్వంలో ఉన్నారు. వాళ్లందరూ ఆరోజు భాగస్వాములే.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- అవును నాకు అది గుర్తు ఉంది. అంటే ఇంతకు ముందు అప్పుడు మీరే ఉన్నారు కదా, మీరే చేశారు కదా అని అంటుంటే అందుకని నేను కొద్దిగ గుర్తు చేస్తున్నాను. కేబినేట్‌లో లేకపోయినా మొత్తం మీద సెంట్రల్ గవర్నమెంటులో ఉన్నారు కదా.

శ్రీ టి.హరీష్ రావు (మైక్ లేకుండా):- అది ఢిల్లీ కదా, రాష్ట్రం కాదు కదా. తెలంగాణ అనే బ్రాడర్ కాజ్ కోసం.....

శ్రీ కూనంనేని సాంబశివరావు:- అక్కడ అప్పుడు అందరూ పలు రీజన్స్‌తో కన్వీనియంట్‌గానే చివరిగా 44వేల క్యూసెక్‌లకు సంబంధించి అంగీకరించారు. ఆ బ్యాగ్రౌండ్‌లోనే నేను అనుకుంటున్నాను. ఆ తర్వాత 2010ప్రాంతంలోనే ఇటు రాయలసీమ, పోతురెడ్డిపాడుకు సంబంధించి గొడవలు అప్పటికీ మొదలయ్యాయి. 2014 సంవత్సరంలో విభజన చట్టంలో ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు కృష్ణా, గోదావరి జలాలపైన వాటిని పర్యవేక్షణ చేయడం కోసం ఆనాడే 2014 విభజన చట్టంలోనే కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ పేరుతో, అటు గోదావరి రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ పేరుతో ఈ ప్రొవిజన్ పెట్టారు. అప్పుడు ఎందుకు వ్యతిరేకించలేదు. అప్పుడు సరే తెలంగాణ వస్తే చాలు అని అనుకున్నామా? భవిష్యత్తు ఊహించలేదా? ఆనాడే దాన్ని గట్టిగా వ్యతిరేకించి ఉంటే ..

ఇప్పుడు మనం ఏదైతే రెజల్యూషన్ పెట్టాలనుకుంటున్నామో 2014లో విభజన చట్టంలోనే పెట్టినప్పుడు దాన్ని ఎందుకు వ్యతిరేకించలేకపోయారనేది ఇవాళ మనం ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. గత పదేళ్లు అయిపోయింది. పదేళ్ల తర్వాత అందరూ చెప్పినట్లుగా ఆరోజు మన తెలంగాణ సాధనలో ప్రధాన నినాదం నీళ్లు, నియామకాలు, నిధులు. నీళ్లకు సంబంధించి పదేళ్ల నుంచి అనేక పద్ధతుల్లో బహిరంగంగానే తుపాకులు పట్టుకొని వస్తున్నారు, అలాగే ఇంకా దౌర్జన్యంగా తీసుకెళ్లిపోయారు. అప్పుడేమో రాజశేఖర్ రెడ్డిగారు ఒప్పించి తీసుకున్నారు. జగన్మోహన్‌రెడ్డిగారు 44వేల క్యూసెక్‌ల నుంచి ఒక్కసారే 94వేల క్యూసెక్‌లకు ఎలా తీసుకున్నారు? ఎవరు అనుమతిచ్చారు? అప్పుడు మనం ఏమి చేస్తున్నాము? ఎవరు అధికారంలో ఉన్నారు? ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నారు? ఇవన్నీ సమాధానం చెప్పుకోవాలి. ఇన్నేళ్లు మౌనంగా ఉండి.. వాస్తవంగా మేము అభ్యంతరం పెట్టాం, లెటర్లు పెట్టామని చెప్పి మిత్రులు చెబుతున్నారు. కానీ మీ లెటర్లు అభ్యంతరాలన్నీ కూడా inside activity, inside understanding. కానీ ప్రజల్లోకి వచ్చి మనం ఏ సమస్య మీద తెలంగాణను సాధించుకున్నామో దానికి అన్యాయం జరుగుతున్నప్పుడు ఆనాడు 44వేల క్యూసెక్‌లకే అంత హడావిడి చేశాము. ఏకంగా 94వేల క్యూసెక్‌లకు పోతురెడ్డిపాడు నుంచి తీసుకెళ్తుంటే అసలు ఏమైనా ఆందోళన జరిగిందా? ప్రభుత్వంలో ఉన్న వాళ్లు ప్రజలను సమాయత్తపరిచే విధంగా, చైతన్యపరిచే విధంగా ఏమైనా దెబ్బలాడారా? కేంద్రం దగ్గరకు వెళ్లి దెబ్బలాడారా? లేకపోతే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ సాన్నిహిత్యం కాకుండా ఆ ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రశ్నించారా? ఇవన్నీ చూస్తే అంతకు ముందు నీళ్లు, నియామకాలు, నిధులు అనేవి ఒక నినాదంగా అప్పటి వరకు తప్పితే ఆ తర్వాత సౌకర్యవంతంగా సౌలభ్యవంతంగా ఆ పదాలను మరచిపోయినట్లుగా నాకనిపిస్తున్నది.

అదే పద్ధతుల్లో రాయలసీమ లిఫ్ట్‌కి మూడు టిఎమ్‌సిలను ఒకసారి తీసుకెళితే ఏం చేశాము? దానిపైన ఇంతకు ముందు తుమ్మలగారు చెప్పినట్లుగా, చివరికి 60శాతం పనులు అయ్యాక మద్రాసు గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేసిన తర్వాత, ఆ గ్రీన్ ట్రిబ్యునల్ మ్యాన్డేట్ ఇచ్చిన తర్వాత మాత్రమే ఆగింది తప్పితే మన కృషి లేదు. మన వంతు దానికి సంబంధించి ఆపడానికి ప్రయత్నం చేయలేదు. అప్పటికే 60శాతం పనులు అయిపోయాయి. ఇలా అన్ని నేరాలు, నేరపూరితమైన మన ప్రవర్తన, లేకపోతే మన నిర్లక్ష్యం ఇవన్నీ కూడా దానికి బాధ్యత మనం వహించాల్సిన అవసరం ఉన్నది.

3.20 సా.

సరే, ఇప్పుడు ఎవరెవరం కొట్లాడుకుంటున్నాం? ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కాదు, తెలంగాణలో అటు ప్రభుత్వ పక్షం, ఇటు ప్రతి పక్షం దేనికోసం కొట్లాడుకుంటున్నాం? ఎందుకు కొట్లాడుకుంటున్నాం? ఇద్దరం కలిసి మన నీటిని తీసుకెళ్లే వాళ్లపైన కొట్లాడాల్సింది పోయి ఇప్పుడు ఇక్కడ కొట్లాడుకోవలసిన అవసరం లేదు. సరే ఇప్పుడు ఏదో ఒక సమస్య వచ్చింది. మొన్న సంతకం పెట్టారు. అధికారి పెట్టాడా, పెట్టలేదా అదొక భాగం. కాని దీనిలో చూస్తే వరుసగా తప్పులు ఉన్నాయి. ఒకటి – 2014లో ఒక తప్పు జరిగింది. అప్పుడు మనం ఫైట్ చేయలేదు. ఆ తర్వాత 2014 సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు ఫైట్ చేయలేదు. అదే ప్రభుత్వంలో రాయలసీమ లిఫ్ట్‌కి సంబంధించి ఫైట్ చేయలేదు. ఇదిలా ఉండగానే మరలా రూ.200కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. రూ.200కోట్లు ఎందుకు కేటాయించారు? కేటాయించి ఆ కండీషన్ ఒప్పుకుంటేనే ఖర్చు చేస్తాం అందుకే మేము ఖర్చు చేయలేదు అంటే కుదరదు. మీరు బడ్జెట్‌లో రూ.200కోట్లు కేటాయించారంటేనే ఈ బోర్డు మేనేజ్‌మెంట్‌కి అంగీకరించినట్లు. ఇవన్నీ తప్పులపైన తప్పులు, తప్పులపైన తప్పులు చేసి, ఇప్పుడు నిన్న ఎవరో సెక్రటరీ సంతకం పెట్టాడని చెప్పి, దీనినేదో మొత్తం ఈ కొత్త ప్రభుత్వం తాకట్టు పెట్టేస్తుంది అని ఇటువంటి పదాలు వాడకూడదనేది నేను సిన్సియర్‌గా చెబుతున్నాను. నాకేమి ఒకరి మీద ద్వేషం, ఇంకొకరి మీద ప్రేమ అనేది కాదు. పదేళ్లు అయిపోయింది కదా. పదేళ్లు అయిన తర్వాత పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న వాళ్లది బాధ్యత అవుతుందా, ప్రతిపక్షంలో ఉన్న వాళ్లది బాధ్యత అవుతుందా? పదేళ్ల నుంచి ఈ నీటిని తీసుకెళ్లినప్పుడు అప్పుడు మనం ప్రజా ఆందోళన ఎందుకు చేయలేకపోయాం? లేకపోతే కేంద్రం మీద ఎందుకు ఆందోళన చేయలేకపోయాం? ఇవన్నీ మనం చూడాల్సిన అవసరముంది అధ్యక్షా.

అసలు ఈ 50 – 50 శాతం డిమాండ్ ఎప్పుడు వచ్చింది? మొదట్లో రాలేదు. మొదట్లో ఆపరేషన్ అండర్‌స్టాండింగ్, లేకపోతే ఒక వర్కింగ్ అండర్‌స్టాండిగ్ పేరుతో మనం ఒప్పుకున్నాం. మనం 299 టిఎంసిల నీళ్లు, వాళ్లు 500 టిఎంసిల నీళ్లను వాడుకోవడానికి సంతకాలు ముఖ్యమంత్రుల స్థాయిలోనే జరిగింది. ప్రజల నుంచి ఎప్పుడైతే ఆందోళన వచ్చిందో అప్పుడు మాత్రమే 50 – 50 కావాలనే దానితో.. అంటే అప్పటికే మనం కేస్ వీగిపోయాం. అప్పుడు ఒక కండీషన్ పెట్టాల్సింది. అప్పుడున్న సౌలభ్యం ప్రకారంగా వాళ్లు ఇంత వాడుకుంటున్నారు, మనం ఇంత వాడుకుంటున్నాం కాబట్టి మాకు 50 – 50 వర్సంట్ అనే కండీషన్‌తో మేము సంతకం పెడుతున్నాం అని అప్పుడే పెట్టి ఉంటే బాగుండేది. అప్పుడేమో సంతకాలు పెట్టేసుకున్నాం. కొద్ది రోజులో తెలంగాణ ప్రజల్లో ఆందోళన వచ్చినాక మాకు 50 – 50 షేర్ కావాలని తర్వాత మనం అప్రోచ్ అయ్యాం. There itself we lost our case. ఈ విధంగా తప్పుల పైన తప్పులు ఎందుకు చేశారో నాకు తెలియదు. గతంలో అవన్నీ కూడా తప్పులు జరిగినాయి.

అలాగే అపెక్స్ కమిటీకి సంబంధించి ఇటు ఇద్దరు ముఖ్యమంత్రులు ఉంటారు, కేంద్రం నుంచి ఒక మంత్రి గారు ఉంటారు. అపెక్స్ కమిటీకి సంబంధించి ఫైనల్‌గా సిట్టింగ్ పైన సిట్టింగ్ జరగాలి. కాని ఆ విధంగా అవకాశమొచ్చినప్పుడు కూడా మీటింగులు జరుపకపోవడమనేది కూడా ఒక రాంగ్‌గా నేనైతే భావిస్తున్నాను. ఈ సిస్టం ఇలా కొనసాగితే మాత్రం మొత్తం 17, 18 రోజుల్లోనే పోతిరెడ్డిపాడుకి సంబంధించిన ఆరున్నర టిఎంసిల నీళ్లు, రాయలసీమ లిఫ్ట్‌కి సంబంధించిన 3 టిఎంసిల నీళ్లు ఇవన్నీ మొత్తంగా కలిపితే తొమ్మిదిన్నర టిఎంసిలు. వాళ్ల నీటి సౌలభ్యం ఎలా ఉంటుందంటే వాళ్లకు డైరెక్టుగా గ్రావిటీ పద్ధతుల్లోనే నీళ్లు వెళ్లిపోతుంటాయి. మనకు నీళ్లు రావు. అంటే 17, 18 రోజుల్లోనే నీళ్లన్నీ అటు వెళ్లిపోతాయి తెలంగాణకు నీళ్లు ఉండవు. అసలే కృష్ణా బేసిన్ కంపరేటివ్‌గా గోదావరి బేసిన్‌తో పోల్చుకుంటే నీళ్లు తక్కువ. తక్కువగా ఉన్న ఈ నీళ్లలో డైరెక్టుగా అంతకుముందు కర్ణాటకలో ఆల్మట్టిది కూడా పెద్ద గొడవ జరిగింది. ఆల్మట్టిలో దాదాపు 300 టిఎంసిల నీళ్లు నిలువ ఉండే విధంగా మన ప్రమేయం లేకుండానే కట్టేశారు.

ఈ మధ్యనే గిరిజాపూర్ అనేది ఇంకొకటి కట్టారు. ఇందాక మిత్రులు చెప్పినట్లుగా తుంగభద్ర మీద ఇంకొకటి కడుతున్నారు. అసలు ముందు మనకు నీళ్లు రావాలి కదా. కర్ణాటకలో వర్షాలు బాగా పడాలి వాళ్ల ఆల్మట్టి నిండాలి వాళ్లు కరెంటు ఉత్పత్తి చేసుకొని వదిలిన నీళ్లు మనకు రావాలి. అసలు వర్షాలే లేకపోతే? పైనుంచి నీళ్లే రావు. నీళ్లే వస్తే, ఆ వచ్చిన నీళ్లు కాస్త 17, 18, 20 రోజుల్లోనే మొత్తం రాయలసీమకు వెళ్లిపోతే, కింద ఉన్న మన తెలంగాణ పరిస్థితి ఏంటి? ఇది సామాన్యమైన విషయం కాదు. మహబూబ్‌నగర్ గాని, నల్గొండ గాని, మా ఖమ్మం జిల్లా గాని ఇవన్నీ కూడా పూర్తిగా ఎండిపోయే పరిస్థితులు ఇవ్వాళ ఉన్నాయి. ఇది తీవ్రమైనటువంటి ఇష్యూ. తీవ్రమైన ఈ విషయంలో మనం ఇప్పుడు ఘర్షణలు పెట్టుకోవడం వలన తప్పుడు సంకేతాలు పోతాయి. మనం కర్ణాటక చూశాం, మద్రాస్ చూశాం. వాళ్లు ఎప్పుడూ కూడా నీటి విషయం వచ్చేసరికి పార్టీలకు అతీతంగా అందరూ ఒక తాటిపై నిలబడే వాళ్లు. ఇవ్వాళ అన్నదమ్ములైనా సరే పక్కన ఉన్న నేల దగ్గర తగవులు పడుతున్నారు. కాని మనం తగవులు పడమని నేనేమి చెప్పను గాని మన నినాదమే నీళ్లు, నియామకాలు, నిధులైనప్పుడు ఈ నీళ్ల విషయంలో అన్యాయం జరుగుతున్నప్పుడు మనం ఖచ్చితంగా ఐక్యంగా ఉండి ఒక పోరాటం తీసుకెళ్లాలి. ఇప్పుడు మీది తప్పా, మాది తప్పా చర్చలు అయిపోయాయి. ఇక ఇంతటితో వదిలేద్దాం. వదిలేసి బయటికి వెళ్లేటప్పుడు అందరూ ఒక తీర్మానం మీద వెళ్లాలి. ఇప్పుడు కర్ణాటక మీద ఒక తీర్మానం చేస్తే మంచిది. తీర్మానం చేసి మళ్లీ అగ్రిమెంట్ అవుతుందనుకుంటే వేరే పద్ధతుల్లోనైనా రిప్రజెంట్ చేయాలి. పైనుంచి నీళ్లు రావాలి కదా. రాకపోతే మనమేమి చేయలేం. పైనుంచి నీళ్లు వచ్చినప్పుడు ఈ తగువులు వస్తాయి. ఈనాడు పైనుంచే నీళ్లు రాని పరిస్థితి ఉన్నది. కాబట్టి ఆ నీళ్లు ఎలా రావాలో ప్రయత్నం చేయాలి.

అంతిమంగా నేను కోరేదేమిటంటే, ఘర్షణలు పెట్టుకుంటే నీళ్లు రావు. ఒక రాష్ట్రం, మరొక రాష్ట్రం ఘర్షణలు పడితే.. మొన్న చివరికి ఇక్కడ సైన్యం దిగాల్సి వచ్చింది. అట్లాగే కర్ణాటక నుంచి మనకు నీళ్లు రావలసి ఉన్నా, ఇంకొక చోట నుంచి రావాలన్నా కేంద్రం నుంచి సహకారం కూడా కావాలి. కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుంటే మనకు ఉన్న నీటి హక్కులను మనం కోల్పోతాం. అందువలన కేంద్రంలో ఉన్నది బిజెపి

ప్రభుత్వమా, ఇంకొక ప్రభుత్వమా అనేది కాదు కాబట్టి కేంద్రంతో కూడా మనం సఖ్యతతో ఉండాల్సిందే. ఇక్కడ ఉన్న బిజెపి మిత్రులు కూడా ప్రయత్నం చేయాలి. Apex committee లో కేంద్ర మంత్రి కూడా ఉన్నారు. వాళ్లకి ఈ సమస్యను పరిష్కారం చేయాలనే ఒక మంచి ఆలోచన ఉండాలి. ఒకవేళ ఉండి ఉంటే ఈ పాటికి సమస్య పరిష్కారమయ్యేది. ఒకవేళ వాళ్ల నుంచి చొరవ ఉన్న, మన దగ్గర లేకుండా చెడగొట్టుకుంటే మనమేమి చేయలేము. అందవలన ఈ నీటికి సంబంధించి ఒక సామరస్య పద్ధతుల్లో చర్చల ద్వారా, సుహృద్భావ వాతావరణంలో మనం సాధించుకోవాలి తప్పితే ఘర్షణల వల్ల మాత్రం ఇంకా ఇంకా నష్టం జరుగుతుందని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

ఒక విషయం మీ దృష్టికి తీసుకురావాలి. ఇవ్వాళ ఇంత పెద్ద అంశం మీద చర్చ జరుగుతా ఉంది. నేను ఏదో జనరల్ నాలెడ్జ్‌తో మాట్లాడుతున్నాను గాని నాకు ఈ అజెండాకు సంబంధించి అవగాహన లేదు. మొన్న ఎప్పుడో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారు 12వ తారీఖున మాట్లాడితే బాగుంటుందని ఆరోజు చెప్పారు గాని నేను లేదేమో అనుకున్నాను, ఇవ్వాళ చూస్తే మనం బడ్జెట్ మీద మాట్లాడాల్సిన అంశమనేది ఉంది. ఇంతకుముందు ఒక రోజు ముందు బిజినెస్ షెడ్యూల్ పంపించేవాళ్లు. ఇవ్వాళ ఉదయమే వచ్చింది. బిజినెస్ షెడ్యూల్ చూస్తే ఇదేమి లేదు బడ్జెట్ మోషన్ మీద డిస్కషన్ అని ఉంది. ఇలా అయితే మాలాంటి వాళ్లకు కొద్దిగా ఇబ్బందవుతుంది. ఎందుకంటే అది చదవాలి, ఫుల్ ఫ్లెడ్జ్‌డ్‌గా దానిలో పార్టిసిపేట్ అవ్వాలి. మరి ఎక్కడ గ్యాప్ వస్తుందో సెక్రటరీ గారు కూడా తెలుసుకోవాలి. ఒకరోజు ముందు అజెండా రావాలి. ఒకవేళ బిఏసిలో నిర్ణయం కాలేదనుకోండి.. రాత్రి పదిన్నర గంటలకు బిజెపి మిత్రులు మహేశ్వర్ రెడ్డిగారికి చెప్పారు. నాకు అది కూడా రాలేదు. ఏమి రాకుండా సడెన్‌గా వచ్చి ఇటువంటి సీరియస్ అంశంపైన మాట్లాడాలంటే, ఏదో జనరల్ అవగాహనతో మాట్లాడుతున్నాను తప్పితే అన్‌ప్రిపేర్డ్‌గా వస్తే న్యాయం జరిగినట్లు కాదు. ఇటువంటి లోపాలు జరుగకుండా చూడాలని కోరుతూ, అంతిమంగా ఈ రిజల్యూషన్‌కి నేను మనస్ఫూర్తిగా మా పార్టీ తరఫు నుంచి మద్దతు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఇంకా ఇతర అంశాలపైన ఘర్షణల రూపంలో కాకుండా ఓవరాల్‌గా నీటికి సంబంధించిన అంశాలపైన ఒక రోజు చర్చ జరిపి, కృష్ణా జలాలకు సంబంధించి పైనుంచి మనకు ఏ విధంగా నష్టం జరుగుతుంది అని షార్ట్ డిస్కషన్ పెడతారా, టోటల్ వన్ డే పెడతారా, గోదావరి నుంచి ఎలా నష్టం జరుగుతుంది ఇటువంటివి అన్నీ అంశాల గురించి చర్చించి amicable solution వైపు వెళ్లి మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుంటే బాగుంటుందని కోరుకుంటూ, నేను మీకు నమస్కారాలు తెలియజేస్తూ, సెలవు.

3.30 సా.

శ్రీ జూపల్లి కృష్ణారావు (కొల్లాపూర్):- అధ్యక్షా, ఈ చర్చలన్నీ విన్న తర్వాత గౌరవ సభ్యులు హరీష్‌రావు గారు మాట్లాడిన తరువాత చూస్తే ఆపరేషన్ సక్సెస్ పేషెంటు డెడ్ అన్నట్లుగా .. పదేండ్ల తరువాత నెట్ రిజల్ట్ జీరో. 2014 రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం, ట్రైబ్యునల్ అవార్డు ప్రకారం అని యాక్ట్‌లో స్పష్టంగా చెప్పబడింది. అవార్డు ప్రకారం చూసినప్పుడు ఎన్ బ్లాక్ అలాట్ చేసినప్పుడు ఆ యాక్ట్ ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి ఎంత హక్కు ఉన్నదో ఆంధ్రప్రదేశ్‌కు అంతే హక్కు ఉంటుంది. ఆ విధంగా ఉన్నప్పుడు ఎందుకోసం గడిచిన ఏడు సంవత్సరాలలో 299 టిఎంసీలు అంటే 68.5, 31.5 రేషియో ఏదైతే ఉందో వాస్తవంగా ఇది పరివాహక ప్రాంతాల ప్రకారం మన తెలంగాణ రాష్ట్రానికి రావాలి. యాక్టులో లేనప్పుడు ట్రైబ్యునల్‌లో బచావత్ అవార్డు ప్రకారం ఎన్ బ్లాక్ ఉన్నప్పుడు బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ సిఫార్సులో కూడా లీగల్ శాంక్టిటీ లేదు. ఈ విధంగా ఉన్న సందర్భంలో ఎందుకు అగ్రీ కావల్సి వచ్చింది? రెండవది - కోర్టుకు వెళ్లారు, అసలు మనం ఎందుకు కోర్టుకు పోవాలి? రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం ఎన్‌బ్లాక్ బచావత్ అవార్డు రూల్ ప్రకారం అలాట్ చేసినప్పుడు అంతర్జాతీయ నీటి చట్టాల ప్రకారం చూసినప్పుడు కూడా మన డిమాండు దాని ప్రకారం ఉండాలి. ఆ విధంగా ఉన్నప్పుడు కచ్చితంగా మనకు 68.5, 31.5 రేషియో ప్రకారం వస్తుంది. మరెందుకు మనంతట మనం డైల్యూట్ చేసుకొని 299 టిఎంసీలు మనకు, 511 టిఎంసీలు వాళ్లకు గత ఏడు సంవత్సరాల నుంచి సంతకాలు చేసుకుంటూ పోయారు? అంటే వారు డిమాండు చేసినపుడు సర్‌కమ్‌స్టాన్సెస్ ఎవిడెన్స్ అవుతుంది. మనం ఏవిధంగా అయితే ఉద్యమం చేసి, కొట్లాడి ప్రత్యేక తెలంగాణ కావాలని తెచ్చుకున్నాం కాబట్టి నీటి కోసం సమస్య ఉన్నప్పుడు ఈ రోజు మీరు ప్రశ్నిస్తున్నారు అని అంటున్నారు.

వది సంవత్సరాల నుండి ఆంధ్ర ప్రాంతానికి ఎంత రైట్ ఉందో మనకు కూడా అంతే, అంత రైట్ ఉన్నప్పుడు మనమే కోర్టుకు పోవాలి, మనమే 299కి సంతకం పెట్టాల్సి వచ్చింది. వాళ్లకి మనకి ప్రపోర్షన్ సమానంగా ఉంటుంది కాబట్టి పోవాల్సిన అవసరం లేదు.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఈనాటి బిజెపి ప్రభుత్వం ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలపడం జరిగింది. ఇది పూర్తిగా పొలిటికల్ డెసిషన్. పొలిటికల్ డెసిషన్ కోసం exhaust all the modes, ఏడు మండలాల కోసం ఎలాంటి ఫైట్ చేయలేదు, చేయకపోగా మీరు ఏ ఉద్దేశంతో చాలా సందర్భాలలో కేంద్రప్రభుత్వ చట్టానికి జిఎస్టి యాక్ట్ గానీ, ప్రెసిడెంట్ ఎలక్షనైనా, వైస్ ప్రెసిడెంట్ ఎలక్షన్ అయినా, ఆర్టికల్ 370 కూడా అపోజ్ చేయలేదు. ఎన్ని సందర్భాలలో గత పాలకులు కేంద్ర ప్రభుత్వానికి సహకరించారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది రైతాంగానికి ముఖ్యమైనది నీటి వాటా అయినప్పుడు ఇంత పెద్ద సమస్య పెండింగ్ ఉండగా మరి మీరు దేని కోసం కేంద్రప్రభుత్వం దగ్గర మోకరిల్లారు? ఎందుకు ఫైట్ చేయలేదు?

అంటే మనకు ఆప్షన్ ఉన్నా కూడా ten years is not a small period, మనం ఏమి చేయాలో అది చేయకుండా ఈ రోజున సభలో రకరకాలుగా మాట్లాడుతున్నారు. అధికారులే సంతకం చేశారు అని అన్నారు, కరెక్టే మరి అపెక్స్ కౌన్సిల్ కావొచ్చు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కావొచ్చు ఇచ్చిన దానిమీద స్పష్టంగా అగ్రీ అయి మాజీ మంత్రిగారు పక్కదోవ పట్టిస్తున్నారు. అది ఏంటంటే ఆపరేషన్ ప్రొటోకాల్ పెండింగ్ ఉంది అది చదవలేదన్నారు. ఆపరేషన్ ప్రోటోకాల్ దేనికి not with regard to the share of the water అంటే వీరు ఏదైతే కెఆర్ఎంబి ప్రాజెక్టును అప్పగించాలో, అప్పగించని ప్రాసెస్‌ను ప్రోటోకాల్ అంటారు. నాకు అవగాహన ఉన్న మేరకు ఆపరేషన్ ప్రోటోకాల్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ వారు మేము గతంలో ఫిఫ్టీ, ఫిఫ్టీ డిమాండ్ చేశాము అది పెండింగ్ ఉంది కాబట్టి అది నబ్జెక్టు కండీషన్‌లో రాసినట్లు ఉంది, which is not correct అది ప్రధాన ప్రతిపక్షం వారు క్లారిటీ ఇవ్వాలి. ప్రధాన ప్రతిపక్షం తరపున ఎవరైనా సభ్యులు స్పందించాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను. బీఆర్ఎస్ ప్రభుత్వం వారు ఎంత సేపటికి మేము డిల్లీకి రాశాము అపెక్స్ కౌన్సిల్‌తో మాట్లాడాము కెఆర్ఎంబిలో మాట్లాడాము అంటున్నారు కానీ కేవలం లెటర్లు మాత్రమే రాసి దానికి మాత్రమే పరిమితమై పోయారు.

ఇదే రాయలసీమ లిఫ్ట్‌కు సంబంధించి కూడా ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 44 ఏండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉందని అన్నారు. కచ్చితంగా అది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాబట్టి అందుకోసమే ప్రత్యేక తెలంగాణ తెచ్చుకున్నాము. మరి తెలంగాణ తెచ్చుకున్నాక 44 కాస్త 90 అయింది కదా? రెండవది మీరు లెటర్లకు పరిమితమైతే, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు కూడా ఎలాంటి పర్మిషన్ లేకపోయినా ప్రాజెక్టు కడుతున్నప్పుడు పదేండ్ల నుండి మీ బిఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టును ఎందుకు కట్టలేదని అడుగుతున్నాను. పర్మిషన్ ఆంధ్రరాష్ట్రానికి లేదు, మనకు లేదు కదా? అంటే they are efficient and we were inefficientగా ఉన్నామా? వాళ్లకు కూడా దేనికీ పర్మిషన్స్ లేవు కదా. ఈ బిఆర్ఎస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో రకాల చట్టాలకు మద్దతునిచ్చినా పాలమూరు ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ చట్టం క్లియరెన్స్ తెచ్చుకోవడానికి ఇన్ని సంవత్సరాలు పడుతుందా అని అడుగుతున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

క్లియరెన్స్ ఎప్పుడు వచ్చింది, వస్తే ఆ ప్రాజెక్టు ఎందుకు పూర్తి కాలేదు? కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మూడున్నర సంవత్సరాలలో పూర్తి చేశారు. అదే పాలమూరుకు సంబంధించిన 18 లక్షల ఎకరాలకు ఎందుకు పూర్తి కాలేదు? పాలమూరు ప్రాజెక్టుకు సంబంధించి పర్మిషన్ లేదంటున్నారు. మరి పాలమూరు ప్రాజెక్టు ఎందుకు పెండింగ్‌లో ఉంది? అక్కడ ఏం చేయాలో అది చేయకుండా మీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం మీద స్పష్టంగా మా గౌరవ ఇరిగేషన్ శాఖ మంత్రిగారు, ఆర్థిక శాఖ మంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక అడుగు ముందుకు వేసి అక్కడి శాసనసభలో స్పష్టంగా చెప్పినట్లుగా మా దగ్గర ఎవిడెన్సులు కూడా ఉన్నాయి. ఇంత ఉన్నాక కూడా ఇంకా ఈ ప్రతిపక్ష

నాయకులు బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు వారి నాయకుడిని పాపాల భైరవుడు అని ఒక మాట అంటే ఆ మాటకోసం వారు బాధపడుతున్నారు. నేను గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని వారిని ప్రశ్నిస్తున్నదేమంటే ఇరిగేషన్ శాఖలో అవినీతి జరుగలేదని హరీష్‌రావుగారు ఒప్పుకుంటారా? కావాలంటే నేను వారికి సాక్ష్యం చూపిస్తాను. వేల కోట్ల రూపాయలు అవినీతి జరిగింది, ఈ రోజున రైతాంగం కోసం తపన పడుతున్నట్లుగా, రైతాంగానికి తెగ మేలు చేస్తున్నట్లుగా వారు తెగ బాధపడుతున్నారు. దీని కోసమేనా ప్రత్యేక తెలంగాణ తెచ్చుకున్నదని ప్రశ్నిస్తున్నాను. వాస్తవంగా మన తెలంగాణ రాష్ట్రానికి ఈ పరిస్థితి రాకుండా ఉండాలంటే నేను ఒక ఉదాహరణ చెబుతాను.

3.40 సా. స్వర్గీయ విద్యాసాగర్ రావు గారి గురించి ప్రస్తావిస్తూ, ఆయన నీటి నిపుణులుగా ఉన్నారు గనుక ఆయననే ఇరిగేషన్ మంత్రిగా చేద్దామని అనుకున్నారు. ఆ తరువాత ప్రమాణ స్వీకారం జరిగింది, ఆ ప్రమాణ స్వీకారం సందర్భంలో ప్రొ.హరగోపాల్ గారు, జయశంకర్ గారు వారందరూ కూడా దండలు పట్టుకొని నిలబడ్డారు, ఆ రోజున విద్యాసాగర్ రావు గారు గనుక వచ్చి ఉంటే ఈ రోజు ఇవన్నీ జరిగేవి కావు. అంటే నిజాయితీతో ఉన్న వ్యక్తికి ఆ రోజు అవకాశం రాలేదు. ఇటువంటి చాలా ఉదాహరణలు వున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి అవుతుంది కానీ, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఎందుకు పూర్తి కాదు? so definite గా గత ప్రభుత్వానికి ఈ రోజు ఇంకో కారణం ఉంది. పాలమూరు-రంగారెడ్డి లిఫ్టుకు రావలసిన కృష్ణా నది నీటిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమకు తరలించుకుపోవడానికి ప్రధాన కారణం.. ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గారికి చంద్రబాబు గారికి సరిపడదు, అందుకే రెండవ పర్యాయం చంద్రబాబు గారు సీఎం కాకుండ ఉండడానికి జగన్ మోహన్ రెడ్డి గారికి సపోర్ట్ చేయాలి కాబట్టి దాంట్లో భాగంగా రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ద్వారా నీటిని తరలించుకొని వెళ్లడాన్ని చూసి చూడనట్లు ఉన్నారు.

For everything there is a reason. ఇప్పటికైనా గౌరవ ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు చెప్పినట్లుగా ఈ తీర్మానంపై ఇంకొక మాట మాట్లాడకుండా ఆమోదించాలి. అధికారంలో ఉన్నప్పుడు గత పది సంవత్సరాలుగా నల్లగొండలో ఉద్యమం ఎందుకు చేయలేదు? స్మితా సబర్వాల్ గారు ఉన్నప్పుడు కెసిఆర్ గారి ప్రభుత్వం స్పష్టంగా ఈ ప్రాజెక్టులను అప్పగించడానికి నిర్ణయం తీసుకొని, తీర్మానం చేశారు. దానికి అనుకూలంగా ముందుకు వెళ్లడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :- మంత్రి గారు కంక్లూడ్ చేయడం, ప్లీజ్.

శ్రీ జూపల్లి కృష్ణారావుః- ప్రజలను తప్పు దోవ పట్టించి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాలుగు సీట్లు, ఓట్లు తెచ్చుకోవడం కోసమే ఈ హంగామా. ఈ తపన, ఈ వ్యమోహం గడిచిన పది సంవత్సరాలలో ఉంటే ఈ రాష్ట్రం ఎక్కడో ఉండేది. ఇప్పటికైనా తక్షణమే తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి టిఆర్ఎస్ పార్టీ, ప్రతిపక్ష నాయకుడు క్షమాపణ చెప్పి మంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానానికి మద్ధతు తెలపాలి.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- నేను ఎక్కడ మాట్లాడాను, మీరు కూర్చోండి. పదేళ్ల పాటు టిఆర్ఎస్ పరిపాలనలో ఎన్ని తప్పులు చేసినా సరే మేము ప్రతిపక్షంలో కూర్చొని, గంటలు గంటలు ఉపన్యాసాలు ఇస్తుంటే విన్నాము. దక్షిణ తెలంగాణకు అన్యాయం జరుగుతున్న విషయంలో పార్టీలకు అతీతంగా గౌరవ ముఖ్యమంత్రి గారు, నీటి పారుదల శాఖ మంత్రి గారు నిజాలు కళ్లకు కనిపించేటట్లు చూపించారు. ప్రతిపక్షలు సభ్యులు ఓపికతో వినండి, సలహాలు ఇవ్వండి, మీరేదైనా సలహాలు ఇస్తే ప్రభుత్వం తప్పకుండా స్వీకరించేందుకు సిద్ధంగా ఉంది. ఎందుకంటే రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రతిపక్ష పార్టీల సలహాలు, సూచనలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్న పనులకు అనుమతులు తీసుకొందాం. ఎందుకు ఇప్పుడు అనుమతులు తీసుకురావాల్సి వచ్చిందంటే ఆనాటి ప్రభుత్వం తొందరపాటు చర్య వలన పాలమూరు-రంగారెడ్డి కావచ్చు, ఇంకో ప్రాజెక్టు కావచ్చు అప్పటి ప్రభుత్వం డిసిప్లేన్‌గా, సిస్టమాటిక్‌గా CWC Clearance, Environment clearance, Assured water allocation తీసుకోకపోవడం వల్ల తొందరపాటు చర్యలతో వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. బ్యాంకు నుంచి

రుణాలు తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఆగం చేశారు.

ఆగమైన తెలంగాణను గాడిలో పెట్టేందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మేము ఏమంటున్నామంటే, టిఆర్ఎస్ చేసిన తప్పులను మేము సరిదిద్దుతాము, మాకు సహకరించండి. మీలాగ మాకు స్వార్థం లేదు, అవినీతిలో కూరుకొనిపోలేదు. కేంద్ర ప్రభుత్వానికి భయపడో, జగన్ మోహన్ రెడ్డి మద్ధతు కోసమో, వ్యాపార లావాదేవీల కోసమో, చీకటి ఒప్పందాల కోసమో, ఈ ప్రభుత్వం పని చేయదు గాక చేయదు. కెఆర్ఎంబి నుంచి పర్మిషన్ తెచ్చుకోవాలి, సిడబ్ల్యూసి నుంచి క్లియరెన్స్ రావాలని మీరన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి పది సంవత్సరాలలో రాని పర్మిషన్లు కాంగ్రెస్ పార్టీ ఆరు నెలలు, సంవత్సరంలో తీసుకువచ్చి ప్రాజెక్టులు నడిపిస్తాము. ఎందుకంటే మాకు మీలాగ అవినీతి సొమ్ము లేదు, మేము ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. రాష్ట్రహక్కుల కోసం, తెలంగాణ ప్రజల కోసం రాజీలేకుండా పోరాటం చేస్తాము.

హరీష్‌రావు గారు మీకు ఓపిక ఉండాలి, ముఖ్యమంత్రి గారు ఏం చెప్పారు. తప్పులు చేసిన మాజీ ముఖ్యమంత్రి ఫాంహౌజ్‌లో పడుకున్నాడు, టిఆర్ఎస్ సభ్యులేమో సభకు వచ్చారు, వారి అధ్యక్షుడు సమాధానం చెప్పడు, వారి అధ్యక్షుడు పార్టీ మీటింగులకు, పార్టీ కార్యాలయానికి, పోరుబాటకు వెళ్లడానికి కాలు నొప్పి లేదు కానీ, ప్రజా సమస్యలపై మాట్లాడడానికి, శాసన సభలో ఇంత ముఖ్యమైన చర్చ ఉన్నప్పుడు మాత్రం ప్రతిపక్ష నేత సభకు రారు. అంటే మీ కారుకు డ్రైవర్ లేడా? డ్రైవర్ లేని కారా మీది? ప్రతిపక్షానిది రిపేరుకు పోయిన కారు కాదు, గ్యారేజీకి పోయిన కారుకు డ్రైవర్ కూడా లేడు, టిఆర్ఎస్ పార్టీకి లీడర్ లేడు. మాకు అర్థమవుతుంది, ప్రతిపక్షనాయకుడు లేకపోతే మేము ఎవరితో మాట్లాడాలి, అసలు ఆ నిర్ణయాలు తీసుకుంది ఎవరు, ఆనాడు అఖిలపక్షం కానీ ప్రతిపక్షం కానీ ఏమైనా సూచనలు చేస్తే తీసుకున్నాము. కానీ, పదేళ్లపాటు ప్రతిపక్షం చెప్పిన సలహాలు, సూచనలు విన్నారా అధ్యక్షా వారు? ఒక్క సభ్యుడిని కూడా మాట్లాడనివ్వకుండా, మాకే తెలివి ఉంది, ప్రాజెక్టుల విషయంలో కానీ, ఇంకో విషయంలో కానీ అన్నీ మేమే చేస్తాము, అప్పటి ప్రతిపక్షానికి తెలివే లేదని అన్నారు కదా. మరి ఇప్పుడు ఎందుకు కాళేశ్వరం కూలిపోయింది? ఎందుకు కృష్ణా నది జలాలు దోపిడీకి గురవుతున్నాయి? ప్రాజెక్టులు ఎందుకు ఆగిపోయాయి? అధికారంలో ఉండే మీరు ప్రతిపక్షంలో ఎందుకు కూర్చున్నారు? ఇంకా ప్రధాన ప్రతిపక్షానికి అర్థం కాలేదా?

నేను నల్లగొండ జిల్లా వాసిగా, మునుగోడు శాసన సభ్యునిగా మాట్లాడుతున్నాను. మా జిల్లాలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పది కిలోమీటర్ల శ్రీశైలం సొరంగ మార్గానికి రెండు వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తే అయిదు లక్షల ఎకరాలకు సాగునీరు అందేది. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆ ప్రాజెక్టును చేపట్టారు. ఉదయసముద్రం ప్రాజెక్టును పూర్తి చేస్తే లక్ష ఎకరాలకు సాగునీటిని అందించవచ్చని హరీష్‌రావు గారిని ఇదే సభలో శాసన సభ్యునిగా గొంతు పోయేటట్టు అడిగాను. దిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా 30 టిఎమ్‌సి నీటిని తీసుకువస్తామని రిజర్వాయర్ కడతామని గ్రామాలను ఖాళీ చేయించి రైతుల భూములను 2013వ సంవత్సరంలో పార్లమెంటులో పాసైన Land Acquisition Actను కాదని, ఎకర నాలుగైదు లక్షల రూపాయలు ఉన్న భూములను కాదని ఎకరా రూ.30 లక్షలు, 40 లక్షలు ఖరీదైన భూములను తీసుకొని రైతులను రోడ్లపాలు చేశారు. ఎన్నో గ్రామాల రైతులు త్యాగం చేశారు, ఆ ప్రాజెక్టు అయినా పూర్తి అయిందా, నీళ్లు వచ్చాయా, ప్రజలకు మేలు జరిగిందా అంటే అదీ లేదు.

అధ్యక్షా, నేను ఎంత బాధతో చెబుతున్నానంటే Head works, source of water ఎక్కడ నుంచి రావాలో అక్కడ టెండర్లను పిలవలేదు. దిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు ఎక్కడి నుంచి నీటిని తీసుకొని రావాలి. నార్లాపూర్ నుంచా, ఏదుల నుంచా, వట్టెం నుంచా అది కూడా ఇంకా నిర్ణయించలేదు. కాంట్రాక్టర్ల కోసం టెండర్లను పిలిపించి వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకువచ్చి రిజర్వాయర్లు పూర్తి చేశారు. కానీ, కెనాల్, టన్నెల్ పనులను పూర్తి చేయలేదు. హరీష్‌రావు గారు మంత్రిగా పని చేసి ఏం సమాధానం చెబుతారు? వేల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారు. గుండె తరుక్కొని పోతుంది అధ్యక్షా. ఇది ప్రతిపక్షానికి అర్థం అవడం లేదు. రాజకీయ ప్రయోజనాల కోసం, వారి స్వార్థం కోసం,

మరోమారు అధికారంలోకి వచ్చేందుకు ప్రజలను మభ్యపెట్టే విధంగా భ్రమలు కల్పించి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును డిజైన్ చేసి మొదలుపెట్టి టెండర్లను పిలిచారు తప్పితే నిజంగా వారు చేసింది ఏమీ లేదు.

120 TMC assured water ఉందా? 45 రోజుల్లో 2 టిఎమ్‌సిల నీళ్లని ఎత్తిపోయడానికి పంప్‌హౌజులు కట్టారు, వేల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు ఇచ్చారు. ఇప్పుడు 90 టిఎమ్‌సిల నీళ్లు వస్తాయా? మళ్లీ 45 టిఎమ్‌సిల నీళ్లని చెప్పి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు చెబుతున్నారు, అది కూడా మీడియం ఇరిగేషన్‌కు మాత్రమే. గతంలో పాలమూరు-రంగారెడ్డికి కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ కేటాయించిన నీటిని మనం తీసుకుంటే... ఈ విధంగా చెప్పుకుంటూ పోతే గత ప్రభుత్వం చేసినవి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియాలని గౌరవ నీటిపారుదల శాఖ మంత్రి ప్రజలందరికీ తెలిసే విధంగా ఈ శాఖలో జరిగిన దోపిడీ, నిర్లక్ష్యం, గత ప్రభుత్వం చేసిన పనుల వల్ల ఎంత నష్టం జరిగిందో చాలా క్లియర్‌గా వివరించారు.

నేను ఒక జిల్లా వాసిగా చెబుతున్నాను. నల్లగొండలో పోరుబాట అని ఒక కార్యక్రమం మొదలు పెట్టారు, గతంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. నల్లగొండ జిల్లా ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత రైతుల కష్టాలు పోతాయని ప్రజలంతా ఆలోచించారు. మాది ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ఏరియా అని ప్రజలంతా ఎన్నో ఆశలతో ఉంటే, పదేళ్ల పాటు నేను కుర్చీ వేసుకొని పని చేయిస్తా సారంగం మార్గం, శివన్న గూడెం ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హోదాలో వచ్చి ప్రారంభోత్సవాలు చేసిన మనిషి మళ్లీ మచ్చుక కూడా కనిపించలేదు, రాలేదు. కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు పైన లక్ష కోట్ల రూపాయలు పెట్టి ప్రజాధనం దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత గత ప్రభుత్వానిది. కాంగ్రెస్ పార్టీ అధికార బాధ్యతలు చేపట్టిన తరువాత గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దే కార్యక్రమం చేస్తున్నాము.

గత పాలకులు చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం మోస్తోందని భట్టివిక్రమార్క గారు చెప్పారు. ప్రతిపక్ష నాయకుడు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి, ఆగమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాల్సిన బాధ్యత అధికార పార్టీపైన ఉంది, పైగా ప్రతిపక్ష సభ్యులు సభకు అడ్డుతగులుతుంటే ప్రభుత్వ నిర్ణయాలకు సహకరించకుండా ఉంటే ఏమనిపిస్తుంది? అధికార పార్టీ సభ్యుల మాటలు ప్రధాన ప్రతిపక్షానికి తూటాల్లాగ తగులుతున్నాయి, వారికి తట్టుకునే శక్తి ఇవ్వాలని భగవంతుడిని కోరుతున్నాను. ఎంత దోపిడీ జరిగిందో పల్లా రాజేశ్వర్‌రెడ్డిగారికి తెలియదు. ఈ రాష్ట్రంలో ప్రాజెక్టుల రూపంలో లక్షల కోట్లరూపాయల దోపిడి జరిగింది. అది నిజం, నగ్న సత్యం. ప్రతిపక్ష నాయకుడు ఎందుకనో శాసన సభ సమావేశాలకు రావడంలేదు, కేవలం ముఖ్యమంత్రి కుర్చీ మాత్రమే కావాలా? ప్రతిపక్షంలో కూర్చోరా? అంటే ప్రజలు ఇచ్చిన తీర్పును వారు గౌరవించరా?

అధికారం మాది, ఇది శాశ్వతం, ఈ రాజ్యానికి నేను రాజును అని అనుకున్నారు. కానీ, మనది ప్రజాస్వామ్యం అని మరిచిపోయి వారు భ్రమలో ఉన్నారు. కాబట్టి వారి భ్రమలు తొలగిపోయే విధంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. ప్రతిపక్షసభ్యుడిగా వచ్చి లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గా కూర్చోండి. మీరు ఏం తప్పులు చేశారో మేము చెబుతాము, మీరు కూడా చెప్పండి మీరు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని తప్పులు చేసి... ఫాంహౌజ్ కోసమని కొండపోచమ్మ సాగర్ కట్టారు. 15 టిఎమ్‌సిల రిజర్వాయర్.. రింగ్‌బండ్ అంటే చుట్టూ ఒక గంగాలంలో నీళ్లు పోసినట్లు ఉంటుంది. నిజంగా చెప్పాలంటే, ప్రజల కోసం కట్టింది కాదు, ఆయన ఫాంహౌజ్‌లోకి నీళ్లు రావాడానికి కొండపోచమ్మ రిజర్వాయర్ కట్టారు. ఒక రాజులా, నియంతలా ఇంత అన్యాయంగా పరిపాలించి తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేసిన మనిషి ఈరోజు అసెంబ్లీలో లేరు.

3.50 సా. ఇంత అన్యాయంగా ఒక రాజులాగ, ఒక నియంతలాగపరిపాలించి ఈ రాష్ట్రాన్ని ఆగం చేసిన మనిషి ఈరోజు శాసనసభలో పత్తా లేడు. ఇందాక మా ముఖ్యమంత్రి గారు కరెక్టుగా చెప్పారు. నాకు కూడా వారు చెప్పిందే నా మనసులో కూడా ఉన్నది. ప్రజా సమస్యల గురించి మాట్లాడటానికి ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు రానప్పుడు ఆ పదవిలో ఎందుకుండాలి? మా ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు కాకుండా వారి పార్టీ నుంచి ఎవరు ఎంత మాట్లాడినా వేస్టు అని అన్నారు. మా జిల్లా నుంచి గతంలో మంత్రిగా పనిచేసిన జగదీష్ రెడ్డి ఈరోజు శాసనసభకు హాజరు కాలేదు. మా నల్గొండ జిల్లాకేమో క్రిష్ణా వాటర్ చాలా ముఖ్యమైనది. శాసనసభలో

ఇంత ముఖ్యమైన అంశం మీద చర్చ జరుగుతుంటే జగదీష్ రెడ్డి గారు ఎందుకు సభకు రాలేదని అడిగితే నల్గొండలో కెసిఆర్ గారు పోరు సభ పెట్టారట, గ్రామాలలో జన సమీకరణ కోసం వెళ్లారట. డబ్బులిచ్చి బ్రతిమిలాడితే జనం ఏమంటున్నారంట అంటే ఓటు రూపంలో బిఆర్ఎస్ పార్టీకి సమాధానం చెప్పాం, మళ్లీ పోరుబాట మీరెందుకు చేస్తున్నారు, కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇచ్చాము, వాళ్లు ప్రజల కోసం కష్టపడతామని అంటున్నారు, మీ బీఆర్ఎస్ పార్టీకి సభ ఎందుకు అని అడుగుతున్నారట. మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు అయింది, మేం బిఆర్ఎస్ పార్టీని పది సంవత్సరాలు భరించాము. ఈ బిఆర్ఎస్ పార్టీ సభ్యులు రెండు నెలలకే ఇలా చేస్తే ఎలాగని అడుగుతున్నారు. మా నల్గొండ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఈ ప్రతిపక్ష సభ్యులు మేం చెప్పింది వింటే ప్రజలు సంతోషిస్తారు లేదంటే ప్రధాన ప్రతిపక్షంలో కూడా లేకుండా పోతారు. కనీసం ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షంలోనైనా ఉన్నారు. ఈ బిఆర్ఎస్పార్టీ చేసిన తప్పులను క్షమించమని అడిగితే ప్రజలు క్షమిస్తారు, మేం కూడా క్షమిస్తాం గాని అలా కాకుండా ఇంకా ఎక్కువ మాట్లాడితే ఉన్న ప్రధాన ప్రతిపక్షహోదా కూడా కోల్పోతారు.

గతంలో 18 మంది సభ్యులు కాంగ్రెస్ పార్టీ నుంచి గెలువగా అందులో 12మంది ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ పార్టీలోకి తీసుకొని ప్రతిపక్షం లేకుండా చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చరిత్ర ఈ బిఆర్ఎస్ పార్టీది, వీరికి మాట్లాడే హక్కు, నైతికత లేదు. మేం కూడా వారి మాదిరిగా ప్రవర్తించగల్గుతాము. ఇప్పుడు మా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. గత ప్రభుత్వం మాదిరిగా అన్యాయంగా సంపాదించిన అవినీతి సొమ్ముతో ప్రతిపక్షం లేకుండా చేయాలని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని, ప్రశ్నించే గొంతు లేకుండా చేయాలని మేం అనుకోవడం లేదు. మాకు ప్రజలిచ్చిన తీర్పు, ప్రజల మద్ధతు ఉన్నందున మాకు అవకాశమిచ్చిన అయిదు సంవత్సరాల కాలంలో తప్పకుండా ఈ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ప్రజాపాలన చేయడమే కాకుండా గత ప్రభుత్వం పాడు చేసిన సిస్టమ్స్‌ను, వ్యవస్థను మళ్లీ మా ప్రభుత్వం నిర్మాణం చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వంలాగ బిజెపికి భయపడి ఇంటర్నల్ అండర్‌స్టాండింగ్ పెట్టుకునే ఆలోచన మా కాంగ్రెస్ పార్టీకి లేదు. ఇది ప్రజల పార్టీ, పేదల పార్టీ. పేదోళ్ల రాజ్యం వచ్చిందని తెలంగాణ ప్రజలందరు చాలా సంతోషంగా ఉన్నారు. కానీ బిఆర్ఎస్ పార్టీ సభ్యులకు మాత్రం నిద్ర పట్టడం లేదు. వారు అధికారంలో లేనందున బాగా డిస్టర్బ్ అవుతున్నారు.

ఇప్పటికే చాలా సమయం అయింది కాబట్టి నా ప్రసంగానికి ఎక్కువ సమయం తీసుకోనని మా శ్రీధర్‌బాబు గారికి చెప్పాను. కాబట్టి సమయం ఎక్కువేం తీసుకోను. హరీష్‌రావు గారు ఎంత కష్టపడి పని చేస్తారనేది నేను గత సమావేశాలలో చెప్పాను, ఇప్పుడు కూడా చెప్పడానికి నాకెలాంటి అనుమానం లేదు. కానీ ఆయన ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎంత కష్టపడి పని చేసినప్పటికీ నిర్ణయాలు మాత్రం వాళ్ల మామ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు తీసుకునేవారు. పాపం హరీష్‌రావు గారిది తప్పు లేదు. హరీష్‌రావు గారు చాలా కష్టపడి పనిచేస్తారు. నిర్ణయాలు మాత్రం కెసిఆర్ గారు తీసుకునేవారు. దానివల్ల మొత్తం రాష్ట్రమే నాశనమైపోయింది. ఇప్పుడు కూడా హరీష్‌రావు గారికి చెబుతున్నదేమంటే వారు వారి మామ మాటలు, బావమరిది మాటలు విని అరవకుండా మేం చెప్పినట్టు వినండి. ప్రజల మేలు కోసం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

గత ప్రభుత్వంలో హరీష్‌రావు గారే ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఇవ్వాళ చర్చలో మెయిన్ స్పీకర్ వారే. ఆయనకు మరియు తెలంగాణ ప్రజలకు మీద్వారా ఏం చెబుతున్నానంటే హరీష్‌రావు క్షమాపణలు అని ఒప్పుకుంటాను. కెసిఆర్ గారి నాయకత్వంలో ఇప్పటికే రాష్ట్రం మొత్తం నాశనమైపోయింది. ఆయనను నమ్ముకొని ఆయన మంత్రివర్గంలోనే హరీష్‌రావు గారు పనిచేశారు. కనీసం వారు ఇప్పటికైనా కండ్లు తెరిచి మా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు సహకరించాలని కోరుతున్నాను. అందువల్ల రేపు నల్గొండ జిల్లాలో జరిగే పోరుబాటకు రాకు. ఎందుకంటే ఇందాక మా సోదరుడు వెంకట్‌రెడ్డిగారు చెప్పినట్లుగా నల్గొండ జిల్లా ప్రజలు ఎంత కోపంతో ఉన్నారంటే గడచిన పది సంవత్సరాలలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి నల్గొండ జిల్లాకు తీరని అన్యాయం చేసింది. అయినప్పటికీ వారు అక్కడికే వెళ్లి

పోరుబాట చేస్తామని అంటున్నారు. మా జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు నీటిపారుదల శాఖ మంత్రి అయిన తరువాత గడచిన రెండు నెలల నుంచి ఒక్క నిమిషం నిద్ర పోకుండా రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. ఎందుకంటే ఈ నీటిపారుదల రంగాన్ని ఛిన్నాభిన్నం చేసి అస్తవ్యస్థంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది. కాబట్టి మా ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు నీటి పారుదల శాఖ మంత్రి అయిన తరువాత ప్రతి ఒక్కటి టాప్ ప్రియారిటీలో ఏ ప్రాజెక్టులైతే కొద్ది అమౌంటును వెచ్చిస్తే పూర్తి అవుతాయో, సాగునీరు వస్తుందో వాటి మీద దృష్టి పెట్టి ఈరోజు మా డెప్యూటీ సిఎం గారి నేతృత్వంలో బడ్జెట్ కేటాయింపులు చేసుకోవడం జరిగిందంటే అర్థం చేసుకోవచ్చు. ప్రజల సొమ్ము ఒక్క పైసా వృథా చేయొద్దనే ఉద్దేశంతో చేశాము. స్వార్థం కోసమో, కాంట్రాక్టర్ల కోసమో టెండర్లు పిలిచే ప్రసక్తే లేదు, ఒక్క పైసా ఖర్చు పెట్టినా మెనుమెంటనే దాని రిజల్ట్ వచ్చి రైతులకు ప్రయోజనం కలిగే విధంగా ఉంటుంది తప్ప హరీష్‌రావు గారూ, మాకు మామనో, పెదనాయనో ఎవరు లేరు, సుట్టాలు అనలే లేరు కాబట్టి ఎవరో చెబితే మేం వినము. కేవలం ప్రజలే మాకు దేవుళ్లు. ప్రజలే మాకు బాసులు. వాళ్ల కోసమే ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాబోయే అయిదు సంవత్సరాలలో ఈ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది ఈ రాష్ట్రాన్ని గాడిన పెట్టే బాధ్యతను తీసుకుంటుందని తెలియజేస్తూ, ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు సభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి నా పూర్తి మద్ధతును తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చామకూర మల్లారెడ్డిః- అధ్యక్షా, 14 మరియు 15 తారీఖు వసంత పంచమి అయినందున ఆ రెండు తారీఖుల్లో సుమారు 26వేల వివాహాలు ఉన్నాయి కాబట్టి సభ్యులందరి కోరిక మేరకు ఆ రెండు తేదీలలో సభ పెట్టకపోతే బాగుంటుందనేది నా రిక్వెస్టు.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్కఃఃః

అందరు వరుసబెట్టి ముఖ్యమంత్రి గారు, భట్టి విక్రమార్క గారు, మిగతా మంత్రులందరు కూడా ఎల్ఓపి గారు రావాలి, ఎస్ఓపి గారు రావాలి అంటే, కొన్ని కారణాల వల్ల వారు రాలేకపోయారు. అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులకు నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఈరోజు ఒక తీర్మానాన్ని పెట్టారు. ఆ తీర్మానాన్ని మేము ఒకటి, రెండు షరతులతో బలపరుస్తున్నాం. బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ కెడబ్ల్యూడిటి-2 ఆపరేషన్‌లో ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811టిఎంసిల నీటిని ఈ రెండు రాష్ట్రాల మధ్యన విభజించడానికి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్‌కు అప్పగించడం జరిగింది. వాళ్లు మనకు నోటీసులు కూడా ఇచ్చారు. బహుశా త్వరలో వారు మన వాదనలు వినే అవకాశం కూడా ఉంది. మన శాసనసభలో చేసే మన వాదనలన్నీ కూడా కృష్ణా నదీ జలాలపై మన రాష్ట్రం కోరుకునే హక్కును కాపాడుకునే విధంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

చాలా రాష్ట్రాలు ట్రైబ్యునల్ అవార్డ్స్ ఉండంగానే, ట్రైబునల్ అవార్డ్స్‌కి మించి, assured water allocationsకి మించి కొత్తగా ప్రాజెక్టులు నిర్మించుకుంటారు. ఎందుకు నిర్మించుకుంటారంటే, ఉదాహరణకు కృష్ణా నదిపైన నీటి కేటాయింపులు లేకున్నా ప్రాజెక్టులు కట్టుకున్నాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కొన్ని ప్రారంభించారు, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కొన్ని ప్రారంభించడం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా కొన్ని ప్రాజెక్టులను ప్రారంభించడం జరిగింది. దాని ఉద్దేశ్యం ఏమిటంటే, కృష్ణా నదీ మిగులు జలాలపైన ఆధారపడి ఈయొక్క ప్రాజెక్టులు నిర్మించుకుంటున్నప్పుడు ఇప్పుడున్నటువంటి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ 75శాతం డిపెండబిలిటీని 65శాతం డిపెండబిలిటీకి తీసుకువచ్చి ఆ జలాలను తిరిగి అన్ని రాష్ట్రాలకు పంచే ప్రయత్నం చేస్తున్నది కాబట్టి, ఏవైతే ఇప్పటికే నిర్మాణంలో ఉన్నటువంటి ప్రాజెక్టులు ఉన్నాయో, ఏవైతే ongoing projects ఉన్నాయో, చివరికి contemplated projects ఉన్నాయో. Conceived projects, ongoing projects, contemplated projects వీటన్నింటికి కూడా మనం క్లెయిమ్ పెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. There is nothing wrong. మనమేదో తప్పు చేశామన్నట్లుగా భావించాల్సిన అవసరం లేదు. మన క్లెయిమ్‌ను మన ట్రైబ్యునల్ ముందు పెట్టాలి. ఈ conceived projects, ongoing Projects, contemplated Projects అన్నింటినీ పెట్టి ఎక్కువ నీటి వాటా డిమాండ్ చేయడంలో తప్పు లేదు.

కాబట్టి, మీరు investment అంతా చేశారు, నీటి కేటాయింపులు లేవు, ఇవి నిరర్థకమైన అస్సెట్స్ అని మనం శాసనసభలో మాట్లాడితే, దీనిని మన కౌంటర్‌పార్ట్ రికార్డుగా తీసుకొని వెళ్లి ట్రైబ్యునల్ ముందు ప్రొడ్యూస్ చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి, in the interest of Telangana ఆ రకంగా మాట్లాడవద్దని నేను చెప్పదలచుకున్నాను.

కెఆర్ఎంబి గానీ, జిఆర్ఎంబి గానీ A.P. Reorganization Act ప్రకారం ఈ రెండు మేనేజ్‌మెంట్ బోర్డులు వచ్చాయి. ఈ రెండు మేనేజ్‌మెంట్ బోర్డులు రావడం ఎలా ఉందంటే..రెండు పిల్లులు కొట్లాడుకుంటే ఆ పిల్లుల పంచాయతీ కోతి తీర్చినట్లుగా రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాలు ఉంటే, రెండు బోర్డులు ఏర్పాటు చేసుకొని పెత్తనం మొత్తం కేంద్ర ప్రభుత్వం చేతిలో పెట్టుకోవాలని ఆలోచిస్తున్నది. ఇది సరియైనది కాదు. దీనికి ఎప్పుడు పరిష్కారం లభిస్తుందీ అంటే, Tribunal Water apportionment చేసినప్పుడు. బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఏదైతే ఉందో అది త్వరితగతిన 811టిఎంసిల నీటిని రెండు రాష్ట్రాల మధ్యన విభజన చేసినప్పుడు. కాబట్టి, కేంద్ర ప్రభుత్వం పైన మన డిమాండ్ ఏమి ఉండాలంటే, మీరు త్వరగా బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ యొక్క జడ్జిమెంట్ ఇవ్వండి, నీటి కేటాయింపులను ఫైనలైజ్ చేయాలని చెప్పి మనం డిమాండ్ చేయవలసిన అవసరం ఉంది.

ప్రధానంగా ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, రెండు విషయాలు చెప్పారు. ఒకటి శ్రీశైలం ప్రాజెక్ట్ ఎండిడిఎల్ as per Bachawat Award, 830 feet ఉండాలని. అది వాస్తవమే. కానీ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ ఎండిడిఎల్‌ను 830 నుండి 850 అడుగులకు పెంచడం జరిగింది. అప్పుడు అందరం కూడా వ్యతిరేకించాం. కానీ, వారు ముఖ్యమంత్రి గారు కాబట్టి వారు దానిని బుల్డోజ్ చేసి తీసుకొని వెళ్లారు. అప్పుడు దానిపై ఎవరూ మాట్లాడలేదు. పైపెచ్చు.....

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, తీర్మానానికి సంబంధించిన అంశాలు హరీష్ రావు గారు మాట్లాడారు. వారు సుదీర్ఘంగా మూడు గంటలు మాట్లాడారు. మేమందరం కలసి రెండు గంటలు మాట్లాడితే వారు మూడు గంటలు మాట్లాడారు. అంత ప్రజాస్వామికంగా మేము అవకాశం ఇచ్చినప్పుడు ఇంకా ఎలా సార్? సార్ కడియం శ్రీహరి గారి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని స్వల్పకాలిక చర్చ పెట్టుకుందాం. వారిచ్చే సలహాలు, సూచనలు స్వల్పకాలిక చర్చలో తీసుకుందాం సార్. వారిని తొందరగా పూర్తి చేయమనండి.

శ్రీ కడియం శ్రీహరి :- నేను ఎక్కువ మాట్లాడటం లేదు. నేను కేవలం ప్రభుత్వానికి ఉపయోగపడే సూచనలు మాత్రమే చేస్తున్నాను, రాజకీయ విమర్శలు చేయడం లేదు. నేను జరిగింది చెబుతున్నాను. 830 ఉన్న ఎండిడిఎల్ 850ఎండిడిఎల్ ఎలా అయిందంటే, Rajashekar Reddy gari period లో వారికి అప్పుడున్న అధికారంతో బుల్డోజ్ చేసుకొని వెళ్లిపోయారు. ఒక్క పి.జనార్థన్ రెడ్డి గారు తప్ప, ఆనాడు ఎవరు కూడా దానిగురించి కొట్లాడలేదు. దీనికి అనేక రకాలైన కారణాలున్నాయి.

అదేవిధంగా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి ఇప్పుడు ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు మాట్లాడుతూ, ఏ రకమైన protest lodge చేయలేదని అన్నారు. కానీ, నా దగ్గర ఒక డాక్యుమెంట్ ఉంది. వారి దగ్గర కూడా ఉంటుంది. Minutes of second meeting.....

మిస్టర్ స్పీకర్ :- శ్రీహరి గారు మీరు చెప్పేటివన్నీ ఇప్పటికే మాజీ నీటిపారుదల శాఖా మాత్యులు హరీష్ రావు గారు మొత్తం చెప్పారు. మీరు ఏదైనా సూచనలు, సలహాలు ఇచ్చేదుంటే ఇవ్వండి.

శ్రీ కడియం శ్రీహరి :- చివరి పాయింట్ ఏమిటంటే సార్. ఆ అపెక్స్ మీట్‌లో అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు "that Pothireddypadu of Andhra Pradesh does not have any water allocation by KWDT – I. The project was operationalised...."

SRI D.SRIDHAR BABU:- Speaker Sir, please you have to come to our rescue. He is repeating whatever Harish Rao garu has told.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి :- అధ్యక్షా, నేను ప్రవేశపెట్టిన తీర్మానంపై గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు, గౌరవ మంత్రివర్యులు, సీనియర్ శాసనసభ్యులు, మాజీ నీటిపారుదల శాఖా మాత్యులు శ్రీ టి. హరీష్ రావు గారు, బిజెపి నుండి ఎ.మహేశ్వర్ రెడ్డి గారు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు, సిపిఐ పార్టీ నుండి కూనంనేని సాంబశివ రావు గారు, జూపల్లి కృష్ణా రావు గారు, కడియం శ్రీహరి గారు... వీరందరు కూడా తీర్మానంపై మాట్లాడారు. వారిచ్చిన సలహాలను, సూచనలను తప్పనిసరిగా ప్రభుత్వం ఒక positive, constructive attitude తో తీసుకుంటుంది.

4.10 సా. మీరు చెప్పిన అన్ని విషయాలని నోట్ చేసుకున్నాను. ఎవరికన్నా రిటన్ రిప్లై కావాలంటే నేను తరువాత కూడా ఇస్తాను. చివరగా మాట్లాడిన కడియం శ్రీహరి గారు చెప్పిన ఈ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విషయానికి మేము అత్యంత ప్రాధాన్యత ఇచ్చి తప్పకుండా అక్టోబరులో విడుదలయ్యే కొత్త terms of references ని ఆహ్వానిస్తూ తెలంగాణకి ఏవిధంగా మాగ్జిమం కేటాయింపులు జరగాలో అన్ని విధాలుగా మేము పోరాడుతాం, అన్ని పార్టీల మద్దతు కూడా తీసుకుంటామని నేను మనవి చేస్తున్నాను.

అదేవిధంగా రేపు కాళేశ్వరం ప్రాజెక్టుకి అందరూ, ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్షనాయకులు, మంత్రులు, శాసన సభ్యులు అందరినీ మేము ఆహ్వానిస్తున్నాము. గత ప్రభుత్వం సుమారు రూ.94,000 కోట్లు ఖర్చు పెట్టిన ఆ ప్రాజెక్టుని ఒకసారి విజిట్ చేయాలనే ఉద్దేశ్యంతో రేపు ఉదయం కాళేశ్వరం ప్రాజెక్టుని సందర్శించడానికి నేను అందరికీ కూడా లెటర్లు పంపించాను. ఇది నా పర్సనల్ ఇన్విటేషన్‌గా భావించి రావల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది సమ్మరైజ్ చేస్తూ operative part of the Resolution ని మరొకసారి చదువుతాను.

"In view of the historical injustice and the current situation, this House hereby resolves that the Government of Telangana shall not, handover control of common projects to KRMB unless the

conditions put forth by the State have been fulfilled, which are as follows:

- Water sharing between A.P., and Telangana shall be on the basis of

1. Catchment area.
2. Drought Prone area.
3. Basin population.
4. Cultivable area.

- In-basin needs shall be met first on priority as per Krishna Water Disputes Tribunal-I.
- Srisailam project was sanctioned as Hydro-electric project by Planning Commission in 1962 for supplying 264 TMC to Nagarjuna Sagar project. Accordingly, MDDL of Srisailam shall be +830 feet as per KWDT-I Award.
- Outside basin diversion from Srisailam reservoir shall be limited to 34 TMC (15 TMC for Chennai water supply and 19 TMC for SRBC) which were approved by CWC.
- The use towards drinking water shall be reckoned as 20% of drawl towards consumptive use as stipulated by KWDT-I.
- States shall be permitted to carryover water to the next year as per KWDT-I and shall not be accounted as use in the next year account.
- Unauthorized construction of projects/ expansions/new components diverting Krishna water to outside basin shall not be permitted strictly unless approved by CWC or Minister of Water Resources."

I now appeal to all parties to unanimously support the Resolution. Thank you.

MR. SPEAKER:- The question is that the Government Resolution is before the House.

Those who are for the Resolution, please say 'Aye',

Those who are against please say 'No'.

"Ayes have it", "Ayes have it",

The Resolution is adopted.

Presentation of Supplementary Estimates of Expenditure for 2023-24:

I request the Dy. Chief Minister to present the Supplementary Estimates for 2023-24.

SRI MALLU BHATTI VIKRAMARKA (HON'BLE DEPUTY CHIEF MINISTER) :- Sir, I beg to present the Supplementary Estimates for 2023-24.

MR. SPEAKER:- Supplementary Estimates are presented.

వాయిదా ప్రతిపాదనః

శ్రీ రామారావు పవార్‌గారు మరియు ఇతరులు.. తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్, నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలం చించోలి గ్రామానికి చెందిన, 8.02.2024 రోజున జరిగిన 15 సంవత్సరాల విద్యార్థి మరణం గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

The House is adjourned to meet again at 10.00 a.m. tomorrow, the 13th February, 2024.

(The House then adjourned at 4.15 p.m. to meet again on13th February, 2024)

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."